www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 143 బుధవారం, అక్టోబర్ 07, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad






## ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి

**- సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌ను తొలగించాలని ఇండియా బ్లాక్ డిమాండ్**

**న్యూఢిల్లీ,అక్టోబర్ 6 :** 'ప్రజాస్వామ్యాన్ని కాపాడండి', 'సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌ను పదవి నుంచి తొలగించాలి' అని డిమాండ్ చేస్తూ ఇండియా బ్లాక్ ఎంపీలు ఢిల్లీలో భారీ నిరసన చేపట్టారు. పార్లమెంట్‌లోని మకర్‌ద్వార్ నుంచి ఎన్నికల సంఘం కార్యాలయం మిగతా2లో...

## ఎర్రవల్లిలో 45 ఎకరాలు
# ఏమయ్యాయి?

**- భూములపై సమగ్ర సర్వేకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు**



**హైదరాబాద్, అక్టోబర్ 6 :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి, శివారు వెంకటాపురం గ్రామాల పరిధిలోని భూములపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రవల్లి గ్రామంలోని సర్వే నంబర్ 325లో భూముల వివరాల్లో భారీ వ్యత్యాసం ఉన్నట్లు అధికారులు సీఎంకు వివరించారు.రెవెన్యూ రికార్డుల ప్రకారం సర్వే నంబర్ 325లో మొత్తం 388 ఎకరాల భూమి ఉండాల్సి ఉండగా, ఇటీవల నిర్వహించిన క్షేత్రస్థాయి సర్వేలో 343 ఎకరాలు మాత్రమే ఉన్నట్లు మిగతా2లో...



## రవాణా రంగానికి సమగ్ర ప్రణాళిక

**ఐటీఎల్‌ఏ ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం**

**న్యూఢిల్లీ,అక్టోబర్ 6 :** రవాణా, లాజిస్టిక్స్ రంగాల్లో పరిశోధన, ప్రణాళిక, ప్రాజెక్టుల పరిశీలన, పర్యవేక్షణ కోసం ఇంటిగ్రేటెడ్ ట్రాన్స్‌పోర్ట్ అండ్ లాజిస్టిక్స్ అథారిటీ (ఐటీఎల్‌ఏ) ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మిగతా2లో...

## డ్రగ్స్ రహిత దేశమే లక్ష్యం

**● 2029 నాటికి డ్రగ్స్ రహిత భారత్ నిర్మాణం ● అంతకంటే ముందే తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మారుస్తాం : గవర్నర్ శివప్రతాప్ శుక్లా**



**మెదక్, అక్టోబర్ 6 :** 2029 నాటికి డ్రగ్స్ రహిత భారతదేశాన్ని నిర్మించడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా తెలిపారు. దేశవ్యాప్తంగా డ్రగ్స్ వినియోగం, దుష్ప్రభావాలపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. మెదక్‌లో పర్యటించిన గవర్నర్ 'నషాముక్త్ భారత్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డ్రగ్స్‌పై అవగాహన సందేశంతో రూపొందించిన పోస్టర్‌ను విడుదల చేశారు.మెదక్ కలెక్టరేట్‌లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో గవర్నర్ మాట్లాడుతూ.. 2029 కంటే ముందుగానే తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని అన్నారు. డ్రగ్స్ అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు మిగతా2లో...



## సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా అపరేశ్ కుమార్

**- తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న ఆయన బాధ్యతల స్వీకరణ**

**న్యూఢిల్లీ,అక్టోబర్ 6 :** తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసిన జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనతో సుప్రీంకోర్టులో న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేయించారు. తాజా నియామకాలతో సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 37కి చేరింది.జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ 2012లో జార్ఖండ్ హైకోరు మిగతా2లో...

## శ్రీశైలం శరన్నవరాత్రులకు చంద్రబాబుకు ఆహ్వానం

**అక్టోబర్ 11 నుంచి 20 వరకు దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు**



**అమరావతి,అక్టోబర్ 6 :** ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో నిర్వహించనున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని దేవస్థానం అధికారులు, పాలక మండలి సభ్యులు ఆహ్వానించారు. అక్టోబర్ 11 నుంచి 20వ తేదీ వరకు పది రోజులపాటు ఉత్సవాలను వైభవంగా నిర్వహిం చేందుకు దేవస్థానం ఏర్పాట్లు చేస్తోంది.మంగళవారం ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, ఆలయ పాలక మండలి చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు, ఈవో ఎం. శ్రీనివాసరావు, వేద పండితులు చంద్రబాబును కలిసి ఉత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు సీఎంకు వేదాశీర్వచనం అందించారు. అధికారులు స్వామి, అమ్మవార్ల చిత్రపటంతో పాటు మిగతా2లో...



## విద్యుత్ చార్జీలు పెంచొద్దు

**రూ.5,420 కోట్ల ట్రూఅప్ చార్జీలను ప్రభుత్వమే భరించాలి**
**లేదంటే మరో ప్రజా ఉద్యమం : హరీశ్‌రావు**

**హైదరాబాద్,అక్టోబర్ 6 :** విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం బేషరతుగా ఉపసంహరించుకోవాలని బీఆర్‌ఎస్‌ఎల్పీ ఉపనేత, మాజీమంత్రి టి. హరీశ్‌రావు డిమాండ్ చేశారు. దసరా, దీపావళి పండగల వేళ ప్రజలకు ఉపశమనం కల్పించాల్సిన ప్రభుత్వం, విద్యుత్ బిల్లుల ద్వారా అదనపు భారం మోపొద్దని కోరారు. చార్జీల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే మరో ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు.మంగళవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఒకవైపు కరెంట్ కోతలు, మరోవైపు పెరుగుతున్న విద్యుత్ బిల్లులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మిగతా2లో...

## 8 వేల మెగావాట్ల అదనపు విద్యుత్ భారం

**అయినా కోతలు లేకుండా సరఫరా చేస్తున్నాం : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**పులిచింతలలో జల విద్యుదుత్పత్తి 70 శాతం తగ్గింది : మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**



**చింతలపాలెం,అక్టోబర్ 6 :** రాష్ట్రంలో విద్యుత్ వినియోగం భారీగా పెరగడంతో అదనంగా 8 వేల మెగావాట్ల భారం ఏర్పడిందని, అయినప్పటికీ ప్రజలకు ఎక్కడా కోతలు లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలంలోని పులిచింతల ప్రాజెక్టు వద్ద జలవిద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని మంగళవారం భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యుదుత్పత్తి సామర్థ్యం, ఇప్పటివరకు జరిగిన ఉత్పత్తి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. యూనిట్ నియంత్రణ గదిని పరిశీలించి, అధికారులు ఏర్పాటు చేసిన ప్రజెంటేషన్‌ను వీక్షించారు.ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని జలవిద్యుత్ ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో విద్యుదుత్పత్తికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. మిగతా2లో...



## చలో లోక్‌భవన్ ర్యాలీకి తరలిరండి

**- 8న హైదరాబాద్‌లో ఇండియా కూటమి భారీ ప్రదర్శన**
**- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్**

**హైదరాబాద్,అక్టోబర్ 6 :** ఓట్ల సవరణ ప్రక్రియలో కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపిస్తూ, ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 8న నిర్వహించనున్న 'చలో లోక్‌భవన్' ర్యాలీకి పెద్ద ఎత్తున తరలిరావాలని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బి. మహేష్ కుమార్ గౌడ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. 'సేవ్ డెమోక్రసీ' పేరుతో ఇండియా కూటమి ఇచ్చిన పిలుపులో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ నెల 8న ఉదయం 10 గంటలకు హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్‌లో ఉన్న ఇందిరాగాంధీ విగ్రహం నుంచి లోక్‌భవన్ వరకు భారీ ప్రదర్శన, అనంతరం సభ నిర్వహించనున్నట్లు మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు. కార్యక్రమంలో మిగతా2లో...

# రవాణా రంగానికి సమగ్ర ప్రణాళిక

(మొదటి పేజీ తరువాయి)

అధ్యక్షతన మంగళవారం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఐటీఎల్ఏ జాతీయ స్థాయిలో రవాణా, లాజిస్టిక్స్ రంగాల సమగ్ర ప్రణాళికకు కేంద్ర సంస్థగా పనిచేయనుంది. రోడ్లు, రైల్వేలు, నౌకాశ్రయాలు, షిప్పింగ్, పౌర విమానయానం, అంతర్గత జలరవాణా, తీరప్రాంత రవాణా, పట్టణ రవాణా తదితర రంగాలను అనుసంధానిస్తూ పదేళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలానికి జాతీయ రవాణా మాస్టర్ ప్లాన్‌ను రూపొందించనుంది.

**భారీ ప్రాజెక్టులపై పర్యవేక్షణ** కేంద్ర ప్రభుత్వం చేపట్టే రూ.500 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ వ్యయంతో కూడిన మౌలిక వసతుల ప్రాజెక్టులకు ఐటీఎల్ఏ సాంకేతిక పరిశీలన నిర్వహించనుంది. ప్రాజెక్టుల అమలు సమయంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు సమన్వయం చేయడంతో పాటు, పనులు పూర్తైన తర్వాత వాటి ప్రభావాన్ని కూడా అంచనా వేయనుంది. రవాణా, లాజిస్టిక్స్‌కు సంబంధించిన వివిధ సమాచారాన్ని ఒకే వేదికపైకి తీసుకొచ్చేందుకు జాతీయ రవాణా డేటా రిపాజిటరీని ఏర్పాటు చేయనున్నారు. జీఎస్‌టీఎన్ ఈ-వే బిల్లులు, ఫాస్టాగ్, వాహన్, జీపీఎస్ ఆధారిత వ్యవస్థలు, పట్టణ ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థల నుంచి సమాచారాన్ని సమీకరించి రవాణా ప్రణాళికలు, సరకు రవాణా మార్గాల విశ్లేషణకు వినియోగించనున్నారు. జాతీయ లాజిస్టిక్స్ విధానం-2022ను సమీక్షించడం, అవసరమైన మార్పులకు సూచనలు ఇవ్వడం, లాజిస్టిక్స్ రంగంలో శిక్షణ, నైపుణ్యాభివృద్ధి, పరిశోధన, నూతన ఆవిష్క రణలను ప్రోత్సహించడం కూడా ఐటీఎల్ఏ బాధ్యతల్లో ఉండనున్నాయి. రవాణా వ్యవస్థను మరింత సమర్థవం తంగా మార్చడం, మల్టీమోడల్ అనుసంధానాన్ని బలోపేతం చేయడం, మౌలిక వసతుల సామర్థ్యాన్ని పెంచడం దీని ప్రధాన లక్ష్యాలుగా కేంద్రం పేర్కొంది.

# 8 వేల మెగావాట్ల అదనపు విద్యుత్ భారం

(మొదటి పేజీ తరువాయి)

గతంలో ఇదే సమయంలో రాష్ట్రంలో గరిష్ఠ విద్యుత్ డిమాండ్ 15 వేల మెగావాట్లుగా ఉండేదని, ప్రస్తుతం అది దాదాపు 20 వేల మెగావాట్లకు చేరిందని చెప్పారు. ఒకవైపు విద్యుత్ డిమాండ్ భారీగా పెరగడం, మరోవైపు జలవిద్యుత్ ఉత్పత్తి తగ్గడం వల్ల విద్యుత్ రంగంపై అదనపు భారం పడిందన్నారు. **4 వేల మెగావాట్లు తగ్గిన జలవిద్యుత్**వర్షాభావ పరిస్థితుల కారణంగా నదులు, ప్రాజెక్టుల్లో నీటి లభ్యత తగ్గడంతో జలవిద్యుత్ ఉత్పత్తి సుమారు 4 వేల మెగావాట్లు తగ్గిందని భట్టి విక్రమార్క వివరించారు. జలవిద్యుత్ ఉత్పత్తి తగ్గినప్పటికీ పెరిగిన డిమాండ్‌ను ఇతర మార్గాల ద్వారా భర్తీ చేస్తూ రాష్ట్రంలో విద్యుత్ కోతలు లేకుండా సరఫరా చేస్తున్నామని చెప్పారు. మొత్తంగా 8 వేల మెగావాట్ల అదనపు భారం ఏర్పడినప్పటికీ ట్రాన్స్‌కో, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ సంస్థలు సమర్థంగా పనిచేస్తూ నిరంతర విద్యుత్ సరఫరా కొనసాగిస్తున్నాయని తెలిపారు. రాబోయే రోజుల్లో వర్షాలు ఆశించిన స్థాయిలో కురవకపోతే నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉందని నిపుణులు, శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారని భట్టి పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. ముఖ్యంగా మనుషులు, పశువులు, పక్షుల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీటిని పొదుపుగా వినియోగించాలని కోరారు. విద్యుత్ రంగంలో నిరంతరం శ్రమిస్తున్న జెన్‌కో సిబ్బందిని ఈ సందర్భంగా అభినందించారు. **పులిచింతలలో 70 శాతం తగ్గిన ఉత్పత్తి** పులిచింతల ప్రాజెక్టుకు 120 మెగావాట్ల విద్యుదుత్పత్తి సామర్థ్యం ఉందని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సాధారణ పరిస్థితుల్లో ప్రతి ఏడాది సుమారు 4 వేల మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి కావాల్సి ఉంటుందని, అయితే ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం కారణంగా జలవిద్యుదుత్పత్తి 70 శాతం వరకు తగ్గిందని వివరించారు. నీటి లభ్యత తగ్గడం విద్యుదుత్పత్తిపై తీవ్ర ప్రభావం చూపిందన్నారు. ప్రాజెక్టు నిర్మాణం కోసం భూములు కోల్పోయిన నిర్వాసిత రైతులకు పూర్తిస్థాయిలో ఉద్యోగాలు కల్పిస్తామని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హామీ ఇచ్చారు. గతంలో పలు కారణాలతో తొలగించిన కాంట్రాక్టు సిబ్బందిని తిరిగి విధుల్లోకి తీసుకుని, వారిని క్రమబద్ధీకరిస్తామని స్పష్టం చేశారు. ప్రాజెక్టు పరిధిలోని గ్రామాల్లో సామాజిక న్యాయం, అభివృద్ధి కోసం సామాజిక అభివృద్ధి నిధుల కింద నిధులు మంజూరు చేసేందుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అంగీకరించారు. **రూ.9.6 కోట్లతో సామాజిక వంటశాల** మునగాల మండలం ఎస్ఎం పేట గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం రూ.9.6 కోట్లతో నిర్మించనున్న కేంద్రీకృత సామాజిక వంటశాలకు భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి శంకుస్థాపన చేశారు. ఈ వంటశాల ద్వారా 1,020 పాఠశాలల్లోని దాదాపు 60 వేల మంది విద్యార్థులకు పరిశుభ్రమైన, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారుచేసిన వేడి అల్పాహారం అందించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 27 లక్షల మంది విద్యార్థులకు ఉదయాన్నే అల్పాహారం అందించే కార్యక్రమంలో భాగంగా కేంద్రీకృత వంటశాలల నిర్మాణం చేపడుతున్నట్లు వివరించారు. అలాగే గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలో రూ.200 కోట్లతో నిర్మిస్తున్న సమీకృత గురుకుల పాఠశాల పనులను కూడా ఉప ముఖ్యమంత్రి, మంత్రి పరిశీలించారు. కార్యక్రమంలో కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్, ఎస్పీ నరసింహ, పులిచింతల జెన్‌కో ఎస్ఈ దేశ్య నాయక్, డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కరువు పరిస్థితులపై నివేదిక ఇవ్వండి

### 320 మండలాల్లో ఎల్‌నినో ప్రభావం

### 12 ప్రామాణికాలతో మండలాల గుర్తింపు : సీఎస్ సంజయ్ జాజు



**హైదరాబాద్,అక్టోబర్ 6 :** ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో ఏర్పడిన కరువు పరిస్థితులపై సమగ్ర నివేదికను వెంటనే సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన ఈ ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలోని 18 జిల్లాల్లో 320 మండలాల్లో తీవ్ర కరువు పరిస్థితులు ఏర్పడినట్లు ప్రాథమికంగా గుర్తించినట్లు అధికారులు సీఎస్‌కు వివరించారు. కరువు పరిస్థితులపై ప్రణాళిక, రెవెన్యూ, భూగర్భజల వనరులు, వ్యవసాయం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, తాగునీటి సరఫరా తదితర శాఖల నుంచి సమగ్ర వివరాలను సేకరించాలని సంజయ్ జాజు సూచించారు. నిబంధనల ప్రకారం కరువు ప్రభావిత మండలాలను గుర్తించే ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారు. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు కొనసాగిన నైరుతి రుతుపవనాల కాలంలో నమోదైన వర్షపాతంతో పాటు మొత్తం 12 ప్రామాణిక అంశాలను పరిగణనలోకి తీసుకుని సమగ్ర కరువు నివేదిక రూపొందించాలని సీఎస్ స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలు, నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా కరువు ప్రభావిత మండలాలను ప్రకటించే ప్రక్రియను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కరువు పరిస్థితులకు సంబంధించిన పూర్తి స్థాయి నివేదికను ఈ నెలాఖరులోగా సిద్ధం చేయాలని సంజయ్ జాజు స్పష్టం చేశారు. ఎల్‌నినో ప్రభావంపై రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని నిర్ణయించిన నేపథ్యంలో, ఆ సమావేశానికి అవసరమైన అన్ని వివరాలతో కూడిన సమగ్ర నివేదికను సిద్ధం చేయాలని అధికారులను కోరారు. సమావేశంలో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, విపత్తుల నిర్వహణ శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, కార్యదర్శులు దాసరి హరిచందన, గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.

# చలో లోక్‌భవన్ ర్యాలీకి తరలిరండి

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్‌తో పాటు ఇండియా కూటమికి చెందిన వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని మహేష్ కుమార్ గౌడ్ కోరారు. ప్రజల భాగస్వామ్యంతో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై విపక్షాలు లేవనెత్తుతున్న అభ్యంతరాల నేపథ్యంలో ఈ నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఇండియా కూటమి నేతలు తెలిపారు.

# క్రిశాంక్ అరెస్టుపై కెటీఆర్ ఆగ్రహం



### ఆధారాలతో ప్రశ్నిస్తే జైలుకు పంపుతారా?

### రాహుల్ గాంధీపై తీవ్ర విమర్శలు

**హైదరాబాద్,అక్టోబర్ 6 :** బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ అరెస్టుపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి. రామారావు తీవ్రంగా స్పందించారు. అనుముల కుటుంబా నికి సంబంధించిన అవినీతి ఆరోపణలపై ఆధారాలతో ప్రశ్నించినందుకే క్రిశాంక్‌ను అక్రమంగా అరెస్టు చేయించారని కెటీఆర్ ఆరోపించారు. ఎవరిపై పడితే వారిపై నిరాధార ఆరోపణలు చేసే వారికి ఒక న్యాయం, ఆధారాలతో ప్రశ్నించే ప్రతిపక్ష నేతలకు మరో న్యాయమా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై కూడా కెటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. దేశ రాజ్యాంగం, ప్రజాస్వామ్యం గురించి ఢిల్లీలో మాట్లాడుతున్న రాహుల్ గాంధీ తెలంగాణలో జరుగుతున్న పరిణామాలపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. తెలంగాణలో ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ద్వారా అప్రజాస్వామిక పాలన కొనసా గుతోందని ఆయన ఆరోపించారు. పార్టీ ఫిరాయింపులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని విమర్శించారు. ఇదిలా ఉండగా, మన్నె క్రిశాంక్‌ను మంగళవారం గోపాలపురం పోలీసులు అరెస్టు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆయన కుటుంబంపై ఆరోపణలతో కూడిన బ్యానర్లు, ప్రచార సామగ్రి ఏర్పాటు చేశారన్న ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. అరెస్టు అనంతరం క్రిశాంక్‌ను వైద్య పరీక్షల కోసం గాంధీ ఆసుపత్రికి తరలించి, అనంతరం కోర్టులో హాజరుపరిచారు. కాగా, క్రిశాంక్ అరెస్టుకు సంబంధించిన రిమాండ్ పిటిషన్‌ను కోర్టు తిరస్కరించడంతో ఆయనకు ఊరట లభించింది. ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ, ప్రతిపక్ష నేతలను ప్రశ్నించినందుకు కేసులు, అరెస్టులతో అణచివేయడం సరికాదని పేర్కొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి

(మొదటి పేజీ తరువాయి)

వరకు మార్చ్ నిర్వహించారు. 'ఓట్ చోర్.. గద్దీ చోడ్' అంటూ నినాదాలు చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ మార్చ్‌లో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే, సీపీఐ(ఎం) నేతలు అమ్రారామ్, జాన్ బ్రిట్టాస్, ఎస్పీ నేత అఖిలేశ్ యాదవ్, టీఎంసీ నేత అభిషేక్ బెనర్జీ, ఎన్‌సీపీ ఎంపీ సుప్రియా సూలే, ప్రియాంక గాంధీ తదితరులు పాల్గొన్నారు. ఆకాశవాణి భవన్ సమీపంలో పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి మార్చ్‌ను అడ్డుకున్నారు. దీంతో ఎంపీలు అక్కడే బైఠాయించి నిరసన తెలిపారు. బారికేడ్లు దాటి ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించడంతో పలువురు ఎంపీలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కొందరిని ఈడ్చుకెళ్లి పోలీసు వాహనాల్లోకి ఎక్కించారని ప్రతిపక్ష నేతలు ఆరోపించారు. సీపీఐ(ఎం) ఎంపీ ఎ.ఎ. రహీం గాయపడినట్టు ఆ పార్టీ నేతలు తెలిపారు. **ఓటు హక్కును కాపాడాలి**'ఎస్ఐఆర్' పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లను తొలగిస్తున్నారని ఇండియా బ్లాక్ నేతలు ఆరోపించారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను కాపాడాలని, తొలగించిన ఓట్లను తిరిగి చేర్చాలని డిమాండ్ చేశారు. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలని లేదా ఆయనను పదవి నుంచి తొలగించాలని కోరారు. సీపీఐ(ఎం) నేత జాన్ బ్రిట్టాస్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. సీఈసీ విశ్వసనీయతను కోల్పోయిందని విమర్శించారు. ఎంపీలను అడ్డుకోవడం ద్వారా ప్రజాస్వామ్య హక్కులను హరిస్తున్నారని ఆరోపించారు. రాహుల్ గాంధీ మాట్లాడుతూ ఎన్నికల సంఘం కార్యాలయానికి కొద్దిదూరంలో ఉన్న తమను ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. ఓటు హక్కు, ఎన్నికల ప్రక్రియ పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఆందోళన నేపథ్యంలో ఢిల్లీలో భారీగా పోలీసులు, కేంద్ర భద్రతా బలగాలను మోహరించారు. పలు ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేసి రాకపోకలను నియంత్రించారు. ఇండియా బ్లాక్ నేతలు మాత్రం తమ డిమాండ్ల సాధన కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ప్రకటించారు.

# సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఆపరేశ్ కుమార్

(మొదటి పేజీ తరువాయి)

న్యాయమూర్తిగా నియమితులయ్యారు. అనంతరం త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వహించారు. 2025 జూలై 19న తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు. తాజాగా సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు.

జస్టిస్ ఆపరేశ్ కుమార్ సింగ్‌తో పాటు గుజరాత్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సునీతా అగర్వాల్, ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయ కూడా సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా నియమితులయ్యారు.

# శ్రీశైలం శరన్నవరాత్రులకు చంద్రబాబుకు ఆహ్వానం

(మొదటి పేజీ తరువాయి)

తీర్థప్రసాదాలను అందజేశారు. శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భ్రమరాంబికా అమ్మవారు ప్రతిరోజూ ఒక్కో విశేష అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో దేవస్థానం చేపడుతున్న ఏర్పాట్లపై ముఖ్యమంత్రి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. భక్తులకు అవసరమైన సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లపై కూడా వివరాలు తెలుసుకున్నారు. శ్రీశైలం ఎమ్మెల్యే, ఆలయ చైర్మన్, ఈవో, వేద పండితులు రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌ను ఆయన నివాసంలో కలిసి శరన్నవరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. ఉత్సవాలకు హాజరుకావాలని లోకేష్‌ను కూడా వారు కోరారు.

# ఎర్రవల్లిలో 45 ఎకరాలు ఏమయ్యాయి?

(మొదటి పేజీ తరువాయి)

గుర్తించారు. దీంతో 45 ఎకరాల భూమి ఎక్కడికి వెళ్లిందో తేల్చాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎర్రవల్లి, వెంకటాపురం గ్రామాల్లో సమగ్ర సర్వే నిర్వహించేందుకు నోటిఫికేషన్ జారీ చేయాలని సూచించారు. సర్వే నంబర్ 325 పరిధిలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులకు చెందిన భూములు ఉన్న నేపథ్యంలో, సంబంధిత భూముల రెవెన్యూ రికార్డులు, ఇతర పత్రాలను సమర్పించాల్సిందిగా కేసీఆర్ కుటుంబ సభ్యులకు నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. **అమరవీరుల కుటుంబాలకు ఇళ్ల స్థలాలు**సర్వే నంబర్ 325లో గుర్తించే భూమిని అర్హులైన స్థానిక పేద రైతులకు పంపిణీ చేయాలని సీఎం సూచించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల కుటుంబాలకు ఇళ్ల స్థలాలు కేటాయించి, అన్ని మౌలిక వసతులతో 'తెలంగాణ అమరవీరుల కాలనీ' నిర్మించాలని ఆదేశించారు. ఈ కాలనీ నిర్మాణ బాధ్యతలను గృహ నిర్మాణ శాఖకు అప్పగించి, తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం నాటికి పనులు పూర్తి చేయాలని సూచించారు. భూముల సరిహద్దులు, హక్కులు, రెవెన్యూ రికార్డులపై పూర్తి స్పష్టత వచ్చేలా సమగ్రంగా పరిశీలించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

# విద్యుత్ చార్జీలు పెంచొద్దు

(మొదటి పేజీ తరువాయి)

ట్రూఅప్ చార్జీల పేరుతో రూ.5,420 కోట్ల భారాన్ని ప్రజలపై మోపాలని ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. ఈ మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. ప్రజలు ఎల్‌నినో, ధరల పెరుగుదల, తాగునీటి సమస్యలు, విద్యుత్ కోతలతో ఇబ్బందులు పడుతున్నారని హరీశ్‌రావు పేర్కొన్నారు. విద్యుత్ రంగంలో ప్రభుత్వ విధానాల వల్ల సంక్షోభం ఏర్పడిందని ఆరోపించారు. గతంలో 201617 నుంచి 202122 వరకు రూ.12,718.40 కోట్ల ట్రూఅప్ చార్జీలను వినియోగదారులపై వేయాలని ఈఆర్‌సీ సూచించినప్పటికీ అప్పటి ప్రభుత్వం అంగీకరించలేదని గుర్తు చేశారు. విద్యుత్ చార్జీల పెంపునకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ చేపట్టే ఉద్యమానికి సీపీఐ(ఎం), సీపీఐ కలిసి రావాలని హరీశ్‌రావు విజ్ఞప్తి చేశారు. విద్యుత్ చార్జీల పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే ప్రజా పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు.

# డ్రగ్స్ రహిత దేశమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

తీసుకుంటున్నారని తెలిపారు. డ్రగ్స్ నియంత్రణలో ఆశించిన ఫలితాలు సాధించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై గ్రామస్థాయి నుంచి ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని గవర్నర్ సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో మీడియా కీలక పాత్ర పోషించాలని, గ్రామగ్రామాన డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని కోరారు. ప్రజలు, ప్రభుత్వం, పోలీసులు, మీడియా సమష్టి సహకారంతోనే 'నషాముక్త్ భారత్' లక్ష్యాన్ని సాధించగలమని శివప్రతాప్ శుక్లా స్పష్టం చేశారు. కార్యక్రమానికి హాజరైన గవర్నర్‌కు మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీ రఘునందన్‌రావు స్వాగతం పలికారు. అనంతరం స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను గవర్నర్ సందర్శించారు.

# రామప్ప దేవాలయాన్ని కనుమరుగయ్యేలా చేస్తారా?

● వెంకటాపూర్ ఓపెన్ కాస్ట్ గనిని ఆపాల్సిందే

● మాజీ ఎంపీ వినోద్ కుమార్



**ములుగు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 06 (పీపుల్స్ న్యూస్)**
19 ఏళ్ల బొగ్గు కోసం 800 ఏళ్ల చరిత్ర కలిగిన రామప్పను పణంగా పెట్టడం అన్యాయమని , దీన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు.ములుగు జిల్లా వెంకటాపూర్ వద్ద సింగరేణి ప్రతిపాదించిన పి వి ఎన్ ఆర్ ఓపెన్ కాస్ట్ గనిపై ఆయన మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ములుగు అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు తో కలిసి తెలంగాణ భవన్ లో మీడియాతో మాట్లాడారు.ఇది కేవలం మైనింగ్ ప్రాజెక్ట్ కాదని,ఇది మన తెలంగాణ గర్వకారణమైన రామప్ప దేవాలయమని , రామప్ప చెరువు, కాకతీయుల సాగునీటి వ్యవస్థకు సంబంధించిన అంశమని అన్నారు.కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ నివేదిక ఏం చెబుతోంది? ప్రతిపాదిత గని 300 మీటర్ల లోతు ఉంటుందని,ఇది రామప్ప దేవాలయానికి, చెరువుకు కేవలం 5 కిలోమీటర్ల దూరంలోనే ఉందని . మీరే ఆలోచించాలని అన్నారు. 300 మీటర్ల లోతైన గని అక్కడ తవ్వితే రామప్ప ఏమవుతుందో అర్థం చేసుకోవాలని పేర్కొన్నారు.అందరూ తెలుసుకోవాల్సిన విషయం ఏంటంటే, ఇటీవల యునెస్కో వరల్డ్ హెరిటేజ్ కమిటీ 2026 సమావేశంలో ఏం చెప్పింది? రామప్ప దేవాలయం మాత్రమే కాదు, దాని చుట్టూ ఉన్న చెరువు, కాలువలు, సాగు భూములు మొత్తం వారసత్వంలో భాగమే అని చెప్పిందని అన్నారు.ఆ బఫర్ జోన్ ను విస్తరించి, 2027 ఫిబ్రవరి 1 లోపు ప్రతిపాదన ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరిందని తెలిపారు.ఒకవైపు యునెస్కో రక్షణ పెంచమంటోందని,మరోవైపు మన ప్రభుత్వాలు అదే చోట గనిని తవ్వాలని చూస్తున్నాయని ఆరోపించారు . దేశంలో బొగ్గు గనులు చాలా ఉన్నాయని,బొగ్గును ఎక్కడైనా తీయొచ్చునని, కానీ రామప్పను మనం మరోచోట కట్టలేమని అన్నారు .ఈ గని వల్ల పేలుళ్లు జరుగుతాయని, కంపనాలు వస్తాయని అన్నారు. ఇప్పటికే రామప్ప దేవాలయంలో పగుళ్లు, కుంగిపోతున్న సమస్యలు ఉన్నాయని నివేదిక చెబుతోందని అన్నారు . ఇలాంటి పరిస్థితిలో గని తవ్వితే దేవాలయం తట్టుకుంటుందా? అని అయన ప్రశ్నించారు.రామప్ప చెరువు సంగతి చూడండి. దీనికి 3 టీఎంసీల నీళ్లు నిల్వ ఉంటాయి, 30 వేల ఎకరాలకు నీళ్లు ఇస్తుంది. ఇది రైతుల జీవనాధారం. దీన్ని ప్రమాదంలోకి నెట్టడం సరికాదని అన్నారు.నేను అభివృద్ధికి వ్యతిరేకం కాదు, సింగరేణికి వ్యతిరేకం కాదు. కానీ వారసత్వ విధ్వంసానికి వ్యతిరేకమని పేర్కొన్నారు.డిమాండ్స్ :వెంకటాపూర్ ఓపెన్ కాస్ట్ గనిని పూర్తిగా విరమించుకోవాలి.దీనికి ఎలాంటి ఎన్ ఓ సి ఇవ్వకూడదు.రామప్ప, రామప్ప చెరువు జోలికి రావొద్దు. యునెస్కో చెప్పినట్లు రక్షణ చర్యలు వేగవంతం చేయాలి.బొగ్గు కోసం వేరే ప్రాంతాలను చూడాలి.ఈ ప్రెస్ మీట్ లో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, ములుగు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ రావు, నాయకులు కళ్యాణ్ పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణ సంఘం వెంకటాపూర్ మండల కమిటీ ఎన్నిక



**ములుగు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 06( పీపుల్స్ న్యూస్)**
నాయి బ్రాహ్మణ సంఘం వెంకటాపూర్ మండలం కేంద్రంలో పాలంపేట గ్రామంలో సమావేశమై మండల కమిటీని ఎన్నుకోవడం జరిగినది. మండల కమిటీ అధ్యక్షులుగా నడిగోటి ప్రభాకర్ ను ఎన్నుకోవడం జరిగినది. గౌరవ అధ్యక్షులుగా వేల్పుగొండ మధు, ముఖ్య సలహాదారులుగా మాచర్ల రాజు మొగిలిచర్ల మొగిలి,ప్రధాన కార్యదర్శిగా మొగిలిచర్ల అనిల్ , ఉపాధ్యక్షులుగా అన్నం రాజ్ కుమార్, మొగిలిచర్ల శరత్, శ్రీరాముల రాజు, ప్రచార కార్యదర్శి నడిగోటి శ్రీనివాస్, కార్యదర్శి మురహరి సంపత్, కోశాధికారి మాచర్ల కోటి, కార్యవర్గసభ్యులుగా వేల్పుగొండ సతీష్, తుదితరులను ఎన్నుకోవడం జరిగినది. ఈ మండల కమిటీని జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు వేల్పుగొండ సతీష్ , ప్రధాన కార్యదర్శి తంగేళ్లపల్లి శ్రీనివాస్ మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ మురాహరి శ్రీకాంత్, కోశాధికారి నడిగోటి వేణు,కార్యదర్శి సూత్రపు కర్ణాకర్ ములుగు మండల అధ్యక్షుడు చిక్కుల శివాజీ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు వేల్పుగొండ సతీష్ మాట్లాడుతూ ఇప్పటికే నాయి బ్రాహ్మణ సంఘం రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాలలో వెనుకంజలో ఉన్నందున నాయి బ్రాహ్మణులు అందరూ ఐక్యమత్యంతో కలిసి రావాలని, అన్ని రంగాలలో ముందుకు వెళ్లే విధంగా రాబోయే తరాలకు ఆదర్శంగా ఉండే విధంగా కార్యాచరణ చేపట్టాలని పిలుపునివ్వడం జరిగినది.

# ప్రజా సమస్యలపై మూసాపేట్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ పర్యటన ..

**బాలానగర్ అక్టోబర్ 07 ( పీపుల్స్ న్యూస్)**
సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసాపేట సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారానికి డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా రాజు కాలనీ కమ్యూనిటీ హాల్‌లో అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ మేరకు డివిజన్ పరిధిలో తాగునీరు, పారిశుద్ధ్యం, వీధిదీపాలు, ట్రాఫిక్ తదితర సమస్యలపై చర్చించారు. ప్రధానంగా బాలానగర్ ప్రాంతంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రజా సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని మూసాపేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని వివిధ శాఖల అధికారులతో కలిసి స్థానిక సమస్యలపై చర్చించారు. సమావేశానికి సీఎంసీ అధికారులు, వాటర్ వర్క్స్, పారిశుద్ధ్య, దోమల నివారణ, విద్యుత్ శాఖలకు చెందిన అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో పర్యటించి స్థానిక సమస్యలను తెలుసుకున్నారని, వాటి పరిష్కారానికి పలు చర్యలు చేపట్టాలని సూచించారని గుర్తుచేశారు. గతంలో గుర్తించిన సమస్యలతో పాటు ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కూడా ప్రాధాన్యతా క్రమంలో పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. అదేవిధంగా బాలానగర్ ప్రధాన రహదారిలోని శోభన ప్రాంతంలో పాదచారుల కోసం ఫుట్‌ఓవర్ వంతెన నిర్మాణానికి అనుమతి మంజూరైందని, త్వరలో సంబంధిత పనులను ముందుకు తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. చరబండ రాజు కాలనీ శ్మశానవాటికలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. నవజీవన్ నగర్ రహదారిలో ఏర్పడిన గుంతలను పూడ్చడంతో పాటు తారు రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. గతంలో వాయిదా పడిన, పూర్తికాని అభివృద్ధి పనులను కూడా గుర్తించి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



ప్రాంతంలో బోర్‌వెల్ సమస్య, పారిశుద్ధ్య నిర్వహణ, వీధికుక్కల బెడద, కలుషిత తాగునీటి సరఫరా, వీధిదీపాల సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. తాగునీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా నీటి సరఫరా సమయాలను స్పష్టంగా ప్రజలకు తెలియజేయాలని, కలుషిత నీటి సమస్యలు ఉన్న ప్రాంతాల్లో వెంటనే చర్యలు చేపట్టాలని అన్నారు. ముఖ్యంగా నర్సాపూర్ చౌరస్తా నుంచి ఫిరోజ్‌గూడ వరకు రహదారిపై ఉన్న ఆక్రమణలను తొలగించి రహదారి విస్తరణకు చర్యలు తీసుకుంటామని డిప్యూటీ కమిషనర్ తెలిపారు. రాజు కాలనీ కమ్యూనిటీ హాల్ పునర్నిర్మాణానికి త్వరలోనే టెండర్లు పిలుస్తామని హామీ ఇచ్చారు. రాజు కాలనీ ఎదురుగా ఏర్పాటు చేసిన బహిరంగ వ్యాయామశాల, నీటి ట్యాంకును త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని వెల్లడించారు. అదేవిధంగా పీజేఆర్ విగ్రహం నుంచి ప్రధాన రహదారి మీదుగా రాజు కాలనీ, చెరబండరాజు నగర్, రాజీవ్‌నగర్ ప్రాంతాల వరకు నెలకొన్న ట్రాఫిక్ సమస్యలపై కూడా సమావేశంలో చర్చించారు. ప్రధాన రహదారులపై అక్రమ పార్కింగ్ కారణంగా వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అత్యవసర సమయాల్లో అంబులెన్స్‌లు సైతం సులభంగా వెళ్లేందుకు వీలుగా అక్రమ పార్కింగ్‌ను నియంత్రించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని కోరారు. ప్రజలు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే బాలానగర్‌లోని సమస్యలను దశలవారీగా పరిష్కరించవచ్చని డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానికంగా గుర్తించిన సమస్యలపై సంబంధిత శాఖల అధికారులు సమగ్ర నివేదిక రూపొందించి ప్రాధాన్యతా క్రమంలో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో అధికారులు, స్థానికులు పాల్గొని వివిధ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ క్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు బాలానగర్ డివిజన్ అధ్యక్షుడు పులి శివ కుమార్ గౌడ్, అధికార ప్రతినిధి మదన్ మోహన్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొండకింది పుష్పారెడ్డి, కూకట్ పల్లి ఎస్సి విభాగం అధ్యక్షుడు మట్టే ప్రసన్న కుమార్, జల్ల శివ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్

## అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అభ్యర్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

**ములుగు జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 6,,( పీపుల్స్ న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖలో ఎస్సై (ఎస్ ఐ), పోలీస్ కానిస్టేబుల్ (పి సి) ఉద్యోగ నియామకాలకు సిద్ధమవుతున్న ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగ అభ్యర్థులకు ప్రిలిమినరీ ఎగ్జామినేషన్ వరకు ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్ అందించేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అధికారులు తెలిపారు.డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు ఈ శిక్షణకు దరఖాస్తు చేసుకోవచ్చని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ములుగు జిల్లా అధికారి కొమురయ్య, ఎస్సీ స్టడీ సర్కిల్ ఉమ్మడి వరంగల్ జిల్లా గౌరవ సంచాలకులు డాక్టర్ కె. జగన్‌మోహన్ తెలిపారు. అభ్యర్థుల ఎంపిక స్టడీ సర్కిల్ నిబంధనలు, రిజర్వేషన్ రోస్టర్/రిజర్వేషన్ నిష్పత్తి, డిగ్రీలో సాధించిన మార్కుల ఆధారంగా జరుగుతుందని పేర్కొన్నారు.సమర్పించాల్సిన ధ్రువీకరణ పత్రాలు
ఎస్సై/పీసీ పోస్టులకు దరఖాస్తు చేసిన అప్లికేషన్ లేదా అక్‌నాలెడ్జ్‌మెంట్ ఫారం, ఎస్సెస్సీ, ఇంటర్మీడియట్, డిగ్రీ సర్టిఫికెట్లు, టీసీ, కులం, ఆదాయం, రెసిడెన్షియల్, ఆధార్ కార్డులతో పాటు అవసరమైన ఇతర ధ్రువీకరణ పత్రాలను దరఖాస్తుతో సమర్పించాలి.
అభ్యర్థులు తమ దరఖాస్తులను సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో షెడ్యూల్డ్ కులాల స్టడీ సర్కిల్, ఆర్టీసీ కాలనీ, వడ్డేపల్లి, హనుమకొండలో సమర్పించాలి. దరఖాస్తుల స్వీకరణ అక్టోబర్ 6, 2026 నుంచి అక్టోబర్ 10, 2026 సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుంది.మరిన్ని వివరాల కోసం 9160606862 నంబర్‌లో స్టడీ సర్కిల్‌ను సంప్రదించాలని అధికారులు సూచించారు.

# విధుల్లో ప్రమాదానికి గురైన పారిశుధ్య కార్మికుడికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరామర్శ



**ఉప్పల్ : ప్రతినిధి అక్టోబర్ 6 (పీపుల్స్ న్యూస్)**
విధి నిర్వహణలో భాగంగా రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడిన పారిశుధ్య కార్మికుడు నాగారం నరసింహను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మంగళవారం పరామర్శించారు. నాచారం డివిజన్‌లో శానిటేషన్ వర్కర్‌గా పనిచేస్తున్న నాగారం నరసింహ అక్టోబర్ 2న ఉదయం హబ్సిగూడ వద్ద రోడ్డు శుభ్రం చేస్తుండగా అకస్మాత్తుగా వచ్చిన ఓ వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నరసింహ రెండు కాళ్లు విరిగి తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం అనంతరం నరసింహను సనత్‌నగర్‌లోని ఈఎస్ఐ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న నరసింహను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడంతో పాటు వైద్యులు అందిస్తున్న చికిత్స, ఆరోగ్య పురోగతిపై ఆరా తీశారు. నరసింహ కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. అనంతరం నరసింహ కుటుంబానికి ఎమ్మెల్యే రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన నరసింహకు మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని వైద్యులను కోరారు. ఈ క్రమంలో ఈఎస్ఐ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జయను కలిసి నరసింహకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. విధుల్లో ఉండగా ప్రమాదానికి గురైన పారిశుధ్య కార్మికుడికి అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, గంధం నాగేశ్వరరావు, నాగారం బాబు, ఎస్ఎఫ్ఏ ఏకస్వామి తదితరులు పాల్గొన్నారు.

# శివశంకర్ కాలనీలో ఘనంగా సయ్యద్ అహ్మద్ కబీర్ షా ఉర్స్ ఉత్సవాలు.

-- హిందూ--ముస్లిం ఐక్యతకు, గంగా

--జమునా తెహజీబ్‌కు ప్రతీకగా ఉర్స్ వేడుకలు

**బాలానగర్ అక్టోబర్ 07 ( పీపుల్స్ న్యూస్)**
మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోయినపల్లి సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని శివశంకర్ కాలనీలో కొలువైన హజ్రత్ సయ్యద్ అహ్మద్ కబీర్ షా వారి వార్షిక ఉర్స్ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. దర్గా ప్రాంగణం భక్తులతో కిటకిటలాడగా, వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ ఉర్స్ ఉత్సవాలకు ఫతేనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ రవీందర్ రెడ్డి, సనత్‌నగర్ మాజీ డివిజన్ అధ్యక్షుడు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కూతాడి రాములు ముఖ్య అతిథులుగా హాజరై దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా దర్గా పెద్దలు ఆరిఫ్ భాయ్ వారిని ఆహ్వానించి ఉత్సవాల విశేషాలను వివరించారు.అనంతరం పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ.. హిందూ--ముస్లింలు అన్నదమ్ములుగా కలిసి మెలిసి ఉర్స్ ఉత్సవాలను జరుపుకోవడం మన ప్రాంతంలోని మతసామరస్యానికి నిదర్శనమని అన్నారు. అన్ని మతాల ప్రజలు పరస్పరం గౌరవించుకుంటూ ఐక్యతతో పండుగలు జరుపుకోవడం హైదరాబాద్ నగర ప్రత్యేకతగా పేర్కొన్నారు. సయ్యద్ అహ్మద్ కబీర్ షా ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఉర్స్ సందర్భంగా దర్గా పరిసరాల్లో ఆధ్యాత్మిక వాతావరణం



నెలకొంది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మత సామరస్యం, సోదరభావం, పరస్పర గౌరవానికి ప్రతీకగా నిలిచిన ఈ ఉత్సవాలు స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో అఫ్జల్ జావేద్ అమీర్, దర్గా కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, భక్తులు, శివశంకర్ కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉర్స్ ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు దర్గా నిర్వాహకులు, కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# నల్లగొండ జిల్లాలో ఘోర ప్రమాదం.. ఇద్దరి మృతి, మరో ఇద్దరికి తీవ్రగాయాలు.

**నల్లగొండ:** దేవరకొండ మండలం అంబటోనిగూడెం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురెదురుగా రెండు ద్విచక్రవాహనాలు ఢీకొనడంతో ఇద్దరు మృతిచెందగా.. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని బాధితులను దేవరకొండ ఏరియా ఆస్పత్రికి తరలించారు. ప్రమాద తీరును పరిశీలించి మృతిచెందిన వారి వివరాలను ఆరా తీశారు.ఈ మేరకు మృతులను నేరడుగొమ్ము మండలం పెద్దమునగల్ గ్రామానికి చెందిన అంజయ్య, చందంపేట మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన కోటేశ్‌గా గుర్తించారు. అనంతరం బాధిత కుటుంబాలకు సమాచారం అందించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే, చికిత్స పొందుతున్న వారి ఆరోగ్య పరిస్థితిపై బాధిత కుటుంబాల్లో ఆందోళన నెలకొంది.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా రక్తదాన శిబిరం:



**చిట్యాల, అక్టోబర్ 6**
రక్తదానం ప్రాణదానంతో సమానమని రామన్నపేట లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ లయన్ కేవీ ప్రసాద్ అన్నారు. చిట్యాల మండలం పెద్దకాపర్తిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో యశోద హాస్పిటల్ మలక్‌పేట సౌజన్యంతో నిర్వహించిన ఉచిత మెగా రక్తదాన, ఆరోగ్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ శిబిరంలో షుగర్, ర్యాండమ్ షుగర్, ఈసీజీ, ఎకో, కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అత్యవసర సమయాల్లో రక్తం అందించేందుకు రక్త నిల్వలను పెంచడమే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ భాస్కర్ రావు, సెక్రటరీ మహమ్మద్ ఉస్మాన్, ట్రెజరర్ నరేందర్ రెడ్డి లు తెలిపారు. అలాగే నేత్రదానంపై విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాటం వెంకటేశం, మాజీ సర్పంచ్లు కందిమళ్ళ శిశుపాల్ రెడ్డి , మర్రి జలందర్ రెడ్డి , ఓర్సు సైదులు, నీలకంఠం లింగస్వామి, ఏర్పుల నర్సింహ, ఆనగంటి నరేష్ , మర్రి హరీష్ , ఏర్పుల వెంకటేష్ , యాదయ్య , ఎదుళ్ళ అజిత్ రెడ్డి , కామినేని దుర్గ కుమార్ , నరేష్ , లవకుమార్ , రాకేష్ , శంకర్ , యాదగిరి , రమేష్ తదితరులు పాల్గొన్నారు.లయన్స్ క్లబ్ ప్రతినిధులు, మాజీ సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు..

# తైక్వాండో పోటీల్లో చిట్యాల గ్రీన్ గ్రోవ్ విద్యార్థుల ప్రతిభ..



**చిట్యాల, అక్టోబర్ 6 :**
నల్గొండ జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 5వ యునైటెడ్ నల్గొండ డిస్ట్రిక్ట్ క్యూరుగీ అండ్ పూమ్సే ఛాంపియన్‌షిప్ పోటీల్లో చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. జిల్లా స్థాయి పోటీల్లో ఈ పాఠశాల కు చెందిన ఏడుగురు విద్యార్థులు వివిధ విభాగాల్లో పతకాలు సాధించారు.
అండర్-14 బాలుర విభాగంలో రాధారపు ప్రణయ్ మణిదీప్ గోల్డ్ మెడల్ సాధించగా, బొక్క శ్రీ విష్ణువర్ధన్, ఇల్లందుల విఘ్నేష్ సిల్వర్ మెడల్స్, బొక్క శ్రీ హర్షవర్ధన్ రెడ్డి బ్రాంజ్ మెడల్ సాధించారు. బాలికల విభాగంలో నాలం లోచన అనన్య, జిట్ట మిథిలా సిల్వర్ మెడల్స్, బత్తుల వేదాన్షిత బ్రాంజ్ మెడల్ సాధించారు.ఈ సందర్భంగా విద్యార్థులను చిట్యాల ఎస్సై వెంకట్‌రెడ్డి, పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్‌రెడ్డి అభినందించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, చిన్నతనం నుంచే తైక్వాండో వంటి ఆత్మరక్షణ విద్యలను నేర్చుకోవాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై జాన్‌రెడ్డి, తైక్వాండో మాస్టర్ పట్టేడ సుధాకర్, వ్యాయామ ఉపాధ్యాయుడు గంగాపురం రాము పాల్గొన్నారు..

# రైతులు వరికి బదులు ఆరుతడి పంటలు సాగు చేయాలి: గిరిబాబు

**చిట్యాల, అక్టోబర్ 6**
ఎల్‌నినో ప్రభావంతో భూగర్భ జలాలు తగ్గి, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున వచ్చే యాసంగిలో రైతులు వరికి బదులుగా తక్కువ నీటి అవసరమయ్యే ఆరుతడి పంటలు సాగు చేయాలని వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు సూచించారు. చిట్యాల మండలకేంద్రం లో మంగళవారం విత్తన డీలర్లు, రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఎఫ్ పి ఓ ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.జొన్న, పెసర, మినుము, నువ్వులు, స్వల్పకాలిక కూరగాయలను సాగు చేయాలని సూచించారు. వరి సాగు తప్పనిసరి అయితే నీటి వసతి ఉన్న రైతులు స్వల్పకాలిక సన్న రకాలైన ఖచీవీ-1638, తెలంగాణ సోనా వంటి రకాలను మాత్రమే పరిమితంగా సాగు చేయాలని తెలిపారు. దొడ్డు వరి విత్తనాలను విక్రయించవద్దని డీలర్లకు సూచించారు. ఆరుతడి పంటలకు అవసరమైన విత్తనాలను సింగిల్ విండో, ప్రైవేట్ డీలర్ల వద్ద అందుబాటులో ఉంచుతామని చెప్పారు.ఈ సమావేశంలో పీఏసీఎస్ వెలిమినేడు చైర్మన్ రఘుమారెడ్డి, ఫ్రీూా డైరెక్టర్ అవిసెట్టి శంకరయ్య, సీఈవోలు నాగరాజు, హరికృష్ణ, ఆపీూా సభ్యుడు లింగారెడ్డి, ఫ్రీూా ప్రతినిధి రమేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు, డీలర్లు, రైతులు పాల్గొన్నారు..




# నకిలీ సందేశాలకు ఎవరూ స్పందించవద్దు.

**-- ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలి.**
**-- జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.**

**ములుగు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 06 (పీపుల్స్ న్యూస్)**
తన పేరు, ఫొటోను ఉపయోగించి గుర్తుతెలియని వ్యక్తులు పంపుతున్న నకిలీ వాట్సాప్ సందేశాలకు ఎవరూ స్పందించవద్దని,ప్రజలు, అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.తన పేరు, ఫొటోను వాట్సాప్ డి.పి.లో పెట్టుకుని ం66 98 476 2993 నంబర్ నుంచి అధికారులకు సందేశాలు పంపుతున్నట్లు గుర్తించామని తెలిపారు. ఈ నంబర్ నుంచి వచ్చే సందేశాలను నమ్మవద్దని, వెంటనే సంబంధిత నంబర్‌ను బ్లాక్ చేసి, వాట్సాప్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.తన పేరు, ఫొటో కనిపించినంత మాత్రాన అపరిచిత నంబర్ల నుంచి వచ్చే సందేశాలను విశ్వసించవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. అలాంటి సందేశాల ద్వారా డబ్బులు, బహుమతి కార్డులు అడిగినా స్పందించవద్దని, వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా సమాచారం, రహస్య సంకేత సంఖ్యలను ఎవరికీ ఇవ్వవద్దని కోరారు.సైబర్ నేరగాళ్లు ప్రముఖుల పేర్లు, ఫొటోలను ఉపయోగించి ప్రజలను నమ్మించి మోసాలకు పాల్పడే అవకాశం ఉందని తెలిపారు. తన పేరుతో అనుమానాస్పద సందేశాలు వస్తే సంబంధిత సైబర్ నేరాల విభాగం పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.ఇలాంటి






మోసాల బారిన పడకుండా ప్రజలు, అధికారులు, సిబ్బంది జాగ్రత్త వహించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటన లో పేర్కొన్నారు.

# కార్పొరేటర్ అక్రమ నిర్మాణం కహానీ..!

- ●ప్రభుత్వ స్థలానికి రెండు అంతస్తుల పర్మిషన్ ఎలా..?
- ●కూల్చివేయాలని ఆదేశాలున్నా.. చర్యల్లో ఎందుకీ వెనకడుగు?
- ●అధికారులకు అందిన వాటా ఎంత..?









**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 6 (పీపుల్స్ న్యూస్)**
ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన అధికారుల నిర్లక్ష్యం.. అక్రమ నిర్మాణదారులకు వరంగా మారుతోందన్న ఆరోపణలు గాజులరామారం సర్కిల్ 57 పరిధిలో వినిపిస్తున్నాయి. దేవేందర్‌నగర్‌లోని సర్వే నంబర్ 329లో సుమారు 283 గజాల ప్రభుత్వ స్థలంలో నిర్మాణం జరుగుతున్న వ్యవహారం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఈ నిర్మాణానికి సంబంధించి గతంలోనే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఉన్నప్పటికీ.. కూల్చివేత విషయంలో అధికారులు వెనకడుగు వేస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**ప్రభుత్వ స్థలానికి పర్మిషన్ ఎలా వచ్చింది?**
సర్వే నంబర్ 329లోని స్థలం ప్రభుత్వ భూమిగా రికార్డుల్లో ఉన్నట్లు ఫిర్యాదుదారులు పేర్కొంటున్నారు. అలాంటి స్థలంలో నిర్మాణానికి రెండు అంతస్తుల వరకు అనుమతి ఎలా మంజూరైంది? అన్నదే ప్రధాన ప్రశ్నగా మారింది. అంతేకాకుండా అనుమతులకు మించి అదనపు అంతస్తులు నిర్మించారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి.నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం జరిగితే సాధారణంగా నోటీసులు, స్టాప్ వర్క్, కూల్చివేత వంటి చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ మాత్రం నిర్మాణం పూర్తయ్యే వరకు అధికారులు ఎందుకు స్పందించలేదనీ స్థానిక ప్రజలు అడుగుతున్నారు.

**ఆదేశాలు ఉన్నా.. కూల్చివేత ఎందుకు లేదు?**
మాజీ కార్పొరేటర్ చేసిన నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారుల నుంచి ఆదేశాలు ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం పూర్తి స్థాయిలో కూల్చివేత జరగలేదన్న ఆరోపణలు ఉన్నాయి. అప్పుడప్పుడు నామమాత్రంగా చర్యలు తీసుకున్నట్టు చూపించి.. ఆ తర్వాత నిర్మాణం కొనసాగడానికి అవకాశం కల్పించారనే విమర్శలు వినిపిస్తున్నాయి.283 గజాల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి నిర్మాణం చేస్తే సామాన్యుడి విషయంలో ఒక రకంగా, పలుకుబడి ఉన్న వ్యక్తుల విషయంలో మరో రకంగా వ్యవహరిస్తున్నారా? అనే అనుమానాలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి.

**'వాటా' ఆరోపణల్లో నిజమెంత?**
ఈ వ్యవహారంలో అధికారులకు ముడుపులు లేదా వాటాలు అందాయన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి అధికారికంగా ఎలాంటి నిర్ధారణ లేదు. అయినప్పటికీ ప్రభుత్వ భూమిలో నిర్మాణానికి అనుమతులు ఎలా వచ్చాయి? అనుమతులకు మించి నిర్మాణం జరిగితే ఎందుకు నిలిపివేయలేదు? కూల్చివేత ఆదేశాలు ఉన్నప్పటికీ చర్యలు ఎందుకు పూర్తికాలేదు? అనే ప్రశ్నలకు అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉంది.283 గజాల ప్రభుత్వ స్థలానికి సంబంధించిన రికార్డులు, మంజూరైన అనుమతులు, నిర్మాణం జరిగిన విధానం, ఉల్లంఘనలపై తీసుకున్న చర్యలు, కూల్చివేత ఆదేశాల అమలు వంటి అంశాలపై సమగ్ర విచారణ జరపాలని స్థానికులు కోరుతున్నారు.

**రంగులు వేసుకున్న అక్రమ నిర్మాణం.. అధికారుల మౌనం!**
అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం చేపట్టిన సదరు వ్యక్తులు తాజాగా భవన నిర్మాణ పనులను పూర్తిచేసి, దానికి అందమైన రంగులు వేయడం చర్చనీయాంశంగా మారింది. నిర్మాణం జరుగుతున్న సమయంలోనే సంబంధిత అధికారులకు సమాచారం అందినప్పటికీ, సమయానికి కఠిన చర్యలు తీసుకోకపోవడంతో అక్రమ నిర్మాణం పూర్తిస్థాయిలో రూపుదిద్దుకుందని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఒకవైపు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటామని అధికారులు ప్రకటనలు చేస్తున్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి అందుకు భిన్నంగా ఉందనే విమర్శలు వినిపిస్తున్నాయి. నిర్మాణం జరుగుతున్న దశలోనే అధికారులు జోక్యం చేసుకుని పనులను నిలిపివేసి ఉంటే, ఈ స్థాయికి నిర్మాణం చేరుకునే అవకాశం ఉండేది కాదని స్థానికులు అంటున్నారు.ఇప్పటికే నిర్మాణం పూర్తవడంతో పాటు భవనానికి రంగులు కూడా వేయడంతో, ఇక అధికారులు చర్యలు తీసుకుంటారా? లేక నిర్మాణం పూర్తయిన తర్వాత కూడా ఇదే విధంగా చూసీచూడనట్లు వ్యవహరిస్తారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అధికారులకు సమాచారం ఉన్నప్పటికీ నిర్మాణం పూర్తయ్యే వరకు ఎందుకు అడ్డుకోలేకపోయారు? మధ్యలో ఎలాంటి తనిఖీలు నిర్వహించారు? నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం జరుగుతున్నట్లు గుర్తించినట్లయితే ఎందుకు తక్షణ చర్యలు తీసుకోలేదు? అన్నది స్పష్టత రావాల్సి ఉంది.

# డిమాలేషన్ సిబ్బంది వచ్చారు..

# చూశారు వెళ్లారు..!

- జిం2 అనుమతితో జిం4 నిర్మాణం..
- రాజకీయ అండదండలా? ముడుపుల వ్యవహారమా? అధికారుల వెనుకడుగుపై అనుమానాలు











**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 6 (పీపుల్స్ న్యూస్)**
గాజులరామారం సర్కిల్--57 పరిధిలో అక్రమ నిర్మాణాలపై మరోసారి అధికారుల తీరుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ద్వారకానగర్ ప్రాంతంలో అనుమతులకు విరుద్ధంగా నిర్మిస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఓ భవనం విషయంలో టౌన్‌ప్లానింగ్, డిమాలేషన్ సిబ్బంది అక్కడికి చేరుకుని.. ఎలాంటి స్పష్టమైన చర్యలు చేపట్టకుండానే తిరిగి వెనుదిరిగిన ఘటన చర్చనీయాంశంగా మారింది. స్థానికుల వివరాల ప్రకారం.. సదరు భవనానికి జిం2 రెసిడెన్షియల్ నిర్మాణానికి మాత్రమే అనుమతి ఉన్నప్పటికీ, అందుకు విరుద్ధంగా అదనంగా మరో రెండు అంతస్తులు నిర్మించినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీంతో భవనం మొత్తం జిం4 స్థాయికి చేరినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా రెసిడెన్షియల్ అనుమతుల పేరుతో నిర్మాణం చేపట్టి, అదనపు అంతస్తులను కమర్షియల్ అవసరాలకు వినియోగించేందుకు ప్రయత్నిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.

**వచ్చారు.. చూశారు.. వెళ్లిపోయారు!**
అక్రమ నిర్మాణంపై సమాచారం అందడంతో టౌన్‌ప్లానింగ్ అధికారులు, డిమాలేషన్ సిబ్బంది అక్కడికి చేరుకున్నట్లు స్థానికులు చెబుతున్నారు. అధికారులు, సిబ్బంది భవనాన్ని పరిశీలించినప్పటికీ.. నిర్మాణంపై తక్షణ చర్యలు తీసుకోకుండా తిరిగి వెళ్లిపోవడం పలు ప్రశ్నలకు తావిస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం జరుగుతున్నట్లు గుర్తించినప్పుడు అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదన్నది ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. కేవలం పరిశీలనకే పరిమితమై వెనుదిరగడానికి కారణం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

**ముడుపుల ఆరోపణలు.. రాజకీయ అండదండలపై అనుమానాలు.**
అధికారులు చర్యలు తీసుకోకుండా వెనక్కి వెళ్లిపోవడంతో "డబ్బుల వ్యవహారం కారణమా?", "రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయా?" అనే అనుమానాలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి సంబంధిత అధికారులు లేదా భవన యజమానుల నుంచి అధికారిక వివరణ వెలువడాల్సి ఉంది. అక్రమ నిర్మాణాలకు ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు, ఆర్థిక ప్రయోజనాలు అడ్డుగా నిలుస్తున్నాయా అన్న అంశంపై ఉన్నతాధికారులు విచారణ జరిపితే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

**జిం2 పర్మిషన్.. జిం4 నిర్మాణం ఎలా?**
అనుమతి జిం2 వరకు మాత్రమే ఉంటే.. అదనంగా మరో రెండు అంతస్తుల నిర్మాణం ఎలా కొనసాగింది? నిర్మాణం జరుగుతున్న సమయంలో టౌన్‌ప్లానింగ్ అధికారులు ఎలాంటి తనిఖీలు నిర్వహించారు? ఉల్లంఘనలు గుర్తించినప్పటికీ ఎందుకు నిలిపివేయలేదు? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అంతేకాకుండా రెసిడెన్షియల్ అనుమతితో నిర్మించిన భవనంలో కమర్షియల్ కార్యకలాపాలకు అవకాశం ఎలా కల్పించారు? భవన వినియోగం అనుమతులకు అనుగుణంగానే ఉందా? అన్నది కూడా అధికారులు స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం అక్రమ నిర్మాణాలపై కఠినంగా వ్యవహరిస్తున్నామని చెబుతున్న నేపథ్యంలో.. క్షేత్రస్థాయిలో మాత్రం అధికారులు నిర్మాణం వద్దకు వెళ్లి తిరిగి రావడం ఎందుకు జరుగుతోందన్నది చర్చనీయాంశంగా మారింది. ద్వారకానగర్‌లోని సదరు భవనానికి మంజూరైన అనుమతులు, నిర్మాణానికి సంబంధించిన ప్లాన్, ప్రస్తుతం నిర్మించిన అంతస్తుల వివరాలు, భవనం వినియోగం, అధికారులు ఇప్పటివరకు జారీ చేసిన నోటీసులు, తీసుకున్న చర్యలపై సర్కిల్--57 టౌన్‌ప్లానింగ్ అధికారులు స్పష్టమైన వివరణ ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు.

# 70--80 గజాల్లో నాలుగు అంతస్తులా..!

- ఎల్లారెడ్డిగూడలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం?
- భవనాల్లో హాస్టళ్ల నిర్వహణ.. ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది?
- యూసుఫ్‌గూడ సర్కిల్--38 అధికారుల మౌనం వెనుక మతలబేంటి?

**జూబ్లీహిల్స్, అక్టోబర్ 6 (పీపుల్స్ న్యూస్)**
ఎల్లారెడ్డిగూడలో అక్రమ నిర్మాణాల వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. కేవలం 70--80 గజాల విస్తీర్ణంలోనే నాలుగు అంతస్తుల భవనాలు నిర్మించి, వాటిలో హాస్టళ్లను నిర్వహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పరిమిత స్థలంలో ఇంత భారీ నిర్మాణాలకు అనుమతులు ఎలా లభించాయి? నిర్మాణ నిబంధనలు పాటించారా? అనే ప్రశ్నలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి. చిన్న విస్తీర్ణంలోని స్థలాల్లో బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపట్టి, అనంతరం వాటిని హాస్టళ్లుగా వినియోగిస్తే భవన భద్రత, ఫైర్ సేఫ్టీ, పార్కింగ్, సెట్‌బ్యాక్స్, అత్యవసర మార్గాలు వంటి అంశాలను అధికారులు పరిశీలించాల్సి ఉంటుంది. ముఖ్యంగా ఒకే భవనంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు లేదా యువత నివసించే పరిస్థితుల్లో భద్రతా ప్రమాణాల విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**అధికారుల తనిఖీలు ఎక్కడ?**





యూసుఫ్‌గూడ సర్కిల్--38 పరిధిలో ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నిర్మాణం జరుగుతున్న సమయంలోనే పరిశీలించాల్సిన అధికారులు, భవనాలు పూర్తయి హాస్టళ్లుగా మారిన తర్వాత కూడా పట్టించుకోకపోవడంపై స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలకు సంబంధించి అధికారులకు సమాచారం ఉన్నప్పటికీ చర్యలు తీసుకోకపోతే, దాని వెనుక కారణాలేమిటో స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది. అధికారుల నిర్లక్ష్యమా? లేక ఇతర కారణాల వల్ల మౌనమా? అన్నది తేలాల్సి ఉంది.

**ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది?**
హాస్టల్‌లో పెద్ద సంఖ్యలో వ్యక్తులు నివసిస్తున్న నేపథ్యంలో ఏదైనా అగ్నిప్రమాదం, నిర్మాణ ప్రమాదం లేదా ఇతర అత్యవసర పరిస్థితి తలెత్తితే పరిస్థితి తీవ్రంగా మారే అవకాశం ఉంది. అలాంటి ఘటన జరిగే వరకు అధికారులు వేచి చూస్తారా? లేక ముందుగానే భవనాలపై పూర్తిస్థాయి తనిఖీలు నిర్వహిస్తారా? అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ప్రజల ప్రాణాలతో ముడిపడిన భవన భద్రత విషయంలో అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అక్రమ నిర్మాణాలను చూసీచూడనట్లు వ్యవహరించేందుకు కొందరు అధికారులకు ముడుపులు అందుతున్నాయనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి ఆధారాలు ఏమిటన్నది అధికారులు స్పష్టం చేయాల్సి ఉంది. ఆరోపణలు నిజమైతే బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది; నిజం కాకపోతే తమపై వస్తున్న ఆరోపణలను అధికారులు ఖండించి వాస్తవాలను ప్రజల ముందుంచాలి.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత.





**దౌల్తాబాద్ అక్టోబర్ 6** ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్‌రావు ఆదేశాల మేరకు దౌల్తాబాద్ మండలం గోవిందపూర్ గ్రామానికి చెందిన పెనుకుల పద్మకు రూ.51,000, సూరంపల్లి గ్రామానికి చెందిన చిందం జగన్నాథంకు రూ.28,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చులు భారంగా మారుతున్న నేపథ్యంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందించడం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి, అవసరమైన సమయంలో ప్రభుత్వ సహాయం అందేలా ఎంపీ మాధవనేని రఘునందన్‌రావు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షురాలు దేవుడి లావణ్య నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శులు చిక్కుడు స్వామి, స్వామినాథ్, మండల మాజీ అధ్యక్షుడు పోతురాజు కిషన్, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు పిట్ల మల్లేష్, దుబ్బాక నియోజకవర్గ మన్‌కీ బాత్ కన్వీనర్ ముత్యాల శ్రీనివాస్, ఉపసర్పంచ్ తాటి సాయి, గ్రామ బీజేపీ బూత్ అధ్యక్షులు తైల కుమార్, మంగలి నరేష్, కోనాయిపల్లి మాజీ సర్పంచ్ సురేందర్‌రెడ్డి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిట్టంపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ నూతన కమిటీ ఎన్నిక:



**చిట్యాల,అక్టోబర్ 06:** నల్గొండ జిల్లా చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నూతన కమిటీని పార్టీ కార్యకర్తల సమక్షంలో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా మేడి విష్ణువర్ధన్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా జక్కల రాజు, నారగోని లింగస్వామి, అందె శేఖర్లను నియమించారు. ప్రధాన కార్యదర్శిగా మెట్టు వెంకటేష్ ను ఎన్నుకు న్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో పార్టీని మరింత బలోపే తం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు గ్రామంలోని స్థానిక సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తా మని పేర్కొన్నారు. నూతన కమిటీ ఎన్నిక పట్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

# గడ్డి మైసమ్మ వద్ద ప్రత్యేక పూజలు సర్పంచ్.



**తుర్కపల్లి ,అక్టోబర్ 6**
తుర్కపల్లి మండలం మాదాపురం గ్రామంలో బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా గ్రామ సర్పంచ్ సీత రాజు గడ్డి మైసమ్మ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు .సత్య సాయి బాబా సేవ సమితి సభ్యులు గడ్డి మైసమ్మ దేవాలయం ఉత్సవాల కోసం పనులను చేపట్టారు .ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంగ్యా నాయక్, భూసాని వెంకటేష్ ,మంగలి వెంకటేష్, పనిగట్ల లక్ష్మణ్ గౌడ్, మహాదేవుని భాను ప్రకాష్, ఎర్రవెల్లి గాలయ్య, పంచాయతీ కార్యదర్శి మల్లేశం, లంకల రంజిత్, సత్య సాయిబాబా సేవా సమితి అధ్యక్షుడు చింత లక్ష్మయ్య ,గ్రామస్తులు, గ్రామపంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు

బుధవారం,
అక్టోబర్ 07, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# ఒకే బలం.. ఒకే కుటుంబం








**మల్కాజిగిరి కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో అక్టోబర్ 6 (పీపుల్స్ న్యూస్)**
మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మల్కాజిగిరి జోన్ పోలీస్ సిబ్బందికి కమిషనర్ బి. సుమతి, ఐపీఎస్ ఆధ్వర్యంలో బడా ఖానా నిర్వహించారు. ప్రజా సేవలో సిబ్బంది చూపుతున్న అంకితభావం, నిబద్ధత, నిరంతర కృషిని గుర్తిస్తూ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.విధి నిర్వహణకు అతీతంగా సిబ్బంది ఒకచోట కలుసుకోవడంతో పరస్పర గౌరవం, ఆత్మీయత, ఐక్యత మరింత బలోపేతమయ్యాయి. ఒకే బృందం.. ఒకే స్ఫూర్తి.. ఒకే లక్ష్యం అనే భావనతో కార్యక్రమం సాగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం ధరలు పెంచితే తాగడం తక్కువ కాదు.. ఆదాయం పెరుగుతోంది:



**హైదరాబాద్, అక్టోబర్ 06:**
మద్యం ధరలు పెంచితే తాగడం తక్కువ కాదని.. ఆదాయం పెరుగుతుందని తెలంగాణ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆయన విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. కేసీఆర్ హయాంలో మద్యం విక్రయాల ద్వారా రూ.10 వేల నుంచి రూ.36 వేల కోట్ల ఆదాయం వచ్చిందని తెలిపారు.ఆ పదేళ్లలో మద్యం విక్రయాల ద్వారా 265 శాతం ఆదాయం పెరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం మద్యం విక్రయాల ద్వారా రూ.40 వేల కోట్లు ఆదాయం వస్తుందని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.4 వేల కోట్ల ఆదాయం మాత్రమే పెరిగిందని గణాంకాలతో సహా ఆయన వివరించారు.ఇక క్యూర్ అర్బన్ పరిధిలో 40 ఎక్స్‌ట్రా బార్లులు వచ్చాయని చెప్పారు. అయితే బార్ షాపుల వాళ్లకు కూడా కాంపిటీషన్ ఉంటుందన్నారు. మిగతా రాష్ట్రాల్లో వలే తెలంగాణలో కూడా ఈ కాంపిటేషన్ ఉందని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు.

# భారత్--వెస్టిండీస్ టీ20 మ్యాచ్‌కు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు







**మల్కాజిగిరి కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో అక్టోబర్ 6 (పీపుల్స్ న్యూస్)**
ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఈ నెల 14న జరగనున్న భారత్--వెస్టిండీస్ టీ20 మ్యాచ్‌కు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి, ఐపీఎస్ అధికారులను ఆదేశించారు.మ్యాచ్ నేపథ్యంలో వివిధ శాఖల అధికారులు, సంబంధిత విభాగాల ప్రతినిధులతో సీపీ సమన్వయ సమావేశం నిర్వహించారు. మ్యాచ్‌కు తరలివచ్చే భారీ సంఖ్యలో ప్రేక్షకులను దృష్టిలో ఉంచుకుని భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, అగ్నిమాపక భద్రత, ప్రేక్షకుల రద్దీ నియంత్రణ, అత్యవసర పరిస్థితుల్లో చేపట్టాల్సిన చర్యలు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. హెచ్‌సీఏ, లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీస్, ఫైర్ సర్వీసెస్, జీహెచ్‌ఎంసీ, విద్యుత్ శాఖలతో పాటు ఇతర సంబంధిత శాఖల అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. మ్యాచ్ సందర్భంగా వివిధ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసేలా బాధ్యతలను స్పష్టంగా నిర్దేశించుకోవాలని సూచించారు.స్టేడియం పరిసరాల్లో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని, ప్రేక్షకుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నిర్వహణ చేపట్టాలని అధికారులకు సూచించారు. అదే విధంగా అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు తక్షణ స్పందనకు అవసరమైన ఏర్పాట్లను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ప్రేక్షకుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, మ్యాచ్‌ను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సీపీ బి. సుమతి సూచించారు.

## గోషామహల్‌లో ముస్లిం ఓట్ల తొలగింపునకు కుట్ర



**హైదరాబాద్ :**గోషామహల్ నియోజకవర్గంలో ముస్లిం ఓటర్ల పేర్లను ఓటర్ల జాబితా నుంచి ఉద్దేశపూర్వకంగా తొలగించేందుకు కుట్ర జరుగుతోందని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ తీవ్ర ఆరోపణలు చేశారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియలో భాగంగా బల్క్ దరఖాస్తుల ద్వారా ఈ ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు.హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, గోషామహల్‌లోని బూత్ నంబర్ 28, 30, 127లో ముస్లిం ఓటర్ల పేర్లను తొలగించేందుకు ముందుగానే ప్రింట్ చేసిన ఫారం-7 దరఖాస్తులను సమర్పిస్తున్నారని ఆరోపించారు. ఈ ఓటర్లందరి పేర్లు కనీసం 2002 నుంచి జాబితాలో ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. ఒకే వ్యక్తి 122 దరఖాస్తులు ఎలా సమర్పిస్తారని ఆయన ప్రశ్నించారు. ఈ కుట్ర వెనుక బీజేపీ నాయకులు ఉన్నారని ఒవైసీ ఆరోపించారు.బల్క్‌గా, తప్పుడు ఫారం-7 దరఖాస్తులు దాఖలు చేస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలని ఒవైసీ డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘం స్వతంత్రంగా పనిచేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే, ప్రధాన ఎన్నికల కమిషనర్ నియామక ప్రక్రియను పాత పద్ధతిలోనే జరపాలని ఆయన డిమాండ్ చేశారు.

# జీహెచ్‌ఎంసీ కమిషనర్‌కు హైకోర్టు నోటీసులు.




**హైదరాబాద్ :**గాంధీ జయంతి నాడు మాంసం దుకాణాల మూసివేతపై వివాదం ఫిబ్రవరిలో కోర్టు ఇచ్చిన ఆదేశాలను ఉల్లంఘించారని పిటిషనర్ ఆరోపణ కమిషనర్‌పై చర్యలు తీసుకుని, రూ.50,000 జరిమానా విధించాలని అభ్యర్థన గాంధీ జయంతి సందర్భంగా నగరంలో మాంసం దుకాణాలను మూసివేయాలని ఆదేశాలు జారీ చేసినందుకు జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌కు తెలంగాణ హైకోర్టు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసింది. ఫిబ్రవరిలో కోర్టు ఇచ్చిన ఆదేశాలకు విరుద్ధంగా ప్రవర్తించారంటూ దాఖలైన పిటిషన్‌పై నిన్న విచారణ జరిపిన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ శ్రవణ్ కుమార్ ఈ మేరకు ఉత్తర్వులు ఇచ్చారు.తార్నాకకు చెందిన న్యాయ విద్యార్థి వద్ల శ్రీకాంత్ ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. గతంలో ఇలాంటి ఉత్తర్వులపై శ్రీకాంత్ కోర్టును ఆశ్రయించగా, ఈ ఏడాది ఫిబ్రవరిలో హైకోర్టు కీలక ఆదేశాలిచ్చింది. స్లాటర్‌హౌస్‌లు, మాంసం దుకాణాల మూసివేతకు సంబంధించిన ఏ ఉత్తర్వులైనా జీహెచ్‌ఎంసీ చట్టం-1955 నిబంధనలకు అనుగుణంగానే ఉండాలని స్పష్టం చేసిందని పిటిషనర్ తరఫు న్యాయవాది విజయ్ గోపాల్ కోర్టుకు వివరించారు.అయితే, ఆ ఉత్తర్వులను పట్టించుకోకుండా అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా స్లాటర్‌హౌస్‌లు, రిటైల్ మాంసం, బీఫ్ దుకాణాలను మూసివేయాలని సెప్టెంబర్ 30న జీహెచ్‌ఎంసీ పత్రికా ప్రకటన విడుదల చేసిందని ఆయన వాదించారు. జీహెచ్‌ఎంసీ చట్టం ప్రకారం రూపొందించిన నిబంధనలను గెజిట్‌లో ప్రచురించకుండా ఈ నిర్ణయం తీసుకోవడం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. మాంసం దుకాణాల మూసివేత వ్యాపారుల ప్రాథమిక హక్కులను (ఆర్టికల్ 19(1)(గ్ర)) ఉల్లంఘిస్తుందని తెలిపారు.కోర్టు ఆదేశాలను ఉద్దేశపూర్వకంగా ధిక్కరించిన కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలని, ఆయనకు రూ.50,000 జరిమానా విధించాలని పిటిషన్‌లో కోరారు. వాదనలు విన్న న్యాయస్థానం, కమిషనర్‌కు నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను వచ్చేనెల 2వ తేదీకి వాయిదా వేసింది.

## క్యూర్ ప్రాంతంలో ప్రకటనలకు ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలు

**హైదరాబాద్, అక్టోబర్ 6:** ప్రాంతంలో తాత్కాలిక, హైపర్‌లోకల్ ప్రకటనలకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. ప్రతి వార్డుకు ఒక అడ్వర్టయిజ్‌మెంట్ నోడల్ ఆఫీసర్‌ను నియమించనున్నారు. తాత్కాలిక ప్రకటనలకు గరిష్ఠంగా 3 రోజులు మాత్రమే అనుమతి ఇవ్వనున్నారు. అలాగే హైపర్‌లోకల్ ప్రకటనలకు గరిష్ఠంగా 7 రోజులపాటు అనుమతి ఉండనుంది. అనుమతి లేకుండా ఏర్పాటు చేసే యాడ్స్‌ను వెంటనే తొలగించడంతో పాటు జరిమానా విధించనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.పబ్లిక్ ప్రాపర్టీ, చెట్లు, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లపై ప్రకటనలు ఏర్పాటు చేయడాన్ని ప్రభుత్వం నిషేధించింది. అదేవిధంగా ట్రాఫిక్, పాదచారుల మార్గాలు, సిగ్నల్స్, జజుఎలకు ఆటంకం కలిగించేలా యాడ్స్ పెట్టరాదని ఆదేశించింది. కొత్త మార్గదర్శకాల అమలు బాధ్యతలను జీహెచ్‌ఎంసీ, సీఎమ్‌సీ, ఎమ్‌ఎమ్‌సీ కమిషనర్లకు తెలంగాణ ప్రభుత్వం అప్పగించింది.

## మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం యువత ముందుకు రావాలి: గవర్నర్




**మెదక్ జిల్లా, అక్టోబరు 6:**
మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం యువత ముందుకు రావాలని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాపిలుపునిచ్చారు. మెదక్ జిల్లా రామాయంపేటలో గవర్నర్ శుక్లా (మంగళవారం) పర్యటించారు. మెదక్ - సిద్దిపేట నేషనల్ హైవే 765 ఊ+ వెంట జీడిమామిడి మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు పాల్గొన్నారు. 45 కిలోమీటర్ల మేర జీడి మొక్కలు చీనా× నాటనుంది.నేషనల్ హైవే 765పై రామాయంపేట నుంచి సిద్దిపేట వరకు జీడీ మొక్కలు నాటే కార్యక్రమాన్ని గవర్నర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వం అనుకుంటే ఏదైనా సాధించి తీరుతుందని తెలిపారు. గతంలో గ్రామాల్లో తుపాకుల గర్జనలు ఉండేవని చెప్పుకొచ్చారు. అలాంటి మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల నుంచి ప్రజలకు విముక్తి కల్పించామని వెల్లడించారు. దేశ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని సూచించారు. అందరం కలిసికట్టుగా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని గవర్నర్ పేర్కొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి కుటుంబంపై ఆరోపణలు



**హైదరాబాద్ :**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబంపై ఆరోపణలు చేస్తూ వివాదాస్పద బ్యానర్లు ఏర్పాటు చేసిన కేసులో భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నేత, ఆ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్‌ను గోపాలపురం పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. సికింద్రాబాద్‌లోని మెడికవర్ ఆసుపత్రి వద్ద అభ్యంతరకర రీతిలో బ్యానర్లు ప్రదర్శించారన్న అభియోగంపై ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు.ఈ ఘటనకు సంబంధించిన వివరాల ప్రకారం, మెడికవర్ ఆసుపత్రికి సంబంధించి రూ. 13,200 కోట్ల మేర ఆర్థిక లావాదేవీలు జరిగాయని ఆరోపిస్తూ క్రిశాంక్ తన అనుచరులతో కలిసి ఆసుపత్రి వెలుపల బ్యానర్లు ఏర్పాటు చేసినట్లు పోలీసులు గుర్తించారు. ముఖ్యమంత్రి చిత్రపటాన్ని ఉపయోగిస్తూ, ఆయనకు అభినందనలు తెలుపుతున్నట్లుగా వ్యంగ్యంగా వీటిని రూపొందించారు. దీనిపై కాంగ్రెస్ నాయకుడు మెట్టు సాయి కుమార్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్), సైబర్ క్రైమ్ విభాగాలకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు అక్టోబర్ 5న హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో క్రిశాంక్, 'వీ= మీడియా తెలంగాణ" ప్రతినిధులపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని సెక్షన్లు 353(2), 352 కింద కేసులు నమోదయ్యాయి.క్రిశాంక్ ఈ వ్యవహారంపై స్పందిస్తూ, వివాదాస్పద లావాదేవీల ద్వారా నల్లధనాన్ని తెల్లధనంగా మార్చుకున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి కుటుంబానికి చెందిన వ్యాపార ఆస్తులు, ఆర్థిక లావాదేవీలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)తో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదే కేసులో గతంలో బీఆర్ఎస్ నాయకులు సాయికిరణ్, వినీత్‌లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు.క్రిశాంక్ అరెస్టును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి అవినీతిని ప్రశ్నించినందుకే కక్షపూరితంగా క్రిశాంక్‌ను లక్ష్యంగా చేసుకున్నారని ఆయన ఆరోపించారు. ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయిస్తోందని, ప్రభుత్వ వైఫల్యాలను నిరంతరం ఎండగడుతూనే ఉంటామని ఆయన సోషల్ మీడియా వేదికగా స్పష్టం చేశారు.మరోవైపు బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని ప్రభుత్వం, కాంగ్రెస్ నేతలు కొట్టిపారేశారు. ముఖ్యమంత్రి కుటుంబానికి మెడికవర్ ఆసుపత్రితో ఎటువంటి వ్యాపార సంబంధాలు లేవని తెలంగాణ ప్రభుత్వం స్పష్టతనిచ్చింది. తాజా అరెస్టు పరిణామాలతో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య రాజకీయ విమర్శలు, ప్రతివిమర్శలు మరింత ముదిరాయి.

# సంపాదకీయం



## నకిలీ మందుల కట్టడి ఎక్కడ?

కరోనా మహమ్మారి వ్యాపించిన సమయంలో 202122 లో కొవిషీల్డ్ వ్యాక్సిన్ దుష్ప్రభావంతో దాదాపు ఎనిమిది మంది పిల్లలు ప్రాణాలు కోల్పోయిన భయంకర సంఘటన తెలిసిందే. దీనిపై ఆ కుటుంబాలు న్యాయపోరాటం సాగించాయి. అలాగే ఆస్ట్రాజెనెకా తయారు చేసిన ఈ వ్యాక్సిన్‌ను మార్కెట్‌నుంచి తొలగించవలసి వచ్చింది. సరైన పరీక్షలు లేకుండానే ఈ వ్యాక్సిన్‌ను మార్కెట్ లోకి తీసుకు వచ్చారన్న ఆరోపణలు వచ్చాయి. ఔషధాల నాణ్యతపై సమగ్ర పరిశీలన, పర్యవేక్షణ లేకపోవడంతో ఇలాంటి దుర్ఘటనలు జరుగుతుంటాయి. దేశంలో ప్రస్తుతం నకిలీ, నాసిరకం, కల్తీ లేదా కాలం చెల్లిన మందులకు సంబంధించిన సమస్యలు విపరీతంగా ఉంటున్నాయి. ఫార్మసీ ఆఫ్ ది వరల్డ్ (ప్రపంచ ఔషధ కేంద్రం)గా ఎదగాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యం పెట్టుకున్నప్పటికీ దానికి తగిన స్థాయిలో కఠినమైన పర్యవేక్షణ, నాణ్యత నియంత్రణ, వ్యవస్థలు అమలు కావడం లేదు.ఇవి 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమంపై ఉన్న నిబ్బరాన్ని దెబ్బతీస్తున్నాయి. మందుల నాణ్యత వల్లనే రోగుల జీవితాలు ఊపిరిపోసుకుంటాయి. నకిలీ మందులతో ప్రాణాలు పోతాయి. ఇటీవల కలుషితమైన దగ్గు మందుల (కఫ్ సిరప్స్) కారణంగా దేశం లోనే కాకుండా ప్రపంచం లోని ఇతర ప్రాంతాల్లో కూడా మరణాలు సంభవించడం ఎంతో ఆందోళన కలిగించింది. ఈ నేపథ్యంలో బెంగళూరు లోని నకిలీ మందుల రాకెట్ బయటపడడం సంచలనం కలిగించింది. కర్ణాటకలో దాదాపు 90కి పైగా ఆస్పత్రులు, క్లినిక్‌లు, మెడికల్ షాపులకు నకిలీ ప్రాణరక్షణ మందులు సరఫరా చేసిన రాకెట్ బయటపడింది. బెంగళూరు లోని ఒక ఫార్మసీతో కుమ్మక్కై ఇదంతా సాగించినట్లు అధికారులు గుర్తించగలిగారు. ఈ నకిలీ మందుల్లో పెద్ద మొత్తం హిమాచల్‌ప్రదేశ్, తెలంగాణ లోని కొన్ని ప్రాంతాల నుంచి సరఫరా అయినట్టు వెల్లడైంది. ఈ రాకెట్ నడుపుతున్న వారిలో ఇప్పటివరకు ఐదుగురిని అరెస్టు చేశారు. అసలు సూత్రధారి అజర్‌బైజాన్‌లో తలదాచుకున్నట్టు తెలుస్తోంది. ఆగస్టు 18న బెంగళూరు శివారు బిడది సమీపంలో ఒక ఫామ్ హౌస్‌పై పోలీసులు, ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు దాడి చేసి రూ. 4.91 కోట్ల విలువైన కాలం చెల్లిన మందులను పట్టుకున్నారు. ఈ నకిలీ మందులను ప్రపంచ వ్యాప్తంగా పేరున్న ప్రముఖ ఫార్మా కంపెనీల పేర్లతో కొత్త ప్యాకెట్లలో తిరిగి ప్యాక్ చేసి విక్రయిస్తున్నారని బయటపడింది. ఈ రాకెట్ కర్ణాటక రాష్ట్రంలోనే కాకుండా దేశ వ్యాప్తంగా ఎంతవరకు విస్తరించిందో తెలియాల్సి ఉంది.ఈ స్కామ్‌లో ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే ఈ నకిలీ మందుల్లో అత్యధిక భాగం 'సెఫియాపిజెంట్ 2.5 ఇంజెక్షన్' ఉండడం, దీనిని క్యాన్సర్‌కు సంబంధించిన అత్యవసర చికిత్సలో కీలకమైన మందుగా ప్రచారం చేయడం గమనార్హం. మొత్తం ఈ ఇంజెక్షన్ వైల్స్ 5640 వరకు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ. 3.38 కోట్లు. మొత్తం రూ. 4.91 కోట్ల విలువైన నకిలీ మందుల స్వాధీన వ్యవహారంలో ఇదే ప్రధాన భాగం. ఈ వయల్స్ నకిలీ, ధ్రువీకరణ లేని తయారీ సంస్థలకు సంబంధించినవిగా, అలాగే వాటిపై నకిలీ లేబుళ్లు ఉండడం, గడువు ముగిసిపోయిన పదార్థాలను ఉపయోగించడం వంటి అక్రమాలు గుర్తించబడ్డాయి. దీంతో ఆరోగ్య అధికారులు ఈ మందుల బ్యాచ్ నంబర్లను అధికారిక పోర్టల్లో బ్లాక్ చేశారు. తద్వారా వాటి వినియోగాన్ని అడ్డుకోగలిగారు. దీనిపై కర్ణాటక ఆరోగ్యమంత్రి యుటి ఖాదర్ కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ లోని సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్‌కు లేఖ రాశారు.ఈ రాకెట్‌కు సంబంధించిన కచ్చితమైన స్వరూపం, పరిధి, ఏయే ప్రాంతాలకు విస్తరించిందో గుర్తించడానికి కర్ణాటకలో కొనసాగుతున్న సిట్ దర్యాప్తునకు సహాయపడేందుకు కేంద్ర స్థాయి డ్రగ్ పర్యవేక్షణ అధికారులను పంపించాలని కోరారు. ఈ రాకెట్‌లో అంతర్రాష్ట్ర సంబంధాలు ఉన్నాయా? అన్న కోణం లోనూ దర్యాప్తు సాగుతోంది. ఔషధాల సరఫరా వ్యవస్థ మొత్తాన్ని సమగ్రంగా పరిశీలిస్తున్నారు. ప్రైవేట్ ఆస్పత్రులు ఈ మందులను కొనుగోలు చేసి, వినియోగించిన తీరుపైనా దృష్టి సారించారు. అక్రమ మార్గాల ద్వారా మందులు ప్రైవేట్ ఆస్పత్రులకు ఎలా చేరాయి? ఈ వ్యవహారంలో ప్రైవేట్ ఆస్పత్రుల నెట్‌వర్క్ లోని కొందరి ప్రమేయం ఏమైనా ఉందా? అనే అంశాలపై కూడా అధికారులు విచారణ జరుపుతున్నారు.స్కామ్‌స్టర్లు ఎలాంటి భయం లేకుండా ఇంతకాలం కార్యకలాపాలు సాగించడం, మార్కెట్లో ఉన్న ఔషధాల నాణ్యతపై జరుగుతున్న తనిఖీలు ఎంతవరకు విశ్వసనీయంగా ఉన్నాయనే ప్రశ్నలు ఎదురవుతున్నాయి. ఈ ఆందోళన కేవలం ప్రపంచంలో మూడవ స్థానంలో ఉన్న భారత దేశపు రూ. 4.72 లక్షల కోట్ల విలువైన ఔషధ పరిశ్రమపై అపవాదులు రావడం, అలాగే 2.74 లక్షల కోట్ల విలువైన ఔషధాల ఎగుమతులకు ముప్పు ఏర్పడడం వరకే పరిమితం కాదు. దీనికంటే ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, దేశం లోని ఆరోగ్య సంరక్షణ వ్యవస్థపై ప్రజలకు ఉన్న నమ్మకం దెబ్బతినే పరిస్థితి ఏర్పడడం. ఇలాంటి మోసాలను, అక్రమ కార్యకలాపాలను బయటపెట్టి అరికట్టే బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే. నేరాలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించడంతోపాటు, భవిష్యత్తులో ఇలాంటి దందాలకు పాల్పడకుండా పటిష్టమైన నిరోధక చర్యలు తీసుకోక తప్పదు. అలా చేసినప్పుడే ప్రజల ఆరోగ్య వ్యవస్థపై కోల్పోతున్న నమ్మకాన్ని కాపాడటమే కాకుండా తిరిగి నెలకొల్పడం సాధ్యమవుతుంది. ఎందుకంటే ఆరోగ్య సంరక్షణ రంగం ప్రజలకు అత్యంత కీలకమైన రంగాల్లో ఒకటి.

## ఎన్నికల కమిషన్‌కు విశ్వసనీయత ఉందా?




గత 10 నెలల్లో 14 సార్లు, ఎన్నికల ప్రక్రియ అమలు విషయంలో, ఇసిఐఎన్ సాఫ్ట్‌వేర్‌లో మార్పులతోసహా, ఇద్దరు ఎన్నికల కమిషనర్లు ప్రధాన ఎన్నికల కమిషనర్‌తో విభేదించారని 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' దర్యాప్తు వెలుగులోకి తెచ్చినప్పటికీ, అధికార బిజెపి దీనిని 'ఏకగ్రీవ నిర్ణయాలకు దారితీసే సంస్థాగత చర్చలలో ఒక సాధారణ భాగం' అని పేర్కొంటూ దాని తీవ్రతను తక్కువ చేసి చూపే ప్రయత్నం చేసింది. ఈ విషయమై ప్రతిపక్షాల ఆందోళనను రాజ్యాంగ సంస్థలపై దాడిగా అభివర్ణించి ప్రయత్నం చేస్తున్నారు. పైగా, ప్రత్యక్ష ఎన్నికల్లో గెలవలేనివారు, వరుసగా ఓటమికి గురవుతున్న వారు ఎన్నికల వ్యవస్థనే ప్రశ్నిస్తున్నారని అంటూ విమర్శలు చేస్తున్నారు. రాజ్యాంగంపై దాడిగా చిత్రీకరిస్తున్నారు.ఈ విషయమై పార్లమెంట్‌లోగాని, మీడియా సమావేశంలో గాని, మరే బహిరంగ వేదికలపై గాని చర్చించే సాహసం చేయలేని నేతలు అధికార పార్టీ నాయకులతో మీడియా సమావేశాలలో ప్రతిపక్షాలపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. ఒకే రోజు బిజెపి ముఖ్యమంత్రులు, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు, పలువురు కేంద్ర మంత్రులు దేశవ్యాప్తంగా ఈ విషయంలో ప్రతిపక్షాలను విమర్శిస్తూ ఒకే విధమైన ప్రకటనలు చేయడం గమనిస్తే అధికార పక్షం ఓ విధమైన ఆత్మరక్షణలో పడినట్లు స్పష్టం అవుతుంది. సిఇసి జ్ఞానేశ్ కుమార్‌పై దేశవ్యాప్తంగా వెల్లువెత్తుతున్న నిరసనలు, ఆందోళనల అణచివేతకు ప్రభుత్వం పాల్పడుతున్న నిరంకుశ వైఖరులను గమనిస్తుంటే కేంద్ర ప్రభుత్వం అసహనంగా వ్యవహరిస్తున్నట్లు వెల్లడి అవుతుంది.

# నేతల అబద్ధాల్ని బట్టబయలు చేస్తున్న 'గ్రోక్'!

దేశాన్ని చూస్తుంటే భయమేస్తోంది' అని అన్నారు నోబెల్ గ్రహీత అమర్త్యసేన్! దేశంలో కలిసి మెలసి జీవిస్తున్న హిందూ ముస్లింల మధ్య చీలికలు కొన్ని రాజకీయ పార్టీలు ప్రయత్నిస్తున్నా"యని అమర్త్యసేన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమయంలోనే ప్రశ్నించే గొంతులు అవసరమని, అయితే ప్రశ్నించే వారిని కేంద్ర ప్రభుత్వం జైల్లో వేస్తోంది. అనేక రకాల హింసలకు గురి చేస్తోంది. లేదా సనాతన ధర్మ పరిరక్షణ పేరుతో చంపేస్తూ ఉందని ఆయన అన్నారు. న హిందు బురాహై న ముసల్మాన్ బురాహ ఓ దోనోంకా ఆపస్ మె లడారహా హై, ఓ సైతాన్ బురాహై (హిందువులు చెడ్డవారు కాదు, ముస్లింలూ చెడ్డవారు కాదు చెడ్డవారెవరంటే ఆ ఇద్దరికీ కొట్లాటలు పెట్టే సైతానులు చెడ్డవారు) జిస్ దిన్ గీతా ఔర్ ఖురాన్ కొ జాన్ జావొగే ఉస్ దిన్ దంగా కర్‌వానే వాలోంకో పహచాన్ జావొగే (భగవద్గీత, ఖురాన్‌లలో ఏ ముందో తెలుసుకున్న రోజు, ఈ అల్లర్లూ, దొమ్మీలు జరిపించే వారెవరో తెలుసుకుంటావు) ఇలా కవులు సమాజాన్ని హెచ్చరిస్తూనే ఉన్నారు. జాగృతం చేస్తూనే ఉన్నారు. సమాజం వాటిని స్వీకరించే స్థితిలో ఉండాలి కదా? ఒక కవిత బుల్లెట్‌ను ఆపలేదు. ఒక నవల బాంబును నిర్వీర్యం చేయలేదు. అయినా కూడా కవులూ, రచయితలు బలహీనులు కాదు. వారు గొంతెత్తి నిజాన్ని పాడతారు. అబద్ధాలకోరు ఎవరన్నది ఎలుగెత్తి ప్రపంచానికి చాటుతారు. ఉదాహరణకు పర్షియన్ కవి షేక్ సాదిషిరాజి ఏమన్నాడో చూడండి. సులభమైన మాటల్లో ప్రపంచ పరిస్థితిని చెప్పగలిగాడు.ఒక కవిత బుల్లెట్‌ను ఆపలేదు. ఒక నవల బాంబును నిర్వీర్యం చేయలేదు. అయినా కూడా కవులూ, రచయితలు బలహీనులు కాదు. వారు గొంతెత్తి నిజాన్ని పాడతారు. అబద్ధాలకోరు ఎవరన్నది ఎలుగెత్తి ప్రపంచానికి చాటుతారు. ఉదాహరణకు పర్షియన్ కవి షేక్ సాదిషిరాజి ఏమన్నాడో చూడండి. సులభమైన మాటల్లో ప్రపంచ పరిస్థితిని చెప్పగలిగాడు."ఎంతో మంది మానవుల్ని చూశారు. వారికి, ఒంటిని కప్పుకోవడానికి సరిపోయిన గుడ్డలే లేవు. మరోవైపు రోడ్ల మీద అందంగా తిరుగాడే రంగు రంగుల ఖరీదైన గుడ్డల్నీ చూశాను. అందులో మరి మనుషులే లేరు!" అని! అలాగే, అలెగ్జాండ్రియా మహిళా తత్వవేత్త, ఖగోళ శాస్త్రవేత్త హైపాటియా అలెగ్జాండ్రియా (350 415 సిఇ) చెప్పిన విషయం గూర్చి ఆలోచించడానికి ఈ 21వ శతాబ్దంలో కూడా కొందరు భయపడుతున్నారు. ఆమె మాటల్లో ఎంత వాస్తవం ఉందో ఒక సారి ఆలోచించి చూడండి"సరదా కథల్ని సరదా కథల్లాగ ఉండనివ్వండి విశ్వాసాలను విశ్వాసాలనే చెప్పండి అద్భుతాలను కవితా కల్పనలని చెప్పండి అంతేగాని, అంధ విశ్వాసాల్ని వాస్తవాలుగా, నిజాలుగా చెప్పడమంత నికృష్ట చేష్ట మరొకటి ఉండదు" కవులు, కళాకారులు, మేధావులు, జర్నలిస్టులు వరుసగా హత్యలకు గురైనందుకు నిరసనగా ఈ దేశంలో పదేళ్ల క్రితం 'అవార్డు వాపసీ' అనే ఒక కార్యక్రమం జరిగింది. అప్పుడు కూడా ఇదే ప్రభుత్వం అధికారంలో ఉంది. సత్యం కోసం సంఘర్షిస్తున్న ఇలాంటి వారి వెనక ఇప్పుడు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) కూడా నిలబడింది. జిఆర్ఒకె గ్రోక్ రంగ ప్రవేశం చేసింది.జిఆర్ఒకె అనే ఇంగ్లీషు పదానికి అర్థం ఎవరైనా, ఏదైనా అంశాన్ని లోతుగా అవగతం చేసుకోవడం అని! ఈ పదాన్ని మొదట రాబర్ట్ ఎ హెన్లీన్ అనే రచయిత, 'అపరిచితుడు ఒక అపరిచిత దేశంలో (స్ట్రేంజర్ ఇన్ ఎ స్ట్రేజ్ లాండ్) అనే తన సైన్స్ ఫిక్షన్ నవలలో వాడాడు. ఆ పదాన్నే తీసుకుని ఎలెన్ మస్క్ తన ఎక్స్ ఎఐ (ఎక్స్ ఎఐ) టూల్‌కు 'గ్రోక్' అని పేరు




పెట్టుకున్నాడు. మన దేశంలో అబద్ధాలు ప్రచారం చేస్తూ, మత విద్వేషాలు రెచ్చగొడుతూ అధికారంలో కొనసాగుతున్న ఆర్ఎస్ఎస్‌బిజెపిల బండారాన్ని ఇప్పుడు ఆ గ్రోక్ బయటపెడుతోంది. గత పదకొండేళ్లలో ఎంతో మంది మేధావులు, రచయితులు, కవులూ, కళాకారులూ, రైతులు, మహిళలు, బాధ్యత గల పౌరులందరూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉన్నారు. ప్రభుత్వం అణచివేస్తూనే ఉంది. కొందరిని జైల్లో వేయించింది. మరి కొందరిని హత్యలు చేయించింది. ఇప్పుడు వీరందరి పక్షాన ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ చాట్‌బాట్ రంగంలోకి దిగింది. బిజెపి పార్టీ, వారి పెద్ద పెద్ద నాయకుల అబద్ధాల్ని వికృత చేష్టల్ని గ్రోక్ బయటికి తీస్తోంది.శిక్షిద్దామంటే, ఇది మనిషి కాదు. ఏం చేయడం అని ప్రభుత్వ పెద్దలంతా తలలు పట్టుకున్నారు. నిజాలన్నీ ప్రజలకు తెలుస్తూ ఉంటే, ఇక తమ మాట చెల్లుబాటయేది ఎట్లా? అని బెంగ పెట్టుకుంటున్నారు. దీన్ని విదేశీయుల కుట్ర అని అన్నా అనగలరు. నాలుగు వేల ఐటి ఉద్యోగులతో ఐటి సెల్ రూపొందించి, రోజుకు లక్షల కొద్దీ తప్పుడు వార్తల్ని, తప్పుడు వీడియోల్ని ప్రపంచానికి అందిస్తున్న తెలివి గల ధనిక పార్టీ కదా? దేశంలోని ప్రధాన మీడియానంతా కొనేసి, వాస్తవాల్ని బయటికి రాకుండా ఎంత కట్టడి చేసినా ఇదేమిటి ఇలా జరిగింది? అని కుమిలిపోతున్నారు! ఇప్పుడు గ్రోక్ వారికి ఒక ఛాలెంజ్‌గా మారింది. ప్రతి విషయాన్ని వక్రీకరించి, అబద్ధపు కథనాలతో దేశ ప్రజల్ని ముఖ్యంగా యువతను తప్పుదారిన నడిపించే కార్యక్రమానికి అడ్డుకట్ట పడింది. గాంధీ, నెహ్రూ కుటుంబాలపై అల్లిన తప్పుడు కథనాలన్నీ పటాపంచలయ్యాయి. సావర్కర్, గోల్వాల్కర్‌ల నిజ స్వరూపం యువతకు చూపిస్తోంది. దేశస్వాతంత్ర్య పోరాటంలో ఏ మాత్రం పాల్గొనని ఆర్ఎస్ఎస్ బిజెపిలు చెప్పే కల్పిత కథలు, కుహనా దేశభక్తీ జనం తెలుసుకోగలుగుతున్నారు. ఇన్నేళ్లుగా కొందరు కవులూ, రచయితలూ, వక్తలు, చరిత్రకారులు, స్వంత జర్నలిస్టులు మర్యాదగా, మెత్తగా చెపుతూ ఉంటే జనాల మెదడుకు ఎక్కడం లేదు. ఇప్పుడీ గ్రోక్ ఏం చేస్తుందీ అంటే తిడితే తిడుతుంది. అరిస్తే అరుస్తుంది. దెబ్బకు దెబ్బ అన్నట్లు సమాచారమందిస్తోంది. నిజాల్ని కుప్పబోస్తోంది. ఆవులిస్తే ప్రేవులు లెక్కబెట్టే రకం కాదిది. ఆవులించకున్నా, ఆపరేషన్ చేసి రుగ్మతల్ని బయపెట్టే రకం!ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌తో డ్రైవర్ లేకుండానే నడిచే కార్ల గురించి మనకు తెలుసు. సర్జన్ లేకుండానే ఎఐ పరికరం ఆపరేషన్లు చేస్తుందని విన్నాం. కాళ్లు బలహీనమై, నడవలేని స్థితిలో ఉన్న ఒక వృద్ధుడికి కాళ్లు బాగు చేసిన ఎఐ అతణ్ణి నడిపిస్తోందన్న వార్త కూడా చదివాం. మనిషి కేంద్రంగా సాధిస్తున్న విజయాల ముందు వైజ్ఞానిక ప్రగతి ముందు మతం కేంద్రంగా నడిచే దురహంకారుల పాలన ఎంత కాలం సాగగలదూ? తమలోని కుట్రల్ని, కుతంత్రాల్ని రాల్చేసుకుని మనుషుల్ని ప్రేమించి, గౌరవించే 'మనుషులు"గా మారక తప్పదు! ఒక వేళ ఈ గ్రోక్‌ను బ్యాన్‌చేసి నోరు మూయించి అధికారంలో ఉన్నవారు మరిన్ని అరాచకాలకు దిగితే ఎలా? అని బెంబేలు పడాల్సిన పనే లేదు. అప్పుడు సత్యాన్ని సత్యంగా నిక్కచ్చిగా చెప్పే గ్రోక్ లాంటి వర్షన్లు రూపం మార్చుకుని, మరో పది వస్తాయి.అబద్ధపు మాటలు మాట్లాడే వాడెవడైనా సరే గ్రోక్ కమాండ్‌తో ఏ డ్రోనో వచ్చి, వాణ్ణి అమాంతం తీసుకుపోయి ఏ సముద్రంలోనో విసిరేయవచ్చు. లేదా ఏ పర్వతాల మీదో, కీకారణ్యంలోనో ఒంటరిగా బతకమని వదిలేసి రావొచ్చు. చెప్పలేం ఇలా గ్రోక్ అనే ఎఐ వచ్చి తమ మాడు పగలగొడుతుందని నేటి దేశ నాయకులేమైనా కలగన్నారా? లేదు కదా? మనదే తెలివి అని ఎవరైనా సరే అనుకోగూడదు. మన కన్నా తెలివిగల వాళ్లు ప్రపంచంలో చాలా మంది ఉన్నారన్నది గ్రహించుకుంటే మంచిది. ఇది గాకపోతే, మరోలా కూడా జరగొచ్చు. గ్రోక్ ద్వారా నిజాలేమిటో తెలుసుకుంటున్న జనం అబద్ధాలు చెపుతున్న వారి మీదికి తిరగబడొచ్చు. ప్రజా ఉద్యమాలే వచ్చి ప్రభుత్వాల్ని మార్చుకోవచ్చు ప్రపంచ దేశాల్లో ఎన్నో చోట్ల చూస్తూనే ఉన్నాం కదా? మొదటి నుండి చెప్తున్నట్లుగానే మనం జనాన్ని వివేకవంతులుగా చేస్తూ ఉండాలి. రచనలు, ఉపన్యాసాల ద్వారానే కావొచ్చు. లేదా ఇప్పుడు కొత్తగా వచ్చిన, వస్తున్న ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ పరికరాల ద్వారానే కావొచ్చు.'సమాదరణ అనేది భారతదేశపు ఆత్మ' అనేది ఇటీవలి కాలం నాటిది కాదు. శతాబ్దాల నుండి ఈ దేశపు ఆత్మ ఇదేనని శిలా శాసనాలు కూడా ఘోషిస్తున్నాయి. అశోక చక్రవర్తి 12వ శాసనంలో ఇలా ఉంది "ఒక పాషండ మతానికి చెందిన వారు తమ మతాన్ని తామే పొగడుకుంటూ ఉంటారు. పైగా ఇతర మతాల వారిని నిందిస్తుంటారు. ఇలా చేయడం వల్ల తమ మతానికే ఎక్కువ నష్టం కలుగుతుంది. ఇతర మతాలను, ధర్మాలను గౌరవించడం వల్ల తమ మతానికి కూడా గౌరవం పెరుగుతుంది. తమ మతం అభివృద్ధి చేసుకోవడానికి అవకాశముంటుంది. జనులందరి అభివృద్ధి ముఖ్యం! అది కూడా ధర్మ ( న్యాయ) బద్ధంగా జరగాలి! దానాలు, పూజలు అంత ముఖ్యం కాదు అని దేవానాం ప్రియా (అశోకుడు) భావిస్తున్నాడు" 12వ శిలా శాసనం. సాధారణ శకానికి ముందే అశోకుడు ఈ దేశపు ఆత్మ గురించి చెప్పాడు. ఆ తర్వాత కాలంలో వచ్చిన ఎందరో మహానుభావులు ఈ విషయాన్నే ఆధునీకరించి విస్తృత పరిచారు.మనుషులందరికీ సమాన స్థాయి నిస్తూ, విద్య, ఉద్యోగం, ఆరోగ్యంపై దృష్టి పెట్టని ప్రభుత్వాల్ని సమాజం సహించలేదు. మనుషుల మధ్య ద్వేషాన్ని పెంచే ప్రభుత్వాలు ఏం సాధించాలని అధికారంలో ఉండాలి? అవసరమా? అన్న ఆలోచన సగటు మనిషిలో వస్తే, ప్రతి ఒక్కడూ ఒక విప్లవకారుడవుతాడు. ఆధునికుడి శక్తి సామర్థ్యాల్ని మతాలూ, యోగులు, బాబాలు, స్వాములు, ముల్లాలు, ఫాదర్‌లు, పురోహితులు ఎవ్వరూ అదుపులో పెట్టలేరు. వారే ఆధునికుడి వైజ్ఞానిక కృషి ముందు మోకరిల్లి శరణువేడాల్సిన సమయం వచ్చింది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ భవిష్యత్తులో ఎలా రూపుదిద్దుకుంటుందో అవివేకులు ఊహించలేరు. వివేకవంతుడి ఊహను, ప్రణాళికను అందుకోనూ లేరు రాబోయే యుగం, వైజ్ఞానిక దృక్పథం గల పౌరులదీ, వైజ్ఞానికులదీ కాక తప్పదు.

# జలవనరులకు జలదరింపు!



తెలంగాణలో ఎనిమిదేళ్ల వ్యవధిలో 10,371 నీటి వనరులు కనుమరుగయ్యాయన్న గణాంకం రాష్ట్ర భవిష్యత్తుపై ఆందోళన కలిగిస్తోంది. 2017- 18లో రాష్ట్రంలో 64,056 నీటి వనరులు ఉండగా, 2025 నాటికి వాటి సంఖ్య 53,685కు తగ్గింది. అంటే కేవలం ఎనిమిదేళ్లలోనే సుమారు 16.19 శాతం నీటి వనరులు తగ్గిపోయాయి. ఒక రాష్ట్రానికి ఇంత పెద్ద సంఖ్యలో జలవనరులు కనుమరుగవడం సాధారణ పరిణామంగా తీసుకోలేం. ఇది తెలంగాణలో నీటి భద్రతపై తీవ్రమైన హెచ్చరికగా భావించాల్సిన సమయం. తెలంగాణ భౌగోళిక స్వభావానికి చెరువులు, కుంటలు, వాగులు, సరస్సులు ఎంతో కీలకం. వర్షపాతం ఎక్కువగా కొన్ని నెలలకే పరిమితమయ్యే ఈ ప్రాంతంలో వర్షపు నీటిని నిల్వ చేసుకోవడం అత్యంత అవసరం. అందుకే కాకతీయుల కాలం నుంచే ఈ ప్రాంతంలో చెరువుల గొలుసుకట్టు వ్యవస్థ అభివృద్ధి చెందింది.ఒక చెరువు నిండితే మిగులు నీరు మరో చెరువుకు చేరేలా అప్పటి పాలకులు నీటి నిర్వహణ వ్యవస్థను రూపొందించారు. చెరువు అంటే కేవలం నీటిని నిల్వ చేసే ప్రదేశం కాదు.. అది ఒక గ్రామ ఆర్థిక వ్యవస్థకు, వ్యవసాయానికి, పర్యావరణానికి, ప్రజల జీవన విధానానికి ఆధారం. కానీ కాలక్రమంలో పరిస్థితులు మారాయి. పట్టణీకరణ వేగంగా పెరిగింది. గ్రామాలు పట్టణాలుగా విస్తరించాయి. రియల్ ఎస్టేట్ కార్యకలాపాలు పెరిగాయి. సహజ నీటి ప్రవాహ మార్గాలు ఆక్రమణలకు గురయ్యాయి. చెరువు శిఖం భూములు, ఎఫ్‌టిఎల్ పరిధులు క్రమంగా కుంచించుకుపోయాయి. కొన్నిచోట్ల చెరువుల్లోకి మురుగునీరు చేరడం, చెత్తవేయడం, పూడిక పేరుకుపోవడంవల్ల వాటి నీటి నిల్వ సామర్థ్యం తగ్గింది. ఫలితంగా ఒకప్పుడు గ్రామానికి జీవనాధారంగా ఉన్న అనేక నీటి వనరులు క్రమంగా ఉనికిని కోల్పోయాయి. తాజా గణాంకాలు ఈ పరిణామాన్ని స్పష్టంగా చూపుతున్నాయి. తెలంగాణలో చెరువుల సంఖ్య 2017-18లో 27,003ఉండగా, 2025 నాటికి 24,182కు తగ్గింది. అంటే 2,821 చెరువులు తగ్గిపోయాయి. అలాగే నీటి సంరక్షణ నిర్మాణాలు, పర్కొలేషన్ ట్యాంకులు, చెక్‌డ్యామ్‌ల సంఖ్య 19,239 నుంచి 11,687కు పడిపోయింది. సరస్సుల సంఖ్య 289 నుంచి 278కు తగ్గింది. మరోవైపు రిజర్వాయర్ల సంఖ్య 111 నుంచి 134కు పెరిగింది. పెద్ద ప్రాజెక్టులు పెరగడం ఒక సానుకూల అంశమే అయినప్పటికీ, చిన్నచిన్న సహజ నీటి వనరుల సంఖ్య తగ్గిపోవడం మాత్రం ఆందోళనకరమైన పరిణామం. రాష్ట్రంలో ప్రస్తుతం నమోదైన 53,685 నీటి వనరుల్లో 53,244 గ్రామీణ ప్రాంతాల్లో, 441 పట్టణ ప్రాంతాల్లో ఉన్నాయి. గ్రామీణ తెలంగాణ జీవన విధానం ఇప్పటికీ ఈ నీటి వనరులపైనే ఎక్కువగా ఆధారపడి ఉంది.ముఖ్యంగా సాగునీటి అవసరాలకు ఉపయోగపడుతున్న నీటి వనరులు 30,973గా నమోదయ్యాయి. తాగునీటి అవసరాలకు ఉపయోగపడుతున్నవి 136 కాగా, పారిశ్రామిక అవసరాలకు ఉపయోగపడుతున్నవి 254గా గణాంకాలు సూచిస్తున్నాయి.

## ఎనిమిది అడుగుల కాలభైరవుడు అర్ధరాత్రి ఎడ్లబండి ఆగిపోయిన చోటే ఆలయం! రామారెడ్డి కాలభైరవ క్షేత్రం కథ ఇదే!



పరమ శివుని అత్యంత భీకరమైన, శక్తిమంతమైన, రౌద్ర రూపమే కాలభైరవ స్వరూపం. కాలానికి, మృత్యువుకు అధిపతి కాలభైరవుడు. విశ్వ రక్షణ, ఆలయాల రక్షణ బాధ్యత వహించే కాలభైరవ స్వామి.

**ఎవరీ కాలభైరవుడు?**

"నేను" అనే అహంకారమే మనిషి పతనానికి కారణం అని ఆధ్యాత్మిక తత్వం చెబుతుంది. పురాణ కథనం ప్రకారం, బ్రహ్మదేవునిలో ఏర్పడిన అహంకారాన్ని అణచివేసిన శివుని ఉగ్ర స్వరూపమే కాలభైరవుడు.

శివుని నుంచి ఆవిర్భవించిన కాలభైరవుడు

పరమేశ్వరుని కాలభైరవ స్వరూపం "నాకంటే గొప్పవాడు లేడు" అనే అహంకారం ఎవరిలోనూ ఉండకూడదు అనే గొప్ప సందేశాన్ని అందిస్తాడు. అహంకారాన్ని తొలగించి, ధర్మ మార్గంలో నడిపించే దైవం స్వరూపంగా కాలభైరవుడిని భక్తులు ఆరాధిస్తారు. దేశవ్యాప్తంగా అనేక పుణ్యక్షేత్రాల్లో కాలభైరవ స్వామి ఆలయాలున్నాయి. ఈ సందర్భంగా ్యం గురించి తెలుసుకుందాం.

**క్షేత్రపాలకుడు**

హిందూ సంప్రదాయం ప్రకారం ఆలయాలను, దిక్కులను ఆలయ ప్రాంగణాలను రక్షించే శక్తిగా కాలభైరవుడిని భావిస్తారు. ప్రముఖ పుణ్యక్షేత్రం కాశీ నగరానికి ఇతనే ప్రధాన రక్షకుడు. అంతేకాదు అనేక శివాలయాలకు కూడా కాలభైరవుడే రక్షకుడు. దాదాపుగా ప్రతి శివాలయంలోని కాలభైరవుని స్వరూపాన్ని దర్శించుకోవచ్చు.

**పాప విమోచకుడు**

కాలభైరవుడుని భక్తుల భయాలను, బాధలను తొలగించి, వారి పాపాలను నశింపజేసే దైవంగా పూజిస్తారు. ఈ క్రమంలో తెలంగాణ కామారెడ్డి పట్టణంలో వెలసిన కాలభైరవ క్షేత్ర విశేషాలు తెలుసుకుందాం.

రామారెడ్డి కాలభైరవ క్షేత్రం

తెలంగాణలోని కామారెడ్డి పట్టణానికి సుమారు 8 కిలోమీటర్ల దూరంలో వెలసిన ఈ ప్రాచీన కాలభైరవ క్షేత్రం ఎంతో విశిష్టమైనది. ఈ క్షేత్రంలో కాలభైరవుడు స్వయంభువుగా వెలసినట్లు ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది.

**ఆలయ స్థల పురాణం**

ఆలయ స్థల పురాణం ప్రకారం, సుమారు 16వ శతాబ్దంలో కాశీ నుంచి కాలభైరవ స్వామివారి విగ్రహాన్ని ఎడ్లబండిపై తీసుకువస్తుండగా, ఈ ప్రాంతానికి చేరుకునే సమయానికి రాత్రి అయిందట. దీంతో భక్తులు అక్కడే విశ్రాంతి తీసుకున్నారు. హఠాత్తుగా అర్ధరాత్రి సమయంలో భారీ శబ్దం రావడంతో ఎడ్లబండి విరిగిపోయి, స్వామివారి విగ్రహం అక్కడే నిటారుగా నిలిచిపోయిందని చెబుతారు. ఈ సంఘటన స్వామి వారి సంకల్పంగా భావించిన భక్తులు, ఆ ప్రదేశంలోనే ఆలయాన్ని నిర్మించారని స్థలపురాణం ద్వారా తెలుస్తోంది.

ఎనిమిది అడుగుల కాలభైరవుడు!

గర్భాలయంలో శునకాన్ని వాహనంగా చేసుకున్న సుమారు ఎనిమిది అడుగుల ఎత్తైన కాలభైరవ స్వామి వారి మూలవిరాట్టు భక్తులకు దర్శనమిస్తుంది. స్వామివారి విశ్వరూపాన్ని దర్శించుకోవడం భక్తులకు ఎంతో ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తుంది. ఆలయ ప్రాంగణంలో ఇటీవల శనీశ్వర స్వామి వారి ఆలయాన్ని కూడా నిర్మించారు.

**ఆలయ విశేషాలు**

దాదాపు రెండు వేల సంవత్సరాల క్రితం ఈ గుడి నిర్మించారు. ఈ గుడిలోని దిగంబర కాలభైరవుని విగ్రహం సా.శ.13వ శతాబ్ద కాలం నాటిదని చరిత్రకారుల అభిప్రాయం. ఈ గ్రామంలో అష్టభైరవులు వెలసినట్లు అక్కడివారు చెబుతుంటారు. పూర్వం కరువు వచ్చినపుడు కాలభైరవుని విగ్రహానికి పేడ పూసేవారు. తర్వాత ఆ పేడను తొలగించుకోవడం కోసం వర్షాలు బాగా కురిసేవని స్థానిక ప్రజల నమ్మకం. 1974లో దేవాదాయ శాఖ ఈ గుడిని తమ అధీనంలోకి తీసుకుంది. అనంతరం దాతల సహకారంతో 2001లో దేవాలయం నిర్మించి, రేకుల షెడ్డులో ఉన్న స్వామి విగ్రహాన్ని దేవాలయానికి మార్చారు.

## పితృపక్షంలో వచ్చే ఏకాదశి ఎంతో విశిష్టం- పూర్వీకులకు సద్గతులు కలుగుతాయని నమ్మకం! ఆ రోజు ఏం చేయాలంటే?

సనాతన హిందూ సంప్రదాయంలో ఏకాదశి తిథికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. తెలుగు పంచాంగం ప్రకారం ప్రతి నెలలో రెండు ఏకాదశులు వస్తాయి. ఒక్కో ఏకాదశికి ఒక్కో విశిష్టత ఉంటుంది. ఈ క్రమంలో భాద్రపద బహుళ ఏకాదశిని ఇందిరా ఏకాదశిగా జరుపుకుంటాం. భాద్రపద పాడ్యమి నుంచి అమావాస్య వరకు గల పక్షం రోజుల కాలాన్ని మహాలయ పక్షాలు అని అంటారు. పితృదేవతల ప్రీతికరమైన ఈ పక్షం రోజుల్లో వచ్చే ఏకాదశిని ఇందిరా ఏకాదశిగా జరుపుకుంటాం. ఈ రోజున పూర్వీకులను స్మరించుకుంటూ పూజలు చేయడం వల్ల వారికి సద్గతులు లభిస్తాయని శాస్త్ర వచనం. అంతేకాదు ఇందిరా ఏకాదశి పూజను భక్తిశ్రద్ధలతో ఆచరించడం వలన వంశాభివృద్ధి కూడా కలుగుతుందని విశ్వాసం. ఈ సందర్భంగా ఇందిరా ఏకాదశి ఎప్పుడు? ఈ ఏకాదశి ఏమిటి? అనే వివరాలు తెలుసుకుందాం.




**ఇందిరా ఏకాదశి ఎప్పుడు?**

తెలుగు పంచాంగం ప్రకారం భాద్రపద బహుళ ఏకాదశిని ఇందిరా ఏకాదశిగా జరుపుకుంటాం. ఈ ఏడాది అక్టోబర్ 6, మంగళవారం భాద్రపద బహుళ ఏకాదశి కాబట్టి ఈ రోజునే ఇందిరా ఏకాదశి వ్రతాన్ని ఆచరించాలని పంచాంగ కర్తలు, పండితులు సూచిస్తున్నారు.

**ఇందిరా ఏకాదశి వ్రత విధానం**

ఏడాదిలో వచ్చే ఇతర ఏకాదశుల మాదిరిగానే ఈ ఏకాదశి రోజు కూడా ఉపవాసం, జాగరణ వ్రతాలు ఆచరించాలి. ప్రధానంగా పితృదేవతల ప్రీత్యర్థం ఆచరించే ఈ ఏకాదశి వ్రతాన్ని ఆచరించేవారు సూర్యోదయంతో నిద్ర లేచి నదీస్నానం చేయడం శుభప్రదం. వీలుకాని పక్షంలో ఇంట్లోనే స్నానం చేసే నీటిలో సమస్త పుణ్య నదులను ఆవాహన చేసుకుని స్నానం ం వలన నదీ స్నానం చేసిన ఫలం దక్కుతుంది.

**ఉపవాస దీక్ష**

ముందుగా ఈ రోజంతా ఉపవాసం ఉంటానని దేవుని సమక్షంలో దీక్ష తీసుకోవాలి.

**దీపారాధన ఇలా చేయాలి**

సాధారణంగా ఏకాదశి వ్రతం రోజు ఆవునేతితో దీపారాధన చేయడం మంచిది. కానీ పితృపక్షాలలో వచ్చే ఏకాదశి కాబట్టి ఈ రోజు నువ్వుల నూనెతో దీపారాధన చేయడం శ్రేష్టం. పూజామందిరంలో ఈశాన్య దిశలో పసుపురాసి కుంకుమ బొట్లు పెట్టిన పీటపై శ్రీ లక్ష్మీనారాయణుల విగ్రహాలను ప్రతిష్టించి పంచామృతాలతో అభిషేకం చేయాలి. అనంతరం గంధ పుష్పాక్షతలతో శ్రీ లక్ష్మీ నారాయణులను అర్చించాలి. విశేషించి ఏకాదశి రోజు విష్ణువును తులసి దళాలతో అర్చిస్తే ప్రీతి చెందుతాడు. ఈ రోజు శ్రీ విష్ణు సహస్రనామ పారాయణ విధిగా చేయాలి. అనంతరం శ్రీహరికి ప్రీతికరమైన నైవేద్యాలు సమర్పించి, మంగళహారతులు ఇచ్చి నమస్కరించుకోవాలి. సమీపంలోని విష్ణువు ఆలయాన్ని దర్శించాలి.

పితృదేవతల ప్రీత్యర్థం

మహాలయ పక్షంలో వచ్చే ఇందిరా ఏకాదశి రోజు పితృదేవతలకు తర్పణాలు వదలాలి. పూర్వీకుల్లో ఎవరికైనా ఏదో ఒక కారణం వల్ల మోక్షం లభించకపోతే ఇందిరా ఏకాదశి వ్రతం చేసి దాని ద్వారా పొందిన పుణ్యాన్ని పూర్వీకులకు దానం చేస్తే వారికి మోక్షం లభిస్తుందని పురాణాల్లో వివరించారు. ఈ పవిత్రమైన రోజు పితృదేవతలకు సద్గతులు కలగడం కోసం భగవద్గీత మొత్తం చదవడం సాధ్యం కాకపోతే, కనీసం ఏదో అధ్యాయమైనా చదవడం కానీ, వినడం కానీ చేయాలి. సాయంత్రం వేళ తులసి చెట్టు ముందు నేతి దీపం వెలిగించి పితృదేవతల అనుగ్రహం కోసం ప్రార్థించాలి. అలాగే రావి చెట్టు కింద ఆవ నూనెతో దీపాలు వెలిగించడం వల్ల పూర్వీకుల ఆత్మకు శాంతి కలుగుతుంది.

జాగరణ

## పోషకాహారం అందకపోతే చిన్నారుల 'ఐక్యూ' తగ్గుతుందా? - ఏ వయస్సులో ఏం ఇవ్వాలి?



తల్లిదండ్రులు తమ పిల్లల బంగారు భవిష్యత్తుకు అహర్నిశలు శ్రమిస్తుంటారు. పుట్టినప్పటి నుంచి వారి యోగక్షేమాలు చూస్తూ, ఎలాంటి కష్టం రాకుండా ప్రణాళికలు రచిస్తుంటారు. వారికి ఇలా అన్ని రకాల సౌకర్యాలు కల్పించటం ఎంత ముఖ్యమో, సరైన పోషకాహారం అందివ్వడమూ అంతే ప్రధానం. పసిపిల్లలకు రెండేళ్ల వయసు వచ్చే వరకు ఆరోగ్య సంరక్షణలో ఇదే అత్యంత కీలకం. ఈ దశలో పోషకాహారం అందడంలో ఏ మాత్రం లోటున్నా చిన్నారుల ఎదుగుదలపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. ఎదుగుదల లోపం బాహ్యంగా కనిపిస్తే, ఆశించిన స్థాయిలో మెదడు పరిణతి చెందకపోవడం అంతర్గత లోపంగా పరిగణించొచ్చు. ఫలితంగా, ఐక్యూ స్థాయిలు పతనమయ్యే ఆస్కారముంటుంది. సరైన అనుబంధ పోషకాహారం అందని పక్షంలో 7-10 వరకు ఐక్యూ పాయింట్లు తగ్గుతాయని పోషకాహార నిపుణులు పేర్కొంటున్నారు.తొలి రెండేళ్లలోనే :చిన్నారుల్లో వయసుకు తగిన విధంగా శరీరం, మెదడు ఎదుగుదలకు రోజూవారీ ఇచ్చే ఆహారమే అసలైన పునాది.సరైన పోషణ లేకపోతే ఆశించిన స్థాయిలో మెదడు పరిణతి చెందదు. మొదటి రెండేళ్లు చిన్నారుల మెదడు అభివృద్ధి చెందడంలో అత్యంత కీలకం. ఈ కాలంలోనే మెదడు 80 శాతం వృద్ధి చెందుతుంది. మిగతా జీవితాంతం పరిణతి చెందేది కేవలం 20 శాతం మాత్రమే.బిడ్డ పుట్టినప్పటి నుంచి ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలి. ఏడో నెల నుంచి అనుబంధ పోషకాహారం ఇవ్వడం ప్రారంభించాలి. ఇలా రెండేళ్ల వరకు కొనసాగించాలి. ఇందులో ఏ మాత్రం జాప్యం జరిగినా చిన్నారి ఎదుగుదల మందగిస్తుంది.ఆరు నెలల్లోపు పిల్లలు ఈ లోపానికి గురయ్యే అవకాశం 20 శాతం ఉండగా, 7 నుంచి 24 నెలల వయసున్న వారిలో 50 శాతం మేర ప్రభావం ఉంటుంది. ఉదయాన్నే పచ్చి వెల్లుల్లి తింటున్నారా? - నిపుణులు ఏమంటున్నారంటే!ఏటేటా తగ్గుతున్నా : అంగన్?వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం చినా ్నరులకు అనుబంధ పోషకాహారం అందిస్తోంది. ఫలితంగా, ఏటా పోషకాహార లోపంతో బాధ పడే చిన్నారుల సంఖ్య క్రమంగా తగ్గుతు న్నప్పటికీ, పూర్తి స్థాయిలో అడ్డుకట్టపడటం లేదు. 2019-21 జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం ఏపీలో వయసుకు తగిన ఎత్తు లేని పిల్లల సంఖ్య 31.2 శాతం ఉండగా, 2023-24 నాటికి 24.6 శాతానికి తగ్గింది. ప్రస్తుతం ఈ ఏడాది మే నాటికి 9.04 శాతం నమోదైంది. 2019-21 జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం ఏపీలో ఎత్తుకు తగిన బరువు లేనివారు 16.1 శాతం ఉంది. 2023-24 నాటికి 12.3 శాతానికి తగ్గగా, ప్రస్తుతం 2.98 శాతానికి చేరింది. ఈ విభాగంలో తీవ్రమైన లోపం ఉన్నవారి సంఖ్య 0.68 శాతంగా ఉంది.ఐక్యూపై ప్రభావం :బాల్యంలో పోషకాహారం సక్రమంగా అందకపోతే ఐదేళ్ల తర్వాత ఐక్యూ స్థాయిపైనా ప్రభావం చూపిస్తుంది. ఇంటెలిజెన్స్ కోషియెంట్, కాగ్నిటివ్ లెవల్, జ్ఞాపక సామర్థ్యం, అధ్యయన సామర్థ్యం తగ్గిపోతుంది. అంతర్గత నైపుణ్యాల్లోనూ తగ్గుదల కనిపిస్తుంది.సాధారణంగా పిల్లల్లో 120 లేదా అంతకంటే ఎక్కువ పాయింట్లు ఉంటే సుపీరియర్ ఐక్యూగా, 110-119 మధ్య ఉంటే ఇంటెలిజెంట్?గా, 90-109 మధ్య ఉంటే సాధారణంగా లెక్కిస్తారు.బాల్యంలో అయోడిన్ లోపం కారణంగా ఐక్యూ 10-15 పాయింట్లు తగ్గుతుంది.శపడే చిన్నారుల సంఖ్య క్రమంగా తగ్గుతు న్నప్పటికీ, పూర్తి స్థాయిలో అడ్డుకట్టపడటం లేదు. 2019-21 జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం ఏపీలో వయసుకు తగిన ఎత్తు లేని పిల్లల సంఖ్య 31.2 శాతం ఉండగా, 2023-24 నాటికి 24.6 శాతానికి తగ్గింది. ప్రస్తుతం ఈ ఏడాది మే నాటికి 9.04 శాతం నమోదైంది. 2019-21 జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం ఏపీలో ఎత్తుకు తగిన బరువు లేనివారు 16.1 శాతం ఉంది. 2023-24 నాటికి 12.3 చేరింది. ఈ విభాగంలో తీవ్రమైన లోపం ఉసంఖ్య 0.68 శాతంగా ఉంది.ఐక్యూపై ప్రభావం :బాల్యంలో పోషకాహారం సక్రమంగా అందకపోతే ఐదేళ్లైశవ దశలో ఐరన్ లోపం జ్ఞాపకశక్తిని ప్రభావితం చేస్తుంది. 2-6 ఐక్యూ పాయింట్లు తగ్గుతాయి.చిన్నతనంలో విటమిన్ బి-12 లోపం వస్తే ఐక్యూలో 2-7 పాయింట్ల తగ్గుదల కనిపిస్తుంది

## పళని గాలి సోకితే చాలు దోషాలన్నీ తొలగిపోతాయా? మురుగన్ కొలువైన ఆ క్షేత్రం వెనుక ఉన్న రహస్యమేంటి?



తమిళనాడులోని శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆరు పవిత్ర క్షేత్రాలను ఆరుపడైవీడు అంటారు. ఆరు అంటే ఆరు, 'పడై' అంటే సైన్యం, 'వీడు' అంటే నివాసం అని అర్థం. తారకాసుర సంహారం సమయంలో భూలోకానికి విచ్చేసి రాక్షస సంహారం చేసి, వల్లీ దేవసేనలను వివాహం చేసుకున్న మురుగన్ ఆ క్రమంలో తాను నివసించిన ఆరు పుణ్య క్షేత్రాలను ఆరుపడైవీడు అంటారు. ఈ ఆరు షణ్ముఖ క్షేత్రాలలో మూడవ క్షేత్రంగా విరాజిల్లుతున్న పళని క్షేత్ర ప్రశస్తి గురించి తెలుసుకుందాం.

**పళని ఎక్కడుంది?**

తమిళనాడు లోని దిండిగల్ జిల్లాలో ఉన్న పళని అరుల్మిగు దండాయుధ పాణి స్వామి ఆలయం శ్రీ సుబ్రహ్మణ్యుని ఆరు క్షేత్రాలలో అత్యంత ప్రసిద్ధి చెందింది.

తమిళనాట విశేషంగా సుబ్రహ్మణ్యుని ఆరాధన తమిళనాడులో పరమ శివునికి, ఆ స్వామి అర్ధాంగి పార్వతి దేవి, వినాయకుడు, సుబ్రహ్మణ్య స్వామికి ఉన్న ప్రాచుర్యం, ప్రాధాన్యం, ప్రసిద్ధి ఇతర దైవాలకు లేదని చెప్పవచ్చు. ప్రత్యేకించి సుబ్రహ్మణ్య స్వామిని తమిళనాడు ప్రజలు విశేషంగా ఆరాధిస్తారు.

**ఆలయ స్థల పురాణం**

తమిళనాడులో వెలసిన సుబ్రహ్మణ్య స్వామి క్షేత్రాలలో పళని ప్రసిద్ధమైనది. ఈ క్షేత్రానికి ఈ పేరు రావడం వెనుక ఒక ఆసక్తికరమైన పురాణ గాథ ఉంది. ఒకసారి కైలాసంలో పరమేశ్వరుడు గణేశుని, కుమారస్వామిని పిలిచి, ఈ యావత్తు విశ్వాన్ని ఎవరు ముందుగా ప్రదక్షిణ చేసి వస్తారో, వారికి ఒక అద్భుతమైన ఫలాన్ని ఇస్తానని చెప్తారు. వెంటనే కుమార స్వామి నెమలి వాహనం ఎక్కి విశ్వాన్ని చుట్టి రావడానికి బయల్దేరుతాడు. తన వాహన వేగం ఏమిటో బాగా తెలిసిన వినాయకుడు కొద్దిసేపు ఆలోచించి, విశ్వరూపులైన తన తల్లిదండ్రుల చుట్టూ అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రదక్షిణ గావించి ఆ అద్భుత ఫలాన్ని పొందుతాడు. త్వరత్వరగా విశ్వ ప్రదక్షిణ పూర్తి గావించుకొని వచ్చిన సుబ్రహ్మణ్యస్వామి జరిగిన సంగతి తెలుసుకొని చిన్నబుచ్చుకుని అలుగుతాడు.

**జ్ఞానఫలమే సుబ్రహ్మణ్యుడు**

కుమారస్వామి చిన్నబుచ్చుకోవడం చూసిన శివుడు 'వినాయకునికి ఇచ్చిన ఫలం గురించి నీకెందుకు చింత! నీవే ఒక అద్భుత 'ఫలం - ని' అంటే ఫలానివి! నీ పేరిట ఒక అద్భుత పుణ్యక్షేత్రం ఏర్పడేటట్లు అనుగ్రహిస్తున్నాను, అది నీ స్వంత క్షేత్రం, అక్కడికి వెళ్లి నివాసం ఉండు' అంటూ కుమారుని బుజ్జగించాడు. 'ఫలం - ని'! అనేది కాలక్రమంలో పళని అనే పుణ్యక్షేత్రంగా రూపు దిద్దుకుంది. ఈ క్షేత్రం కుమారస్వామి విశిష్ట నివాస క్షేత్రమయింది!

**మురుగన్ కొండ**

పళని దివ్యక్షేత్రం శివగిరి అనే కొండపై ఉంది. ఆలయానికి చేరుకోవడానికి భక్తులు 609 మెట్లు ఎక్కాలి. పకృతి సౌందర్యాలు మధ్య అలరారే ఈ క్షేత్రంలో కుమారస్వామి కొలువై ఉన్నాడు. సాధారణంగా భక్తులు ముందు గిరి ప్రదక్షిణ చేసి ఆ తర్వాత కొండ ఎక్కుతారు! కొండపై భాగం చేరగానే చుట్టూరా కనిపించే సుందర ప్రకృతి దృశ్యాలు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తాయి. కొండపైకి చేరుకోగానే ప్రధానంగా రాజగోపురం దర్శనమిస్తుంది. గోపుర ద్వారం నుంచి కొంచెం ముందుకెళ్తే వరవేల్ మండపం కనిపిస్తుంది. ఈ మండప స్తంభాలు అత్యంత సుందరమైన శిలా చిత్రాలతో మంత్రముగ్ధులు చేస్తాయి. ఈ మండపం తర్వాత నవరంగ మండపం ఉంది. ద్వారం వద్ద ద్వారపాలకుల విగ్రహాలను దర్శించుకోవచ్చు.

నవపాషాణ విగ్రహం

గర్భగుడిలో కొలువై ఉన్న కుమారస్వామి విగ్రహం 18 మంది సిద్ధులలో ప్రముఖుడైన భోగార్ పర్యవేక్షణలో రూపొందింపబడిందని అంటారు. ఈ విగ్రహం అనేక ఔషధ గుణాలు కలిగిన అపురూప విగ్రహమని చెబుతారు. పళని సుబ్రహ్మణ్య స్వామి వారి విగ్రహాన్ని అత్యంత విషపూరితమైన నవపాషాణాలతో తయారు చేసినట్లుగా ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. ఈ విగ్రహంలో అత్యంత శక్తివంతమైన మూలికా పదార్థాలను నిక్షిప్తం చేసారని అంటారు. ఈ విగ్రహం విశిష్టత ఏమంటే, స్వామి పూజల సందర్భంగా ధూప, దీప సమర్పణల సమయాలలో వెలువడే ఉష్ణానికి విగ్రహంలోని సునిశితమైన మూలికా పదార్థం క్రియాశీలమై ఒక విధమైన వాయువులను వెలువరిస్తుందని, వాటిని పీల్చిన వారికి కొన్ని వ్యాధులకు సంబంధించిన దోషాలు హరించుకుపోతాయని ఆరోగ్యవంతులవుతారని విశ్వాసం.

**సంతాన భాగ్యాన్ని ప్రసాదించే కావడి ఉత్సవాలు**

పళని క్షేత్రంలో జరిగే కావడి ఎత్తు ఉత్సవాలు చాలా ప్రసిద్ధి చెందింది. సంతానం లేని భక్తులు ఇక్కడ కావడి ఉత్సవంలో పాల్గొంటే ఏడాది తిరిగేలోపే సంతానాన్ని పొందుతారని విశ్వాసం. అనంతరం భక్తులు తిరిగి పళని క్షేత్రానికి వచ్చి కావడి ఎత్తి మొక్కులు తీర్చుకుంటారు.విశేష పూజలు - ఉత్సవాలు పళని క్షేత్రంలో ప్రతిరోజూ జరిగే నిత్య పూజలతో పాటు ప్రతి మంగళవారం, ఆదివారం సుబ్రహ్మణ్య స్వామికి అభిషేకాలు, విశేష పూజలు జరుగుతాయి. ప్రతి మాసంలో వచ్చే సుబ్రహ్మణ్యుని జన్మ నక్షత్రమైన కృత్తికా నక్షత్రం రోజు ప్రత్యేక పూజలు జరుగుతాయి. ఇక మార్గశిర శుద్ధ షష్టి, ఆడి కృత్తిక సందర్భంగా విశేష వైభవ ఉత్సవాన్ని అత్యంత

# ప్రతి కుటుంబ ఆరోగ్య భద్రతకు భరోసా

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

- **విలేజ్ హెల్త్ క్లినిక్‌లతో మెరుగైన ఆరోగ్య పరిరక్షణ**
- **ప్రాథమిక వైద్యం, మందులు, ఆరోగ్య పరీక్షలు అందుబాటులోకి**
- **మైలవరం వీహెచ్‌సీని వర్చువల్‌గా ప్రారంభించిన మంత్రి సత్యకుమార్ యాదవ్**
- **గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వైద్య సదుపాయాల బలోపేతమే లక్ష్యం**



**మైలవరం, అక్టోబర్ 06, 2026:** గ్రామీణ ప్రాంత ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆరోగ్య రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పేర్కొన్నారు. ఆరోగ్య ఆంధ్ర సాకారానికి గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు సులభంగా అందించడంలో విలేజ్ హెల్త్ క్లినిక్‌లు కీలకపాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. మంగళవారం మైలవరంలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 36 లక్షలతో నిర్మించిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్–విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. డీఎంహెచ్‌వో ఎ.శ్రావణబాబు తదితరులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన ప్రాథమిక వైద్య సేవలను మరింత చేరువ చేయడంలో విలేజ్ హెల్త్ క్లినిక్‌లు కీలకంగా నిలుస్తాయన్నారు. ప్రజలు తమకు సమీపంలోనే అందుబాటులో ఉన్న ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విలేజ్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సంరక్షణతో పాటు ఉచితంగా మందులు, అవసరమైన రోగ నిర్ధారణ పరీక్షలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి నాణ్యమైన వైద్యం అందించాలనే సంకల్పంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆరోగ్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ విస్తృతంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నాయని పేర్కొన్నారు. ఆరోగ్య ఆంధ్ర నిర్మాణంలో భాగస్వాములై ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ, వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి మెరుగైన వైద్య సేవలు అందేలా వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఇంజనీర్ రామయ్య, ప్రత్యేక అధికారి మౌనిక, తహసిల్దార్ అబ్దుల్ దరియా, స్థానిక అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బయో స్టిమ్యులెంట్స్ తయారీ, విక్రయ కేంద్రాల్లో విస్తృత తనిఖీలు

- **నిబంధనలు ఉల్లంఘించిన సంస్థపై చర్యలు -- రూ.1.53 లక్షల విలువైన 85 కిలోల ఉత్పత్తి అమ్మకాలు నిలుపుదల**
- **జిల్లా వ్యవసాయ అధికారి సీహెచ్. తిరుమలాదేవి**



**విజయవాడ: అక్టోబర్ 06, 2026:** జిల్లాలో బయో స్టిమ్యులెంట్స్ తయారీ, విక్రయ కేంద్రాల్లో వ్యవసాయ శాఖ అధికారులు మంగళవారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. జిల్లా వ్యవసాయ అధికారి సీహెచ్. తిరుమలాదేవి ఆధ్వర్యంలో విజయవాడ సబ్ డివిజన్ పరిధి లోని జక్కంపూడి, భవానీపురం, అంబాపురం ప్రాంతాల్లోని తయారీ, విక్రయ కేంద్రాలను తనిఖీ చేశారు. తనిఖీల సందర్భంగా ముడి పదార్థాల కొనుగోలు, సరఫరా వివరాలు, ఉత్పత్తి పరిమాణం, నిల్వలు, కొనుగోలు--విక్రయ బిల్లులు, స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్స్, ఎ2 రికార్డులు, ఫారం-హా తదితర రికార్డులను అధికారులు పరిశీలించారు. అలాగే బయో స్టిమ్యులెంట్ ఉత్పత్తులపై లేబులింగ్, క్యూఆర్ కోడ్, తయారీ, విక్రయానికి సంబంధించిన నిబంధనలు పాటిస్తున్నారా లేదా అనే అంశాలను పరిశీలించారు. తనిఖీల్లో భాగంగా మెస్సర్స్ సదాశివ ఆగ్రో కెమికల్స్, విజయవాడ సంస్థ ప్రాంగణంలో సుమారు 85 కిలోల ఉత్పత్తి, రూ. 1,53,000/- విలువైన ఎరువులు ఫెర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ లోని క్లాజ్ 20(సి), క్లాజ్ 35 నిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్లు గుర్తించారు. దీంతో సంబంధిత ఉత్పత్తుల అమ్మకాలను తక్షణమే నిలుపుదల చేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. నిబంధనల ఉల్లంఘనపై తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి సీహెచ్. తిరుమలాదేవి మాట్లాడుతూ, రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఇన్‌పుట్స్ అందేలా శాఖ నిరంతరం తనిఖీలు నిర్వహిస్తుందని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవసాయ ఇన్‌పుట్స్ తయారు చేసే, నిల్వ చేసే లేదా విక్రయించే సంస్థలపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. రైతులు లైసెన్సు కలిగిన అధీకృత డీలర్ల వద్ద నుంచే ఎరువులు, పురుగుమందులు, ఇతర వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని, తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు. ఉత్పత్తుల లేబులింగ్, బ్యాచ్ నంబర్, తయారీ వివరాలు, క్యూఆర్ కోడ్ తదితర వివరాలను పరిశీలించిన అనంతరం మాత్రమే కొనుగోలు చేయాలని కోరారు.

# అత్యంత వైభవంగా దసరా మహోత్సవాలు

**రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనంరామనారాయణరెడ్డి**

- **సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ పటిష్ట ఏర్పాట్లు**
- **25 లక్షల మందికిపైగా భక్తులు వస్తారని అంచనా**
- **గౌరవ రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో ప్రత్యేక ఏర్పాట్లు**
- **వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులూ వచ్చేందుకు అవకాశం**
- **మూడు క్యూలైన్లలోనూ భక్తులకు ఉచితంగా దర్శన ఏర్పాట్లు**




**విజయవాడ, అక్టోబర్ 06, 2026 :** ఈ నెల 11 నుంచి 20వ తేదీ వరకు అత్యంత వైభవంగా దసరా మహోత్సవాల నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. ఈ ఏడాది దసరా ఉత్సవాలకు 25 లక్షల మందికిపైగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని.. అందుకు తగ్గట్లు సౌకర్యాల కల్పనపై దృష్టిపెట్టామని వెల్లడించారు. మంగళవారం శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం సమావేశ మందిరంలో దసరా ఉత్సవాలపై మంత్రి ఆనంరామనారాయణరెడ్డి అధ్యక్షతన మంత్రుల బృందం (జీవోఎం).. అధికారులతో సమావేశమైంది. మంత్రులు సత్యకుమార్ యాదవ్, వంగలపూడి అనిత, కొల్లు రవీంద్రతో పాటు స్థానిక శాసనసభ్యులు యలమంచిలి సుజనా చౌదరి, దేవాదాయ శాఖ కార్యదర్శి కె.కన్నబాబు, కమిషనర్ కె.రామచంద్రమోహన్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర బాబు, ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, సభ్యులతో పాటు ఈవో వీకే శీనా నాయక్ తదితరులు హాజరైన సమావేశంలో ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు చేసిన ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చించారు. సామాన్య భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, వారి భద్రత, సౌకర్యాలు, సులభ దర్శనానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ అన్ని శాఖల సమన్వయంతో చేసిన ఏర్పాట్లతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేపట్టిన వినూత్న కార్యాచరణను కలెక్టర్, పోలీస్ కమిషనర్ వివరించారు. భక్తుల రాకపోకలు, దర్శన క్యూలైన్లలో సౌకర్యాలు, పార్కింగ్ ఏర్పాట్లు, వైద్య సేవలు, పారిశుద్ధ్యం, కమాండ్ కంట్రోల్ కేంద్రం తదితర అంశాలపై రూపొందించిన సమగ్ర ప్రణాళికను వివరించారు. ప్రణాళికల విజయవంతానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, ధర్తకర్తలమండలి సమన్వయంతో పనిచేయాలని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు.సమావేశం అనంతరం మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మీడియాతో మాట్లాడారు. సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అత్యంత సంతృప్తికర దర్శనం లభించేలా, తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్య సదుపాయాలు, రవాణా తదితర అంశాల్లో పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మూడు క్యూలైన్లలోనూ అన్ని రోజులపాటు ఉచిత దర్శనానికి అవకాశం కల్పిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈసారి రైల్వే సహకారంతో ఏడువేల మంది సామర్థ్యంతో మూడో హోల్డింగ్ ఏరియాను కూడా ఏర్పాటు చేశామని.. హోల్డింగ్ ఏరియాల్లో అన్న ప్రసాదాన్ని కూడా పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. 24 గంటలూ సేవలందించే సమీకృత కమాండ్ కంట్రోల్ కేంద్రం (ఐసీసీసీ)అందుబాటులో ఉంటుందన్నారు. దసరా ఉత్సవాలతో పాటు సరస్ మేళా, విజయవాడ ఉత్సవ్ జరగనున్న నేపథ్యంలో ఎక్కడా ఎలాంటి ఇబ్బందీ లేకుండా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ఈ నెల 14న గౌరవ రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో భద్రత, ఇతర అంశాల పరంగా ప్రత్యేక ఏర్పాట్లు చేపడుతున్నామని, అలాగే వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా దసరా ఉత్సవాలకు వచ్చే అవకాశం ఉన్నందున, వారి పర్యటనలకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి కుటుంబంతో కలిసి మూలా నక్షత్రం రోజున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడించారు. ఉత్సవాల నిర్వహణకు సమష్టిగా కృషిచేయనున్నట్లు పేర్కొన్నారు

# రంగారెడ్డి జిల్లా కార్యాలయానికి చెందిన జిల్లా వైద్య ఆరోగ్య అధికారి హెల్త్ ఇన్‌స్పెక్టర్ మరియు ఒక ప్రైవేట్ వ్యక్తి వలలో చిక్కారు

- **అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్**




**తెలంగాణ, హైదరాబాద్ :** 05-10-2026న, రంగారెడ్డి జిల్లా ఐవీడఋా కార్యాలయానికి చెందిన ఐవీడఋా శ్రీమతి స్వర్ణ కుమారి మరియు హెల్త్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఆదేశాల మేరకు, యొక్క ప్రైవేట్ డ్రైవర్ అయిన శ్రీ మద్దురి కృష్ణయ్య ఫిర్యాదుదారుని నుండి రూ. 2,00,000/- లంచం డిమాండ్ చేసి, అందులో రూ. 1,00,000/- స్వీకరించారు. ఈ లంచం కింది పనుల కోసం తీసుకోబడింది: ఫిర్యాదుదారుని యొక్క సీజ్ చేయబడిన ఫిజియోథెరపీ సెంటర్ తాళాలను తిరిగి ఇవ్వడానికి; ఐవీడఋా లైసెన్స్ లేకుండా సెంటర్‌ను నడుపుతున్నందుకు ఎటువంటి చర్యలు తీసుకోకుండా ఉండటానికి; మరియు సదరు ఫిజియోథెరపీ సెంటర్‌కు కొత్త ఐవీడఋా లైసెన్స్‌ను జారీ చేయడానికి. వద్ద ఉన్న రూ. 1,00,000/- లంచం సొమ్మును అతని సమక్షంలోనే స్వాధీనం చేసుకున్నారు. తద్వారా, నిందితులైన అధికారులు అక్రమ ప్రయోజనం పొందేందుకు తమ విధులను అక్రమంగా మరియు నిజాయితీ లేకుండా నిర్వహించారు.అందువల్ల, మరియులను జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం నాంపలిలోని కేసుల గౌరవనీయ అదనపు ప్రత్యేక న్యాయమూర్తి ముందు హాజరుపరుస్తున్నారు. ఈ కేసు దర్యాప్తులో ఉంది. భద్రతా కారణాల దృష్ట్యా ఫిర్యాదుదారు వివరాలు గోప్యంగా ఉంచబడ్డాయి. సెల్ ఫోన్ నంబర్ - 1064 (టోల్ ఫ్రీ నంబర్): ఏదైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం డిమాండ్ చేసినట్లయితే, చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు ప్రజలు యొక్క టోల్ ఫ్రీ నంబర్ 1064ను సంప్రదించాలని కోరడమైనది. సోషల్ మీడియా వేదికలైన వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్ మరియు ద్వారా కూడా తెలంగాణ ఏసీబీ సంప్రదించవచ్చు. ఏసీబీని సంప్రదించడానికి వీలుగా, అన్ని ప్రభుత్వ కార్యాలయాలు మరియు ప్రముఖ బహిరంగ ప్రదేశాలలో ఏసీబీకి సంబంధించిన క్యూఆర్ ) కోడ్ ప్రదర్శించబడింది. బాధితులు లేదా ఫిర్యాదుదారుల పేర్లు మరియు వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.

# గుండె స్పందనల వేగం తక్కువగా ఉందా ఈ పరిస్థితిని ఏమంటారు ఏం చేయాలి



సాధారణంగా విశ్రాంతి సమయంలో మనిషి గుండె నిమిషానికి 60 నుంచి 100 సార్లు కొట్టుకుంటుంది. అయితే గుండె స్పందనల వేగం నిమిషానికి 60 కంటే తక్కువగా ఉంటే దాన్ని బ్రాడీకార్డియా లేదా నెమ్మదిగా గుండె కొట్టుకోవడం అంటారు. కొంతమందిలో, ముఖ్యంగా క్రీడాకారుల్లో లేదా నిద్ర సమయంలో గుండె వేగం తగ్గడం సహజంగానే ఉంటుంది. కానీ కొన్ని సందర్భాల్లో ఇది గుండెలోని విద్యుత్ వ్యవస్థకు సంబంధించిన సమస్యకు సంకేతంగా ఉండే అవకాశం ఉంది. గుండె కొట్టుకునే వేగాన్ని సమన్వయం చేసే విద్యుత్ సంకేతాలు నెమ్మదిగా ఉత్పత్తి కావడం లేదా అవి గుండె ద్వారా సరిగ్గా ప్రయాణించకపోవడం వల్ల బ్రాడీకార్డియా ఏర్పడుతుంది. దీని కారణంగా శరీరంలోని ముఖ్యమైన అవయవాలకు అవసరమైనంత ఆక్సిజన్ కలిగిన రక్తం అందదు.లక్షణాలు ఎలా ఉంటాయి.. బ్రాడీకార్డియా ఉన్న ప్రతి ఒక్కరిలోనూ లక్షణాలు కనిపించాల్సిన అవసరం లేదు. అయితే కొందరిలో తీవ్రమైన అలసట, తల తిరగడం, మైకం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, శారీరక శ్రమను తట్టుకునే సామర్థ్యం తగ్గడం లేదా ఒక్కసారిగా స్పృహ కోల్పోవడం వంటి సమస్యలు కనిపిస్తాయి. ఈ లక్షణాలు రోజువారీ జీవితాన్ని, పనితీరును ప్రభావితం చేసే అవకాశం ఉంది. ముఖ్యంగా గుండె స్పందనల్లో వచ్చే అసాధారణతలు నిరంతరం కాకుండా అప్పుడప్పుడు మాత్రమే కనిపిస్తే సమస్యను గుర్తించడం మరింత కష్టమవుతుంది. వైద్యుడిని కలిసే సమయానికి గుండె స్పందనలు సాధారణ స్థితికి వచ్చి ఉండడంతో సాధారణ పరీక్షల్లో సమస్య బయటపడదు. ఇలాంటి సందర్భాల్లో ఎక్కువకాలం గుండె స్పందనలను పర్యవేక్షించే పరికరాలు ఉపయోగపడతాయి. శరీరంలో అమర్చే కార్డియాక్ మానిటర్లు కూడా గుండె లయను నిరంతరం పర్యవేక్షిస్తూ, అప్పుడప్పుడు మాత్రమే వచ్చే సమస్యలను గుర్తించడంలో వైద్యులకు సహాయపడతాయి.తొలిదశలోనే గుర్తించాలి.. గుండె వేగం నిరంతరం తక్కువగా ఉండడంతో పాటు సంబంధిత లక్షణాలను నిర్లక్ష్యం చేస్తే సమస్యను గుర్తించడం, చికిత్స ప్రారంభించడం ఆలస్యం అవుతంది. వయసు పెరుగుతున్న కొద్దీ గుండెలోని విద్యుత్ సంకేతాలు ప్రయాణించే మార్గాల్లో వచ్చే మార్పులు లేదా ఇతర గుండె సంబంధిత సమస్యలు కూడా బ్రాడీకార్డియాకు కారణమయ్యే అవకాశం ఉంది. అందువల్ల సమస్యను తొలిదశలో గుర్తించడం ద్వారా కారణాన్ని తెలుసుకుని తగిన చికిత్సను నిర్ణయించవచ్చు. ప్రస్తుతం గుండె లయ సమస్యల నిర్ధారణ, చికిత్స, దీర్ఘకాలిక పర్యవేక్షణ కోసం అనేక ఆధునిక సాంకేతికతలు అందుబాటులో ఉన్నాయి. అవసరాన్ని బట్టి పేస్‌మేకర్ వంటి పరికరాలను ఉపయోగించవచ్చు. ఇవి నెమ్మదిగా కొట్టుకునే గుండెను నియంత్రించడమే కాకుండా, వ్యక్తి అవసరాలకు అనుగుణంగా గుండె స్పందనలను సర్దుబాటు చేసే విధంగా అభివృద్ధి చెందుతున్నాయి.ఇక శరీరంలో అమర్చే కార్డియాక్ మానిటర్లు అప్పుడప్పుడు మాత్రమే కనిపించే గుండె లయ సమస్యలను గుర్తించేందుకు నిరంతరం పర్యవేక్షణ అందిస్తాయి. రిమోట్ మానిటరింగ్ సాంకేతికత ద్వారా పరికరం, రోగికి సంబంధించిన సమాచారాన్ని వైద్యులకు సురక్షితంగా చేరవేయడం కూడా సాధ్యమవుతోంది. కొత్త తరం గుండె లయ నిర్వహణ పరికరాల్లో మెరుగైన వైర్‌లెస్ అనుసంధానం,దీని కారణంగా శరీరంలోని ముఖ్యమైన అవయవాలకు అవసరమైనంత ఆక్సిజన్ కలిగిన రక్తం అందదు.లక్షణాలు ఎలా ఉంటాయి.. బ్రాడీకార్డియా ఉన్న ప్రతి ఒక్కరిలోనూ లక్షణాలు కనిపించాల్సిన అవసరం లేదు. అయి తే కొందరిలో తీవ్రమైన అలసట, తల తిరగడం,మైకం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, శారీరక శ్రమను తట్టుకునే సామర్థ్యం తగ్గడం లేదా ఒక్కసారిగా స్పృహ కోల్పోవడం వంటి సమస్యలు కనిపిస్తాయి. ఎక్కువకాలం పనిచేసే బ్యాటరీ, అధునాతన రోగనిర్ధారణ సదుపాయా లు, ఎంఆర్ఐకి అనుకూలత వంటి ఫీచర్లు అందుబాటులోకి వస్తున్నాయి.గుర్తించడం ద్వారా కారణాన్ని తెలుసుకుని తగిన చికిత్సను నిర్ణయించవచ్చు. అయితే గుం డె స్పందన నిమిషా నికి 60 కంటే తక్కువగా ఉందని మాత్రమే చూసి అది ప్రమాదకరమని లేదా పూర్తిగా సాధారణమని నిర్ణయించకూడ దు. అది శరీర సాధారణ పనితీరును ప్రభావి తం చేస్తుందా, సంబంధిత లక్షణాలు ఉన్నాయా అన్నదే ముఖ్యమైన విషయం. కారణం తెలియని అలస ట, తల తిరగడం లేదా స్పృహ కోల్పోవడం వం టి లక్షణాలు పదేపదే కనిపిస్తే వైద్య నిపుణులను సంప్రదించి తగిన పరీక్షలు చేయించుకోవడం అవసరమని నిపుణులు చెబుతున్నారు.

# సింగరేణి మండల ప్రజలకు పిన్‌కోడ్ దెబ్బ.. దసరా ఆఫర్లు ఊరిస్తున్నా ఆర్డర్ పెట్టలేని పరిస్థితి




**కారేపల్లి, అక్టోబర్ 6:** దసరా, దీపావళి ఆఫర్లతో ఆన్‌లైన్ షాపింగ్ జోరందుకున్న వేళ సింగరేణి మండల ప్రజలకు మాత్రం పిన్కోడ్ సమస్య అడ్డంకిగా మారింది. 507122 పిన్‌కోడ్ నమోదు చేస్తే 'మీ ప్రాంతానికి డెలివరీ సేవలు అందుబాటులో లేవు' అంటూ కొన్ని ఈ-కామర్స్ సంస్థలు ఆర్డర్లను స్వీకరించడం లేదని స్థానికులు చెబుతున్నారు.

కొద్దిమంది వినియోగదారులు ఆర్డర్లు పెట్టి డెలివరీ తీసుకోకపోవడం వంటి ఘటనల కారణంగానే ఈ పరిస్థితి ఏర్పడిందని స్థానికులు వాపోతున్నారు. ఫలితంగా నిజాయితీగా ఆన్‌లైన్ సేవలను వినియోగించే వారూ ఇబ్బందులు పడుతున్నారు. అవసరమైన వస్తువుల కోసం పక్క ప్రాంతాల చిరునామాలను ఉపయోగించాల్సి వస్తోందని అంటున్నారు.క్రెడిట్ కార్డులు, ఈఎంఐలకూ ఇబ్బందులే పిన్‌కోడ్ ఆధారంగా కొన్ని బ్యాం కులు, ఫైనాన్స్ సంస్థలు సేవలను పరిమితం చేస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. క్రెడిట్ కార్డులు, గృహోపకరణాలు, ద్విచక్ర వాహనా లపై ఈఎంఐ సౌకర్యాలు పొందడంలోనూ ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. దసరా సందర్భంగా మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, దుస్తులు, గృహోపకరణాలపై భారీ డిస్కౌంట్లు అందుబాటులో ఉన్నా..అందుబాటులో లేవు' అంటూ కొన్ని ఈ-కామర్స్ సంస్థలు ఆర్డర్లను స్వీకరించడం లేదని స్థానికులు చెబుతున్నారు.వస్తోందని అంటు న్నారు.క్రెడిట్ కార్డులు, ఈఎంఐలకూ ఇబ్బందులే పిన్‌కోడ్ ఆధారంగా కొన్ని బ్యాం కులు, ఫైనాన్స్ సంస్థలు సేవలను పరిమితం చేస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు.

కొద్దిమంది వినియోగదారులు ఆర్డర్లు పెట్టి డెలివరీ తీసుకోకపోవడం వంటి ఘటనల కారణంగానే ఈ పరిస్థితి ఏర్పడిందని స్థానికులు వాపోతున్నారు. ఫలితంగా నిజాయితీగా ఆన్‌లైన్ సేవలను వినియోగించే వారూ ఇబ్బందులు పడుతున్నారు. అవసరమైన వస్తువుల కోసం పక్క ప్రాంతాల చిరునామాలను ఉపయోగించాల్సి వస్తోందని అంటున్నారు.క్రెడిట్ కార్డులు, ఈఎంఐలకూ ఇబ్బందులే పిన్‌కోడ్ ఆధారంగా డెలివరీ పిన్కోడ్ దగ్గరే ఆర్డర్లు ఆగిపోతున్నాయని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ పరిస్థితి ఏర్పడిందని స్థానికులు వాపోతున్నారు. కొన్ని బ్యాం కులు, ఫైనాన్స్

కొద్దిమంది తప్పిదాలకు అందరూ బాధితులు కావాల్సి వస్తుందని, ఆర్డర్లు తీసుకోని వినియోగదారులపై వ్యక్తిగతంగా చర్యలు తీసుకుని, అర్హత ఉన్న ఇతరులకు సేవలు అందించాలని కోరుతున్నారు. 507122 పిన్కోడ్ సమస్యను సంబంధితసంస్థలు పరిష్కరించి ఆన్‌లైన్ డెలివరీ, బ్యాంకింగ్, క్రెడిట్, ఫైనాన్స్ సేవలను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేవాలని విజ్ఞప్తి చేస్తున్నారు

# యు.పి.ఎస్.సి. సివిల్స్ సర్వీసెస్ ప్రిలిమ్స్ పరీక్షలకు ఉచిత కోచింగ్

- ఎన్టీఆర్ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ అధికారి ఇ.జగ్గయ్య



**విజయవాడ: అక్టోబర్ 6, 2026 :** రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ సంచాలకులు ఆదే శాల మేరకు యు.పి.ఎస్.సి. సివిల్స్ సర్వీసెస్ ప్రిలిమ్స్ పరీక్షలకు ఉచిత శిక్షణ అందించేం దుకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు ఎన్టీఆర్ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ అధికారి ఇ.జగ్గయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్టీఆర్ జిల్లాకు చెందిన డిగ్రీ పూర్తి చేసిన బి.సి., ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు ఈ ఉచిత శిక్షణకు అర్హులని తెలిపా రు. అర్హత కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తుల ను పూర్తి చేసి, బయోడేటాతో పాటు 2 పాస్ పోర్ట్ సైజు ఫోటోలు, విద్యార్హత, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు లేదా తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు తదితర ధృవీకరణ పత్రాల జిరాక్స్ కాపీలను అటెస్టేషన్ చేయించి దరఖాస్తుకు జతపరచి, అక్టోబర్ 20,2026 లోపు సంబం ధిత చిరునామాలో నేరుగా సమర్పించాల్సి ఉం టుందని పేర్కొన్నారు. ఖాళీ దరఖాస్తు ఫారాల ను జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ స్టడీ సర్కిల్ వద్ద ఉచితంగా పొందవచ్చని తెలిపారు. అభ్యర్థుల ఎంపిక స్క్రీనింగ్ టెస్ట్ ప్రాతిపదిక న జరుగుతుంద ని తెలిపారు. ఎం పికైన అభ్యర్థుల కు బి.సి. భవన్, గొల్లపూడి విజయ వాడలో ప్రత్యేకం గా ఏర్పాటు చేసి నస్టడీ సర్కిల్ ద్వా రా ఉచిత శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు శిక్షణా కాలంలో ఉచిత బస, వసతి సౌకర్యాలు కూడా కల్పించ నున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇతర వివరాలకు జిల్లా వెను కబడిన తరగతుల సంక్షేమ మరియు సాధికా రత అధికారి కార్యాలయం, ఎన్టీఆర్ జిల్లా, విజ యవాడ ఎ.పి. బి.సి. స్టడీ సర్కిల్, 74-2-1/5, పండరిపురం, విజయవాడ -- 520007 నందు సంప్రదించాలని లేక సెల్ నంబర్లు 9505094349, 9966849937, 8688855255 నందు కూడా సంప్రదించవచ్చని తెలిపారు.

# జక్కాపూర్ గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి మరియు కాంట్రాక్ట్ కరోబార్ ఏసీబీకి చిక్కారు.

- అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్




**సిద్దిపేట జిల్లా, నారాయణరావుపేట మండలం:** జక్కాపూర్ గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి శ్రీమతి బి. అరుణ మరియు అదే గ్రామానికి చెందిన కాంట్రాక్ట్ కరోబార్ దసరి సంతోష్ లను ఏసీబీ అధికారులు రెడ్-హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఫిర్యాదుదారుడి పేరు మీద ఉన్న రెండు ఇళ్లకు సంబంధించిన 'మ్యుటేషన్' (యాజమాన్య హక్కుల బదిలీ) దరఖాస్తు ఫైల్‌ను ముందుకు పంపడానికి మరియు ప్రక్రియను పూర్తి చేయడానికి, ద్వారా రూ. 15,000 లంచం డిమాండ్ చేసి తీసుకుంటుండగా వీరు పట్టుబడ్డారు. మొదట రూ. 20,000 లంచం డిమాండ్ చేయగా, ఆ తర్వాత దానిని రూ. 15,000కు తగ్గించారు.లంచం తీసుకున్న రూ. 15,000 నగదును వద్ద నుండి స్వాధీనం చేసుకున్నారు. అక్రమ లబ్ధి పొందేందుకు మరియు తమ ప్రభుత్వ విధులను అక్రమంగా మరియు నిజాయితీ లేకుండా నిర్వహించారు. అందువల్ల, నిందితులను అరెస్టు చేసి, హైదరాబాద్‌లోని ' కేసుల విచారణ కోసం ఏర్పాటు చేసిన గౌరవనీయ అదనపు ప్రత్యేక న్యాయమూర్తి కోర్టు'లో హాజరుపరుస్తున్నారు. ఈ కేసుపై దర్యాప్తు కొనసాగుతోంది. భద్రతా కారణాల దృష్ట్యా ఫిర్యాదుదారు వివరాలు గోప్యంగా ఉంచబడ్డాయి ఫోన్ నంబర్ 1064 (టోల్-ఫ్రీ నంబర్)కు కాల్ చేయండి ఏదైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం డిమాండ్ చేస్తే, చట్టపరమైన చర్యల కోసం ప్రజలు ఏసీబీ టోల్-ఫ్రీ నంబర్ 1064ను సంప్రదించాలని కోరడమైనది. అలాగే, వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్ మరియు ట్విట్టర్ వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా కూడా తెలంగాణ ఏసీబీని సంప్రదించవచ్చు. తెలంగాణ ఏసీబీని సంప్రదించడానికి వీలుగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు మరియు ప్రముఖ బహిరంగ ప్రదేశాలలో ఏసీబీ క్యూఆర్ కోడ్ ప్రదర్శించబడింది. బాధితుడు లేదా ఫిర్యాదుదారుడి పేరు మరియు వివరాలు గోప్యంగా ఉంచబడతాయి

# హైదరాబాద్, మెహదీపట్నం గోల్కొండ జోన్, సర్కిల్-33) టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ వలలో చిక్కారు

- అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్



**హైదరాబాద్‌లోని మెహదీపట్నం:** గోల్కొండ జోన్, సర్కిల్-33 కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్న శ్రీమతి తులసిరామ్ సునీత (నిందిత అధికారిణి) అధికారులకు రెడ్-హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. భవన నిర్మాణాన్ని కొనసాగించడానికి అనుమతించడం, తదుపరి వేధింపులు లేకుండా చూడటం మరియు భవిష్యత్తులో సహకరించడం వంటి అధికారిక పనుల కోసం ఆమె ఫిర్యాదుదారుని నుండి రూ. 8 లక్షల లంచం డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా రూ. 4 లక్షల ముందస్తు మొత్తాన్ని స్వీకరిస్తుండగా ఆమె పట్టుబడ్డారు. డిప్యూటీ కమిషనర్ జారీ చేసిన 'స్పీకింగ్ ఆర్డర్స్' (అధికారిక ఆదేశాలు)ను పట్టించుకోకుండా ఉండటం ఈ పనిలో భాగంగానిందిత అధికారిణివద్ద ఉన్న రూ. 4,00,000 లంచం సొమ్మును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. లంచం సొమ్ముతో పాటు, ఆమె వద్ద లెక్కల్లో చూపని మరో రూ. 2,50,000 నగదు కూడా లభించింది, దానిని కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తద్వారా, అక్రమ ప్రయోజనం పొందేందుకు నిందిత అధికారిణి తన విధిని అక్రమంగా మరియు నిజాయితీ లేకుండా నిర్వహించారు.అందువల్ల, న్యాయపరమైన రిమాండ్ కోసం నిందిత అధికారిణిని నాంపల్లిలోని కేసుల గౌరవనీయులైన మొదటి అదనపు ప్రత్యేక న్యాయమూర్తి ముందు హాజరుపరుస్తున్నారు. ఈ కేసు దర్యాప్తులో ఉంది. భద్రతా కారణాల దృష్ట్యా ఫిర్యాదుదారు వివరాలు గోప్యంగా ఉంచబడ్డాయి.సెల్ ఫోన్ నంబర్-1064 (టోల్ ఫ్రీ నంబర్):ఏదైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం డిమాండ్ చేస్తే, చట్టపరమైన చర్యల కోసం ప్రజలు టోల్ ఫ్రీ నంబర్ 1064ను సంప్రదించాలని కోరడమైనది. అలాగే, సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లైన వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్ ద్వారా కూడా తెలంగాణ సంప్రదించవచ్చు. తెలంగాణ సంప్రదించడానికి వీలుగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు మరియు ప్రముఖ బహిరంగ ప్రదేశాలలో యొక్క ప్రదర్శించబడింది. బాధితుడు/ఫిర్యాదుదారుని పేరు మరియు వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.

# కట్టంగూర్ పెద్ద చెరువుకు హద్దులను గుర్తిస్తాం'



**కట్టంగూర్, అక్టోబర్ 6 :** కట్టంగూర్ మండల కేంద్రంలోని పెద్ద చెరువును ఎఫ్‌టీఎల్ పరిధి గుర్తించి హద్దులు ఏర్పాటు చేస్తామని తాసీల్దార్ పుష్పలత అన్నారు. పెద్ద చెరువు ఆక్రమణకు గురైందని ఇటీవల బీజేపీ నాయకులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో పై అధికారుల ఆదేశాలతో మంగళవారం చెరువును రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా తాసీల్దార్ పుష్పలత మాట్లాడుతూ.. రెవిన్యూ ఇరిగేషన్ అధికారులు సంయుక్తంగా చెరువుకు ఎఫ్ టి ఎల్ (పూర్తి నిల్వ సామర్థ్యం) పరిధిని తెలిపారు.

# విజయవాడ ఉత్సవ్ కు రండి

- వెస్ట్ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారికి ఆహ్వానం పలికిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు.



**అక్టోబర్ 06:** విజయవాడలో అక్టోబర్ 11 నుంచి 20వ తేదీ వరకు ఘనంగా నిర్వహించనున్న విజయవాడ ఉత్సవ్--2.0కు హాజరుకావాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పశ్చిమ బెంగాల్ బీజేపీ శాసనసభాపక్ష నేత సువేందు అధికారిని ఆహ్వానించారు.సోమవారం కలకత్తాలోని సచివాలయ భవనం నబన్నా సభాఘర్ లో సువేందు అధికారిని కలిసిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు.. విజయవాడలో నిర్వహించనున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు, విజయవాడ ఉత్సవ్--2.0కు సంబంధించిన ఆహ్వాన పత్రికను అందజేశారు.అక్టోబర్ 11 నుంచి 20 వరకు పది రోజుల పాటు జరిగే విజయవాడ ఉత్సవ్‌లో ఆధ్యాత్మిక, సాంస్కృతిక, కళా, వినోద కార్యక్రమాలతో పాటు ప్రత్యేక ఆకర్షణ గా మెగా కార్నివాల్, వివిధ రాష్ట్రాల సాంస్కృతిక ప్రదర్శనలు, కళా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు రామ్మోహన్ నాయుడు వివరించారు.విజయవాడ నగర ఆధ్యాత్మిక, సాంస్కృతిక వైభవాన్ని దేశవ్యాప్తంగా చాటిచెప్పేలా "వన్ సిటీ -- వన్ సెలబ్రేషన్" భావనతో ఉత్సవ్--2.0ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజయవాడ ఉత్సవ్--2.0లో సువేందు అధికారి పాల్గొని, విజయవాడ ఆధ్యాత్మిక, సాంస్కృతిక వైభవాన్ని వీక్షించాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కోరారు. ఆహ్వానాన్ని స్వీకరించిన ముఖ్యమంత్రి సువేందు అధికారి.. తప్పక హాజరవుతానని స్పష్టం చేశారు.

# రోగులకు మెరుగైన వైద్యం అందించాలి ఎమ్మెల్యే రోషన్ కుమార్



**చింతలపూడి, అక్టోబర్ 6:** ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి మెరుగైన వైద్యం అందేలా వైద్యులు, సిబ్బంది పనిచేయాలని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ సూచించారు. చింతలపూడి ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును, పీడియాట్రిక్ యూనిట్‌ను ఎమ్మెల్యే రోషన్ కుమార్ ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రిలోని వివిధ వార్డులను పరిశీలించారు. ఓపీ విభాగానికి వెళ్లి రోగులతో నేరుగా మాట్లాడారు. సకాలంలో వైద్యం అందుతుందా, వైద్యులు అందుబాటులో ఉంటున్నారా, మందులు అందుతున్నాయా, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని రోగులను అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రికి వచ్చే పేద, సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలో అవసరమైన సౌకర్యాల కల్పనకు, వైద్య విభాగాల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. మెడికల్ క్యాంపు ద్వారా అందుబాటులోకి వచ్చిన వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో శాసనసభ్యులతో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు

# నాగర్‌కర్నూల్ జిల్లా, అచ్చంపేటలోని సబ్-డివిజనల్ ట్రెజరీ కార్యాలయానికి చెందిన సీనియర్ అకౌంటెంట్ వలలో చిక్కారు.

- అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్



**తెలంగాణ, హైదరాబాద్.నాగర్‌కర్నూల్ జిల్లా, అచ్చంపేటలోని సబ్-డివిజనల్:** ట్రెజరీ కార్యాలయంలో సీనియర్ అకౌంటెంట్‌గా పనిచేస్తున్న శ్రీ కందడ వెంకటయ్య (నిందిత అధికారి) పై క్రిమినల్ దుష్ప్రవర్తన కేసు నమోదైంది. ఫిర్యాదుదారుని వైద్య సెలవు మరియు సంబంధిత బిల్లులు/భత్యాలను ప్రాసెస్ చేసే అధికారిక పనిని పూర్తి చేయడానికి, నిందిత అధికారి రూ. 25,000 లంచం డిమాండ్ చేసి స్వీకరించారు. 14.08.2026న ఫిర్యాదుదారు రూ. 3,000 నగదు రూపంలో చెల్లించగా, మిగిలిన రూ. 22,000 లంచం మొత్తాన్ని 18.08.2026న అవూవ ద్వారా బదిలీ చేశారు. తద్వారా, నిందిత అధికారి తన కోసం అక్రమ ప్రయోజనాన్ని పొందే ఉద్దేశంతో, తన అధికారిక విధులను నిర్వహించడంలో అనుచితంగా మరియు నిజాయితీ లేకుండా వ్యవహరించారు.దీంతో, నిందిత అధికారిని జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం నాంపల్లిలోని గౌరవనీయులైన అదనపు ప్రత్యేకన్యాయమూర్తి కేసులు) ముందు హాజరుపరుస్తున్నారు. ఈ కేసు దర్యాప్తులో ఉంది. భద్రతా కారణాల దృష్ట్యా ఫిర్యాదుదారు వివరాలు గోప్యంగా ఉంచబడ్డాయి.సెల్ ఫోన్ నంబర్ - 1064 (టోల్-ఫ్రీ నంబర్):ఏదైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం డిమాండ్ చేసినట్లయితే, చట్టపరమైన చర్యల కోసం ప్రజలు టోల్-ఫ్రీ నంబర్ 1064ను సంప్రదించాలని కోరడమైనది. అలాగే, సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లైన వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్ గతంలో ట్విట్టర్ ద్వారా కూడా తెలంగాణను సంప్రదించవచ్చు. ాజదీ తెలంగాణను సంప్రదించడానికి వీలుగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు మరియు ప్రముఖ బహిరంగ ప్రదేశాలలో యొక్క కోడ్ ప్రదర్శించబడింది. బాధితుడు/ఫిర్యాదుదారుని పేరు మరియు వివరాలు గోప్యంగా ఉంచబడతాయి

# పెన్షన్ దరఖాస్తుదారుల వెరిఫికేషన్.. అర్హత ప్రమాణాలను పరిశీలించిన ప్రత్యేక అధికారి





**రాయపోల్, అక్టోబర్ 6:** పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల అర్హతను నిశితంగా పరిశీలించేందుకు అధికారులు రంగంలోకి దిగారు. రాయపోల్ మండలం ఆనాజీపూర్, తిమ్మక్క పల్లి, కొత్తపల్లి గ్రామలలో పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలపై ప్రత్యేక చెక్ వెరిఫికేషన్ నిర్వహించారు. మండల అధికారుల వెరిఫికేషన్ అనంతరం మండల స్పెషల్ ఆఫీసర్ బాబు నాయక్ క్షేత్రస్థాయిలో పర్యటించారు.పింఛన్ దరఖాస్తుదారుల కుటుంబ పరిస్థితులు, అర్హత ప్రమాణాలు, ఇతర వివరాలను మండల స్పెషల్ ఆఫీసర్ బాబు నాయక్ పరిశీలించారు. అర్హత ఉన్న ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ నిబంధనల మేరకు పింఛన్ అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు బాబు నాయక్ తెలిపారు.

అనర్హులు పింఛన్ పథకం ప్రయోజనం పొందకుండా, అర్హులకు న్యాయం జరిగేలా వెరిఫికేషన్ చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. పెన్షన్ వెరిఫికేషన్ కార్యక్రమంలో సెక్రెటరీ పూర్ణ చందర్, నాయకులు ఇస్తారి, తదితరులు పాల్గొన్నారు.

'స్వర్ణాంధ్ర' లక్ష్య సాధనలో ఎంఎస్ఎంఈలదే కీలక పాత్ర: 'ఇంటికో పారిశ్రామికవేత్త'

# సంకల్పంతో పారిశ్రామిక విప్లవం - మంత్రి కొండపల్లి శ్రీనివాస్

- రూ. 10,000 కోట్ల గ్రోత్ ఫండ్'ఆమోదంపైప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారికి ధన్యవాదాలు తెలిపిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**అమరావతి, అక్టోబర్ 6 :** రాష్ట్రంలో సూక్ష్మ పరిశ్రమలను చిన్న, మధ్యతరహా పరిశ్రమలుగా ఎదిగేలా ప్రోత్సహిస్తున్నామని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ సాధికారిక శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టి నాయకత్వంలో 'స్వర్ణాంధ్ర' దార్శనికతను సాకారం చేయడంలో ఎంఎస్ఎంఈలు వెన్నెముకగా నిలుస్తాయని మంత్రి అన్నారు. 'ఇంటికో పారిశ్రామికవేత్త' అనే విప్లవాత్మక నినాదంతో గ్రామీణ, పట్టణ స్థాయిలలో స్థానిక ఔత్సాహికులను ప్రోత్సహిస్తూ సమగ్ర పారిశ్రామిక ఎకోసిస్టమ్‌ను ప్రభుత్వం తీర్చిదిద్దుతోందని పేర్కొన్నారు. కేంద్ర మంత్రివర్గం రూ. 10,000 కోట్లతో గ్రోత్ ఫండ్' ఏర్పాటుకు ఆమోదం తెలపడం చారిత్రక నిర్ణయమని, దీనిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ నిర్ణయం వికసిత్ భారత్ 2047 తో పాటు స్వర్ణాంధ్ర లక్ష్యానికి గొప్ప ఊతాన్నిస్తుందన్నారు.

ముఖ్యంగా సూక్ష్మ స్థాయి నుంచి ఎదిగే క్రమంలో పరిశ్రమలు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక మూలధన కొరతను ఈ ఫండ్ తీరుస్తుంది. ఆధునిక సాంకేతికత, గ్లోబల్ వాల్యూ చైన్లలో భాగస్వామ్యంతో మన ఎంఎస్ఎంఈలు ప్రపంచ స్థాయిలో పోటీపడతాయి. టైర్-2, టైర్-3 నగరాల్లోని పారిశ్రామిక క్లస్టర్లకు ఈక్విటీ మద్దతు లభించి స్థానికంగా భారీ ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, సత్వర అనుమతులతో పరిశ్రమలకు అనుకూల వాతావరణం కల్పిస్తున్నామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు.

# రెచ్చిపోతున్న రేషన్ మాఫియా

- విజిలెన్స్ అధికారులు తరచూ దాడులు
- కొందరు ఉద్యోగులు, మీడియా కుమ్మక్కు
- దొడ్డి దారిన రాష్ట్రం దాటి వెళుతున్న బియ్యం
- అడ్డుకట్ట వెయ్యాలంటున్న ప్రజలు



**ఏలూరు జిల్లా, అక్టోబర్ 6 :** రేషన్ మాఫియా జిల్లాలో రెచ్చిపోతుంది. విజిలెన్స్ అధికారులు తరచూ దాడులు నిర్వహిస్తున్నప్పటికీ దొడ్డిదారిన రేషన్ బియ్యం, రాష్ట్రం దాటి వెళ్ళిపోతున్నాయి. జిల్లాలో అన్ని మండలాల నుండి రేషన్ మాఫియా డాన్ లు తమదైన శైలిలో కొన్ని శాఖల ఉద్యోగులను, మీడియా వారిని అడ్డుపెట్టుకుని కోట్ల రూపాయలతో వ్యాపారం నిర్వహిస్తున్నారనీ, వారి వైపు అధికారులు కన్నెత్తి కూడా చూడరని ప్రచారం కొనసాగుతుంది. జంగారెడ్డిగూడెం, చింతలపూడి, నూజివీడు ప్రాంతాలలో రేషన్ మాఫియా కొందరి కనుసన్నల్లో నడుస్తుందని, వారికి వత్తాసు పలికే అధికారులు చూచి చూడనట్లు వ్యవహరించడంతో రేషన్ మాఫియా వారి ఆగడాలకు అడ్డే లేకుండా పోయిందని అంటున్నారు. సోమవారం ఏలూరు జిల్లా దెందులూరు మండలం దెందులూరు హైవే నందు పున్నమి హోటల్ సమీపంలో ఏలూరు విజిలెన్స్ వారు మరియు దెందులూరు సి ఎస్ డి టి గ్రామ రెవెన్యూ అధికారులకు అందిన సమాచారం మేరకు పెదవేగి మండలం నుంచి వస్తువులు ఉమ్మె దుర్గారావు అనే వ్యక్తి పేదలకు ఉచితముగా ఇచ్చిన రేషన్ బియ్యం తక్కువ ధరకు కొనుగోలు చేసి 39 7693 వాహనం నందు 50 కేజీల మూటలతో 100 బస్తాలు అక్రమ రవాణా చేస్తూ పట్టుబడ్డారు. అయితే ప్రభుత్వం నుంచి రేషన్ దుకాణాలకు వెళ్లిన సీలు కూడా తీయని బియ్యం దొరకటం పట్ల అధికారులు సైతం అవాక్కయి ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. దీంతో రేషన్ దుకాణాలు వారే నేరుగా అక్రమ వ్యాపారులకు అమ్మకాలు చేస్తున్నారని తేటతెలమయింది. ఈ బియ్యం విలువ 2 లక్షల రూపాయలు, వాహన విలువ 8 లక్షల రూపాయలు చేస్తుందని అధికారులు ధ్రువీకరించారు. బియ్యాన్ని వాహనాన్ని సీజ్ చేసినట్లు ప్రకటించారు. ఇలా ప్రజలకు అందవలసిన బియ్యాన్ని అక్రమంగా తరలించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# జగిత్యాల జిల్లా, కోరుట్ల రవాణా శాఖ కార్యాలయంలో ఏసీబీ దాడులు

- అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో 6




**తెలంగాణ, హైదరాబాద్ :** కరీంనగర్ రేంజ్ ఏసీబీ అధికారులు జగిత్యాల జిల్లా, కోరుట్లలోని రవాణా శాఖ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో కార్యాలయ రికార్డులు, ఆర్థిక లావాదేవీలు, చలాన్లు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు మరియు కార్యాలయ పనితీరును పరిశీలించగా ఈ క్రింది అక్రమాలు/లోపాలు గుర్తించబడ్డాయి తనిఖీ సమయంలో, ఎంవీఐ లేని సమయంలో ఎన్. గిరీష్ కుమార్ అనే రవాణా శాఖ కానిస్టేబుల్ డ్రైవింగ్ పరీక్షలు నిర్వహించడం మరియు వాహనాల రిజిస్ట్రేషన్‌ను తనిఖీ చేయడం వంటి పనులు చేస్తున్నట్లు వెల్లడైంది.అధికారిక పనులు చేసిపెట్టేందుకు ఏజెంట్ల ద్వారా ప్రజల నుండి అదనపు డబ్బు వసూలు చేయడంలో సిబ్బంది నిమగ్నమయ్యారు.సామాన్య ప్రజలు సమర్పించిన దరఖాస్తులకు సంబంధించి ఏజెంట్లకు కార్యాలయంలోకి స్వేచ్ఛగా ప్రవేశం లభిస్తోంది మరియు వారి పని పూర్తయ్యే వరకు వారు ఆర్టీఏ కార్యాలయ సిబ్బందితో నేరుగా వ్యవహరిస్తున్నారు. రికార్డులు మరియు రిజిస్టర్ల నిర్వహణ సక్రమంగా లేదు.కింది స్థాయి సిబ్బంది పనితీరు మరియు వారికి కేటాయించిన విధులకు సంబంధించి పర్యవేక్షణ లోపించింది.డ్రైవింగ్ పరీక్ష నిర్వహించే ప్రదేశం రవాణా శాఖ ప్రమాణాలకు అనుగుణంగా లేదు. డ్రైవింగ్ ట్రాక్ వద్ద ఎటువంటి సూచిక బోర్డులు లేవు.సెల్ ఫోన్ నంబర్ - 1064 (టోల్ ఫ్రీ నంబర్): ఏదైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం డిమాండ్ చేస్తే, చట్టపరమైన చర్యల కోసం ప్రజలు ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064ను సంప్రదించాలని కోరడమైనది. అలాగే సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లైన వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్ ఎక్స్/ట్విట్టర్ ద్వారా కూడా తెలంగాణ ఏసీబీని సంప్రదించవచ్చు. ఏసీబీని సంప్రదించడానికి వీలుగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు మరియు ప్రముఖ బహిరంగ ప్రదేశాలలో ఏసీబీ క్యూఆర్ కోడ్ ప్రదర్శించబడింది. బాధితులు లేదా ఫిర్యాదుదారుల పేర్లు మరియు వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.

# 'పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



**తుంగతుర్తి, అక్టోబర్ 06 :** గర్భిణులు, బాలింతలు, పిల్లలు ప్రతిరోజు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంతో ఉండవచ్చని మార్కెట్ ఛైర్మన్ గిరిధర్ రెడ్డి, తాసీల్దార్ దయానందం అన్నారు. మంగళవారం తుంగతుర్తి మండల కేంద్రంలో సీడీపీవో శ్రీదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన పౌష్టికాహార మాసోత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడీల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. పిల్లలు ప్రతిరోజు పౌష్టికాహారం తీసుకో వడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంతో ఉండవచ్చని మార్కెట్ ఛైర్మన్ గిరిధర్ రెడ్డి, తాసీల్దార్ దయానందం అన్నారు. మంగళవారం తుంగతుర్తి మండల కేంద్రంలో సీడీపీవో శ్రీదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన పౌష్టికాహార మాసోత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతిరోజు పౌష్టికాహారం తీసుకో వడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంతో ఉండవచ్చని మార్కెట్ ఛైర్మన్ గిరిధర్ రెడ్డి, తాసీల్దార్ దయానందం అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ ఛైర్మన్ సైదులు, మార్కెట్ వైస్ ఛైర్మన్ వెంకన్న, సర్పంచ్ మల్లెపాక సాయిబాబా, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.



# తొలి టీ20 శతకంతో అయ్యర్ విధ్వంసం

**● వెస్టిండీస్‌పై భారత్ 8 వికెట్ల ఘన విజయం**

**లక్నో, అక్టోబర్ 6:** భారత కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ తొలి అంతర్జాతీయ టీ20 శతకంతో చెలరేగడంతో వెస్టిండీస్‌పై భారత్ ఘన విజయం సాధించింది. లక్నోలోని ఎకానా స్టేడియంలో జరిగిన తొలి టీ20లో 172 పరుగుల లక్ష్యాన్ని భారత్ 14.4 ఓవర్లలోనే 2 వికెట్లు కోల్పోయి ఛేదించింది. దీంతో ఐదు టీ20ల సిరీస్‌లో భారత్ 10 ఆధిక్యంలోకి వెళ్లింది.లక్ష్య ఛేదనలో భారత్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. అభిషేక్ శర్మ 21 పరుగులు చేయగా, సంజూ శాంసన్ 11 పరుగులకే ఔటయ్యారు. దీంతో 35 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయిన భారత్‌ను శ్రేయాస్ అయ్యర్, ఇషాన్ కిషన్ ఆదుకున్నారు. ఇద్దరూ కలిసి 137 పరుగుల అజేయ భాగస్వామ్యంతో జట్టును విజయతీరాలకు చేర్చారు.అయ్యర్ కేవలం 42 బంతుల్లోనే శతకం పూర్తి చేశాడు. మొత్తంగా 43 బంతుల్లో 102 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన అతని ఇన్నింగ్స్‌లో 10 ఫోర్లు, 6 సిక్సర్లు ఉన్నాయి. ఇషాన్ కిషన్ 37 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. అయ్యర్ దూకుడుతో భారత్ 32 బంతులు మిగిలి ఉండగానే విజయాన్ని అందుకుంది.అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్ 19.1 ఓవర్లలో 171 పరుగులకు ఆలౌటైంది. షాయ్ హోప్ 52, షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్ 56 పరుగులతో రాణించారు. భారత బౌలర్లలో అరంగేట్రం చేసిన నమన్ ధీర్ 3 వికెట్లు పడగొట్టగా, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్ చెరో రెండు వికెట్లు తీశారు.అద్భుత శతకంతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన శ్రేయాస్ అయ్యర్ 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచాడు.

# మంధాన శకం షురూ

## జింబాబ్వే సిరీస్‌కు భారత మహిళల జట్టు కెప్టెన్‌గా స్మృతి మంధాన



**న్యూఢిల్లీ, అక్టోబర్ 6:** భారత మహిళల క్రికెట్‌లో నవశకం మొదలైంది. హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్సీ నుంచి వైదొలగడంతో ఆమె స్థానంలో ఓపెనర్ స్మృతి మంధాన పూర్తి స్థాయి కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టనుంది. స్వదేశంలో జింబాబ్వేతో జరిగే వన్డే, టీ20 సిరీస్‌లకు మంధానను సారథిగా ఎంపిక చేస్తూ సెలెక్టర్లు మంగళవారం జట్లను ప్రకటించారు.సీనియర్ ఆల్‌రౌండర్ దీప్తి శర్మకు వన్డే వైస్ కెప్టెన్‌గా, ఓపెనర్ షఫాలీ వర్మకు టీ20 వైస్ కెప్టెన్‌గా అవకాశం కల్పించారు. కెప్టెన్సీ నుంచి తప్పుకున్న హర్మన్‌ప్రీత్ కౌర్ ప్లేయర్‌గా రెండు జట్లలోనూ కొనసాగనుంది. అక్టోబర్ 16 నుంచి భారత్, జింబాబ్వే మధ్య సిరీస్ ప్రారంభం కానుంది.**భారత వన్డే జట్టు**స్మృతి మంధాన (కెప్టెన్), షఫాలీ వర్మ, ప్రతికా రావల్, హర్మన్‌ప్రీత్ కౌర్, హర్లీన్ డియోల్, తేజల్ హసబ్నిస్, దీప్తి శర్మ (వైస్ కెప్టెన్), యస్తికా భాటియా (వికెట్ కీపర్), రీచా ఘోష్ (వికెట్ కీపర్), వైష్ణవి శర్మ, నందిని శర్మ, శ్రీ చరణి, క్రాంతి గౌడ్, సయాలీ సత్ఘరే, రేణుకా ఠాకూర్.**భారత టీ20 జట్టు** స్మృతి మంధాన (కెప్టెన్), షఫాలీ వర్మ (వైస్ కెప్టెన్), నికీ ప్రసాద్, హర్మన్‌ప్రీత్ కౌర్, అనుష్క శర్మ, రీచా ఘోష్ (వికెట్ కీపర్), జి. కమలిని (వికెట్ కీపర్), దీప్తి శర్మ, ప్రేమా రావత్, నందిని శర్మ, శ్రీ చరణి, క్రాంతి గౌడ్, అరుంధతి రెడ్డి, మిన్ను మణి, జింతిమణి కలిత.

# నాయకత్వానికి సెలవ్

**- కెప్టెన్సీ నుంచి తప్పుకున్న హర్మన్‌ప్రీత్ కౌర్**



**న్యూఢిల్లీ, అక్టోబర్ 6:** భారత మహిళల క్రికెట్‌కు తొలి ఐసీసీ టైటిల్ ప్రపంచకప్‌ను అందించిన నాయకి హర్మన్‌ప్రీత్ కౌర్ నాయకత్వ బాధ్యతలకు వీడ్కోలు పలికింది. 2025 మహిళల వన్డే ప్రపంచకప్ విజయంతో భారత క్రికెట్‌కు జోష్ అందించిన హర్మన్‌ప్రీత్.. తాజాగా ఆసియా క్రీడల్లోనూ భారత్‌ను చాంపియన్‌గా నిలబెట్టింది.37 ఏండ్ల హర్మన్‌ప్రీత్ కౌర్ భారత్‌కు మూడు ఫార్మాట్లలో కెప్టెన్‌గా వ్యవహరించిన అనంతరం నాయకత్వ బాధ్యతల నుంచి తప్పుకుంటున్నట్లు మంగళవారం తన సామాజిక మాధ్యమ ఖాతాలో వెల్లడించింది. ఆమె భారత్‌కు ఐదు టెస్టులు, 51 వన్డేలు, 155 టీ20ల్లో కెప్టెన్సీ వహించింది.బీసీసీఐ కార్యదర్శి దేవాజిత్ సైకియా, చీఫ్ కోచ్ అమోల్ ముజుందార్, వైస్ కెప్టెన్ స్మృతి మంధాన సోమవారం గువహటిలో భారత క్రికెట్ రోడ్‌మ్యాప్‌పై చర్చించారు. ఆ తర్వాత ఒక్కరోజు వ్యవధిలోనే హర్మన్‌ప్రీత్ కెప్టెన్సీ నుంచి తప్పుకోవడం గమనార్హం.కెప్టెన్‌గా తప్పుకున్నప్పటికీ హర్మన్‌ప్రీత్ కౌర్ భారత జట్టులో కీలక క్రీడాకారిణిగా కొనసాగనుంది. ఇప్పటివరకు వైస్ కెప్టెన్‌గా ఉన్న స్మృతి మంధాన భారత మహిళల జట్టు నాయకత్వ పగ్గాలు అందుకోనుంది.

# భారత్ టాస్ గెలిచి బౌలింగ్

**● టీ20 అరంగేట్రం చేసిన నమన్ ధీర్**



**లక్నో, అక్టోబర్ 6:** వెస్టిండీస్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా మంగళవారం లక్నోలోని ఎకానా క్రికెట్ స్టేడియంలో జరిగిన తొలి టీ20లో భారత కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ టాస్ గెలిచి తొలుత బౌలింగ్ ఎంచుకున్నారు. రాత్రి మంచు ప్రభావం ఉంటుందని భావించిన భారత్.. లక్ష్య ఛేదనకు మొగ్గుచూపింది.ఈ మ్యాచ్‌తో ఆల్‌రౌండర్ నమన్ ధీర్ టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేశాడు. భారత పేసర్ అర్ష్‌దీప్ సింగ్ అతనికి తొలి టీ20 అంతర్జాతీయ క్యాప్‌ను అందజేశాడు. సెప్టెంబర్ 27న వెస్టిండీస్‌తోనే వన్డేల్లో అరంగేట్రం చేసిన నమన్ ధీర్‌కు ఇప్పుడు టీ20ల్లోనూ అవకాశం లభించింది.భారత తుది జట్టులో అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, ఇషాన్ కిషన్, శ్రేయాస్ అయ్యర్, తిలక్ వర్మ, శివమ్ దూబే, నమన్ ధీర్, అక్షర్ పటేల్, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, మయాంక్ యాదవ్ ఉన్నారు. వైభవ్ సూర్యవంశీ, రవి బిష్ణోయ్, నితీశ్ కుమార్ రెడ్డి, ప్రిన్స్ యాదవ్‌లకు తుది జట్టులో చోటు దక్కలేదు.వెస్టిండీస్ జట్టుకు షై హోప్ కెప్టెన్‌గా వ్యవహరించడంతో పాటు వికెట్ కీపర్‌గా బాధ్యతలు చేపట్టాడు. మరోవైపు వెస్టిండీస్ స్పిన్నర్ అకీల్ హొసైన్‌కు ఇది 100వ టీ20 అంతర్జాతీయ మ్యాచ్ కావడం విశేషం.అనంతరం తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ 171 పరుగులకు ఆలౌట్ కాగా, భారత్ 14.4 ఓవర్లలోనే రెండు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ 43 బంతుల్లో 102 పరుగులతో అజేయ శతకం సాధించి భారత్‌కు ఎనిమిది వికెట్ల ఘన విజయం అందించాడు.

# 2036 ఒలింపిక్స్ ఆతిథ్యానికి గట్టిపోటీ

**- బిడ్డింగ్‌కు అక్టోబర్ 31 తుది గడువు**



**న్యూఢిల్లీ, అక్టోబర్ 6:** 2036లో జరగనున్న ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వాలని భారత్ చేస్తున్న ప్రయత్నాలకు గట్టి పోటీ ఎదురవుతోంది. విశ్వ క్రీడల నిర్వహణ హక్కుల కోసం భారత్‌తో పాటు జర్మనీ, హంగేరి, ఖతార్, రిపబ్లిక్ ఆఫ్ కొరియా, దక్షిణాఫ్రికా, తుర్కియే దేశాలు పోటీలో ఉన్నట్లు అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ) వెల్లడించింది.భారత్‌లో ఒలింపిక్స్ నిర్వహించేందుకు 2024లోనే ప్రతిపాదన సమర్పించిన విషయం తెలిసిందే. ఐఓసీ అధ్యక్షురాలిగా కిర్‌స్టీ కొవెంట్రీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఈ ప్రక్రియపై సమీక్ష చేపట్టింది. ఇప్పటికే 2028 ఒలింపిక్స్‌కు లాస్ ఏంజెల్స్, 2032 క్రీడలకు బ్రిస్బేన్ వేదికలుగా ఖరారయ్యాయి.2036 ఒలింపిక్స్ ఆతిథ్యం కోసం బిడ్డింగ్ వేసేందుకు అక్టోబర్ 31ని ఐఓసీ తుది గడువుగా నిర్ణయించింది. ప్రస్తుతం ఆసక్తి వ్యక్తం చేసిన ఏడు దేశాల ప్రతినిధులు నవంబర్‌లో ఐఓసీ ఫ్యూచర్ హోస్ట్ కమిషన్ ముందు తమ ప్రాజెక్టులను వర్చువల్‌గా సమర్పించనున్నారు. అనంతరం ఐఓసీ ఆయా దేశాల ప్రతిపాదనలను పరిశీలించనుంది.వచ్చే ఏడాది మార్చిలో ఐఓసీ ఎగ్జిక్యూటివ్ బోర్డు వ్యూహాత్మక చర్చలు ప్రారంభించనుంది. ప్రాథమిక పరిశీలన అనంతరం అర్హత కలిగిన దేశాల ప్రాజెక్టులను మరింత లోతుగా పరిశీలించనుంది. 2028 డిసెంబర్‌లో అనువైన దేశాలతో ఐఓసీ చర్చలు జరపనుండగా, 2029 మధ్యలో 2036 ఒలింపిక్స్ ఆతిథ్య దేశాన్ని ఐఓసీ సభ్యులు ఖరారు చేయనున్నారు.

# ఢిల్లీ క్యాపిటల్స్ హెడ్ కోచ్‌గా గంగూలీ

**- ఐపీఎల్ 2027 సీజన్‌కు సౌరవ్ గంగూలీ నియామకం**



**న్యూఢిల్లీ, అక్టోబర్ 6:** భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు ప్రధాన కోచ్‌గా నియమితులయ్యారు. ఐపీఎల్ 2027 సీజన్ కోసం గంగూలీని హెడ్ కోచ్‌గా నియమించినట్లు ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ మంగళవారం ప్రకటించింది.2019లో సలహాదారుగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో గంగూలీ అనుబంధం ప్రారంభమైంది. ఆ తర్వాత ఫ్రాంచైజీలో పలు కీలక బాధ్యతలు నిర్వహించారు. పురుషుల, మహిళల జట్లకు డైరెక్టర్ ఆఫ్ క్రికెట్‌గా కూడా పనిచేశారు. తాజాగా ప్రధాన కోచ్‌గా కొత్త బాధ్యతలు చేపట్టనున్నారు.హెడ్ కోచ్ బాధ్యతలు చేపట్టడం పట్ల గంగూలీ సంతోషం వ్యక్తం చేశారు. ఢిల్లీ క్యాపిటల్స్ తనకు ఎంతో ప్రత్యేకమైన జట్టు అని, యాజమాన్యం, సహాయక సిబ్బంది, ఆటగాళ్లతో తనకు మంచి అనుబంధం ఉందని తెలిపారు. ప్రతిభావంతమైన ఆటగాళ్లతో బలమైన, నిర్భయమైన జట్టును నిర్మించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.ఇప్పటివరకు ఢిల్లీ క్యాపిటల్స్‌కు హెమాంగ్ బదానీ ప్రధాన కోచ్‌గా వ్యవహరించారు. ఆయన స్థానంలో గంగూలీ బాధ్యతలు స్వీకరించనున్నారు. గత రెండు సీజన్లలో జట్టు ప్లేఆఫ్స్‌కు చేరుకోలేకపోవడంతో కోచింగ్, వ్యూహాలు, ఆటగాళ్ల ఎంపికపై ఫ్రాంచైజీ దృష్టి సారించింది.

# టీమిండియాకు ఓపెనింగ్ తలనొప్పి

**● వైభవ్ కోసం బెంచ్‌పై ఉండేది ఎవరు..?**



**న్యూఢిల్లీ, అక్టోబర్ 6:** భారత క్రికెట్‌లో ప్రతిభావంతులైన ఆటగాళ్లకు కొదవలేదు. ముఖ్యంగా టీ20ల్లో విధ్వంసక బ్యాటింగ్‌తో ఆకట్టుకుంటున్న 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ ఇప్పుడు సీనియర్ ఆటగాళ్లకు సవాల్‌గా మారాడు. అతడిని ఆడించేందుకు టీమ్ మేనేజ్‌మెంట్ కొన్ని సందర్భాల్లో కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది.ఐర్లాండ్ పర్యటనకు ఎంపికైన వైభవ్ బెంచ్‌కే పరిమితం కాగా, ఇంగ్లండ్‌తో సిరీస్‌లో సంజూ శాంసన్‌ను తప్పించి అతడికి అవకాశం కల్పించారు. పెద్ద బౌండరీలున్న ఇంగ్లండ్ పిచ్‌లపై భారీ స్కోర్లు చేయకపోయినా తన దూకుడైన ఆటతో ఆకట్టుకున్నాడు. జింబాబ్వే పర్యటనలో రెండు అర్ధ శతకాలతో సత్తా చాటాడు. అయితే అఫ్గానిస్థాన్‌తో జరిగిన సిరీస్‌లో మాత్రం అతడికి అవకాశం లభించలేదు. వెస్టిండీస్‌తో ఐదు టీ20ల సిరీస్ నేపథ్యంలో మరోసారి వైభవ్ పేరు తెరపైకి వచ్చింది. ఓపెనర్‌గా అభిషేక్ శర్మకు చోటు దాదాపు ఖాయమవడంతో మరో స్థానానికి సంజూ శాంసన్, వైభవ్ మధ్య పోటీ నెలకొంది. ఈ క్రమంలో వరల్డ్‌కప్ విజయంలో కీలక పాత్ర పోషించిన సంజూను పక్కన పెట్టాల్సిన పరిస్థితి రావడం టీమ్ మేనేజ్‌మెంట్‌కు సవాల్‌గా మారింది.వైభవ్ విషయంలో బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ కీలక వ్యాఖ్యలు చేశారు.

చిన్న వయసులోనే అంతర్జాతీయ స్థాయికి వచ్చిన వైభవ్ ప్రస్తుతం జట్టుతో ఎక్కువ సమయం గడుపుతూ నాణ్యమైన ఆటగాళ్లను గమనించడం, వారి నుంచి నేర్చుకోవడం ద్వారా మరింత మెరుగవ్వాలని సూచించారు. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ కూడా ప్రతిభ ఉన్నప్పటికీ కొన్ని సందర్భాల్లో అవకాశం కోసం ఎదురుచూడాల్సి ఉంటుందని పేర్కొన్నారు .ఇప్పటివరకు ఎనిమిది టీ20ల్లో ఆడిన వైభవ్ రెండు అర్ధ శతకాలతో 246 పరుగులు చేశాడు. అతడి స్ట్రైక్ రేట్ 186.36గా ఉండగా, అత్యధిక వ్యక్తిగత స్కోరు 81 పరుగులు. దీంతో వెస్టిండీస్‌తో సిరీస్‌లో అతడికి అవకాశం లభిస్తుందా? లేక సీనియర్ ఆటగాళ్లకే మరోసారి ప్రాధాన్యం ఇస్తారా? అనే ఆసక్తి నెలకొంది.

## 9 మంది దర్శకులతో 'కామ్రేడ్ కళ్యాణ్' ట్రైలర్ లాంచ్

విభిన్నమైన కథలతో ప్రేక్షకులను అలరించే హీరో శ్రీవిష్ణు నటిస్తున్న కొత్త చిత్రం 'కామ్రేడ్ కళ్యాణ్'. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా చిత్ర బృందం ఒక వినూత్నమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. టాలీవుడ్‌కు చెందిన 9 మంది ప్రముఖ దర్శకులు ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను మంగళవారం విడుదల చేశారు. రామ్ గోపాల్ వర్మ, హరీశ్ శంకర్, అనిల్ రావిపూడి, గోపీచంద్ మలినేని, బాబీ, శివ నిర్వాణ, నందిని రెడ్డి, బీవీఎస్ రవి, రామ్ అబ్బరాజు వంటి అగ్ర దర్శకులు కలిసి ఈ ట్రైలర్‌ను లాంచ్ చేయడం ఇండస్ట్రీలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

'కామ్రేడ్ కళ్యాణ్' ట్రైలర్ విషయానికొస్తే, ఆద్యంతం నవ్వులు పంచేలా దీన్ని తీర్చిదిద్దారు. ఒక థియేటర్ ఓనర్ అయిన హీరో, అనుకోకుండా 'కామ్రేడ్'గా మారడం, ఆ తర్వాత జరిగే పరిణామాలు ఫన్నీగా ఉంటాయని ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. శ్రీవిష్ణు తనదైన కామెడీ టైమింగ్‌తో, మేనరిజమ్స్‌తో ఆకట్టుకున్నారు. ఆయన తల్లి పాత్రలో సీనియర్ నటి రాధిక శరత్‌కుమార్ నటన, కమెడియన్ సత్యతో సాగే సన్నివేశాలు నవ్వులు పూయించడం ఖాయంగా కనిపిస్తోంది. వెన్నెల కిషోర్, ఉపేంద్ర లిమాయే వంటి నటులు కూడా తమ పాత్రల్లో ఒదిగిపోయారు. ఈ చిత్రంలో శ్రీవిష్ణు సరసన మహిమా నంబియార్ హీరోయిన్‌గా నటిస్తుండగా, షైన్ టామ్ చాకో కీలకమైన పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నారు. జానకిరామ్ మారెళ్ల దర్శకత్వం వహిస్తున్న 'కామ్రేడ్ కళ్యాణ్' సినిమాను వెంకటకృష్ణ కర్నాటి, సీత కర్నాటి నిర్మిస్తున్నారు. ప్రముఖ రచయిత కోన వెంకట్ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. తన సినిమాకు మద్దతుగా నిలిచిన దర్శకులకు కోన వెంకట్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. "నా బలం, నా వాళ్లు" అంటూ వారిపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలకు మంచి స్పందన రాగా, తాజాగా విడుదలైన కామెడీ ట్రైలర్‌తో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. పూర్తిస్థాయి వినోదాన్ని పంచేలా రూపొందిన 'కామ్రేడ్ కళ్యాణ్' ఈ నెల 9న థియేటర్లలో




## పవర్‌ఫుల్ డైలాగ్స్‌తో వేట మొదలుపెట్టిన టైగర్

సూపర్‌స్టార్ రజినీకాంత్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'జైలర్ 2' సినిమా నుంచి అదిరిపోయే అప్‌డేట్ వచ్చింది. దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్ తెరకెక్కిస్తున్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌కు సంబంధించిన పవర్‌ఫుల్ ట్రైలర్‌ను సోమవారం చిత్ర నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ విడుదల చేసింది. ఆద్యంతం యాక్షన్ సన్నివేశాలు, ఆకట్టుకునే సంభాషణలతో నిండిన ఈ ట్రైలర్, సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. "టైగర్ ముత్తువేల్ పాండియన్ తిరిగి వచ్చాడు. వేట మొదలైంది!" అనే క్యాప్షన్‌తో సన్ పిక్చర్స్ సోషల్ మీడియాలో ఈ ట్రైలర్‌ను పంచుకుంది. ట్రైలర్ ప్రారంభంలో, నటుడు సూరజ్ వెంజరమూడు పాత్ర తన వద్ద బందీగా ఉన్న వ్యక్తిని ప్రశ్నించడంతో మొదలవుతుంది. "గత రెండు నెలల్లో ఈ పని చేసిన వ్యక్తి గురించి నీకు ఏమైనా తెలిసిందా?" అని అడగ్గా, "నాకే కాదు, నువ్వు కూడా అతడిని కనిపెట్టలేవు" అని బందీ సమాధానమిస్తాడు. కేవలం సూరజ్ పాత్రే కాకుండా, చాలా మంది విలన్లు తమకు జరుగుతున్న నష్టం వెనుక ఎవరున్నారని తలలు పట్టుకుంటున్నట్టు ట్రైలర్‌లో చూపించారు. ఆ తర్వాతే టైగర్ ముత్తువేల్ పాండియన్‌గా రజినీకాంత్ స్టైల్‌గా ఎంట్రీ ఇస్తారు. కథనం ప్రకారం, ముత్తువేల్ పాండియన్ ఒక డ్రైవర్‌గా నటిస్తూ అండర్‌కవర్‌లో ఉన్నట్టు తెలుస్తోంది. విలన్ల నెట్‌వర్క్‌లో ఇంకా పెద్ద తలలు ఎవరైనా ఉన్నారా అని కనిపెట్టేందుకే అతను ఈ వ్యూహం పన్నినట్టు ట్రైలర్‌ను బట్టి అర్థమవుతోంది. తన శత్రువులను అంతం చేయడానికి టైగర్ స్నైపర్లను ఉపయోగించగా, తాము కూడా స్నైపర్లను వాడగలమని విలన్‌గా నటిస్తున్న ఎస్.జె. సూర్య చెప్పడం ఆసక్తిని రేపుతోంది. ఈ ట్రైలర్‌లో రజినీకాంత్, విద్యా బాలన్ మధ్య జరిగే సంభాషణ కూడా ఆకట్టుకుంటుంది. "టీ తాగుతారా, కాఫీ తాగుతారా?" అని ఆమె అడిగితే, సున్నితంగా వద్దని ఆయన అంటారు. దానికి ఆమె, "ఆప్షన్ టీ లేదా కాఫీకి మధ్య మాత్రమే, తాగడమా వద్దా అని కాదు" అని బదులివ్వడం గమనార్హం. "కల్పక్స్" అనే భయంకరమైన వ్యక్తుల గురించి ఒకరు హెచ్చరించగా, "అయ్యో, నాకు తెలియదే.. చూద్దామా?" అని రజినీ నవ్వుతూ చెప్పే డైలాగ్ ఆయన పాత్రలోని ధైర్యాన్ని తెలియజేస్తుంది. పాత కాలం రౌడీయిజానికి, ఇప్పటి ట్రెండ్‌కు తేడా వివరిస్తూ, "శత్రువులందరినీ ఒకేచోటకి చేర్చి బాంబు పెట్టడమే ఇప్పటి స్టైల్" అని రజినీ చెప్పే పవర్‌ఫుల్ డైలాగ్ ట్రైలర్‌కే హైలైట్‌గా నిలిచింది. ఇదివరకే విడుదలైన రిలీజ్ డేట్ టీజర్‌లో వినాయకన్ పాత్ర "నన్ను చంపి నువ్వు ప్రశాంతంగా ఉండలేవు. నా వెనుక పెద్ద ప్రపంచం ఉంది. ఎవరు, ఎప్పుడు, ఎలా వస్తారో నీకు తెలియదు. నీ జీవితం నరకంగా మారుతుంది" అని హెచ్చరించడం తెలిసిందే. దానికి కొనసాగింపుగా ఈ ట్రైలర్ ఉండటంతో సినిమాపై ఉత్కంఠ పెరిగింది. ఈ చిత్రాన్ని ఈ ఏడాది అక్టోబర్ 15న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్టు మేకర్స్ ప్రకటించారు.




## అనుపమ క్యూట్ స్టైల్.. ఫ్యాన్స్‌ను ఫిదా చేస్తున్న లుక్!



టాలీవుడ్ క్యూట్ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ తాజాగా సోషల్ మీడియాలో పంచుకున్న ట్రెడిషనల్ ఫోటోలు ఇంటర్నెట్‌లో విపరీతంగా ట్రెండ్ అవుతున్నాయి. పచ్చని ప్రకృతి నడుమ, తనదైన చిరునవ్వుతో ఆమె దిగిన పిక్స్ నెటిజన్లను మంత్రముగ్ధులను చేస్తున్నాయి. వైబ్రెంట్ గ్రీన్ సిల్క్ శారీలో అచ్చం పక్కింటి అమ్మాయిలా కనిపిస్తూ, కుర్రకారు హృదయాలను కొల్లగొడుతున్న ఈ అందమైన ఫోటోషూట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. గ్రీన్ సిల్క్ శారీ అండ్ ఎమరాల్డ్ టోన్స్ : తాజా ఫోటోషూట్ కోసం అనుపమ పరమేశ్వరన్ అద్భుతమైన ఎమరాల్డ్ గ్రీన్ చీరను ఎంచుకుంది. డ్యూయల్-టోన్ టెక్స్చర్‌తో పాటు చీర అంతటా సన్నని గోల్డెన్ హారిజాంటల్ స్ట్రిప్స్, అంచుల వెంబడి వెడల్పాటి గోల్డ్ బార్డర్ ఉన్న ఈ చీర ఆమెకు రాయల్ లుక్‌ను తెచ్చిపెట్టింది. ఇక దీనికి మ్యాచింగ్‌గా క్లోజ్-నెక్, ఎల్బో-లెంత్ బ్లౌజ్ ధరించి ఎంతో పద్ధతిగా, కనిపించింది. ట్రెడిషనల్ జ్యువెలరీ అండ్ నేచురల్ మేకప్ : ఈ సాంప్రదాయ లుక్‌ను మరింత హైలైట్ చేయడానికి అనుపమ సున్నితమైన గోల్డ్ చోకర్ నెక్లెస్, చేతి నిండా పచ్చని గాజులు, గోల్డెన్ బ్యాంగిల్స్ ధరించింది. నుదుట చిన్న బొట్టు, ముఖంపై పడే రింగుల జుట్టు (సాఫ్ట్ కర్ల్స్), ఎలాంటి హంగుబాట్లు లేని నాచురల్ మేకప్ ఆమె అందాన్ని రెట్టింపు చేశాయి. "మగలే" మూమెంట్‌ను తలపించేలా ఆమె ఇచ్చిన క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్ ఫ్యాన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయ్ సౌత్ ఇండస్ట్రీలో వరుస విజయాలు: ఇక 'అ ఆ' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన అనుపమ, 'ఉన్నది ఒకటే జిందగీ', 'కార్తికేయ 2', అలాగే బ్లాక్‌బస్టర్ 'టిల్లు స్క్వేర్' చిత్రాలతో తన సత్తా చాటింది. కేవలం టాలీవుడ్‌లోనే కాకుండా తమిళ, కన్నడ పరిశ్రమల్లోనూ వైవిధ్యమైన పాత్రలు చేస్తూ తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకుంది. చేతిలో క్రేజీ ప్రాజెక్టులు: ప్రస్తుతం అనుపమ కెరీర్ ఫుల్ స్పీడ్‌లో దూసుకెళ్తోంది. ఇటీవలే 'డ్రాగన్', 'పరధ', 'బైసన్ కాలమదన్', 'కిష్కింధపురి' , 'లాక్‌డౌన్', 'మరీచిక' వంటి చిత్రాలతో అలరించిన ఆమె, త్వరలో 'క్రేజీ కల్యాణం', 'భోగి' వంటి క్రేజీ ప్రాజెక్టులతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక తన సహజమైన నటన, క్యూట్ స్మైల్‌తో కోట్లాది మంది హృదయాలను గెలుచుకుంటున్న అనుపమ పరమేశ్వరన్, రాబోయే రోజుల్లో వెండితెరపై మరిన్ని ఘన విజయాలు సాధించాలని అభిమానులు మనసారా కోరుకుంటున్నారు



## "అందుకే మా రిలేషన్‌షిప్‌ను సీక్రెట్‌గా ఉంచాం"..

### ఆసక్తికర విషయాలను పంచుకున్న విజయ్-రష్మిక



సెలబ్రిటీల ప్రేమకథల్లో ఏదో ఒక దశలో 'ఎప్పుడు ప్రేమలో పడ్డారు?', 'ఎవరు ముందుగా ప్రపోజ్ చేశారు?' అనే ప్రశ్నలు వస్తూనే ఉంటాయి. రష్మిక మందన్న, విజయ్ దేవరకొండ విషయంలో మాత్రం ఈ ప్రశ్నలకు సూటిగా సమాధానం చెప్పడం కాస్త కష్టమే. ఎందుకంటే.. తమ బంధానికి వాళ్లు ఎప్పుడూ ఒక ప్రత్యేకమైన తేదీ పెట్టుకోలేదు. ప్రేమను ప్రకటించుకోలేదు. ప్రపోజ్ కూడా చేసుకోలేదు. అయినా ఒకరితో ఒకరు ఉంటూ.. తమ బంధం ఎప్పుడు ప్రేమగా మారిందో తెలియకుండానే పెళ్లి వరకు వచ్చేశారు. 2026 ఫిబ్రవరిలో రష్మిక, విజయ్ పెళ్లి చేసుకున్నారు. అప్పటివరకు వీరిద్దరి గురించి ఎన్నో వార్తలు వచ్చినా.. తమ వ్యక్తిగత జీవితంపై మాత్రం ఇద్దరూ పెద్దగా మాట్లాడలేదు. తాజాగా 'రణబాలి' ప్రమోషన్లలో భాగంగా శుభంకర్ మిశ్రా పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న ఈ జంట.. చాలాకాలం తమ రిలేషన్‌షిప్‌ను ఎందుకు ప్రైవేట్‌గా ఉంచారో చెప్పారు. విజయ్ మాటల్లో చెప్పాలంటే.. రష్మికతో తన పరిచయం తొలుత ప్రేమతో మొదలవలేదు. ఇద్దరూ కలిసి పనిచేసే కోస్టార్స్ అంతే. ఆ పరిచయం కాస్తా స్నేహంగా మారింది. అది పెరిగేకొద్దీ ఒకరంటే ఒకరికి ఇష్టం పెరిగింది. చివరికి అదే బంధం పెళ్లి వరకు వెళ్లింది. అయితే ఈ మొత్తం ప్రయాణాన్ని తాము దాచిపెట్టేందుకు ఎప్పుడూ ప్రయత్నించలేదని విజయ్ చెప్పాడు. బయట ప్రపంచానికి తమ బంధం గురించి చెప్పాలనే అవసరం మాత్రం తనకు అనిపించలేదన్నాడు. తన వ్యక్తిగత జీవితం గురించి అందరికీ చెప్పాల్సిన బాధ్యత తనపై లేదనే భావనతోనే ఉన్నానని విజయ్ స్పష్టం చేశాడు.

## తెలుగు సినిమా ఒక్కటే.. తెలంగాణ, ఆంధ్ర అని విడగొట్టొద్దు: నరేశ్



తెలుగు చిత్ర పరిశ్రమలో సినిమాలను ప్రాంతాల వారీగా విభజించడం సరికాదని, ఉన్నది ఒకే ఒక్క తెలుగు సినిమా అని సీనియర్ నటుడు నరేశ్ అన్నారు. ఇటీవల తెలంగాణ సినిమా, రాయలసీమ సినిమా, ఉత్తరాంధ్ర సినిమా అంటూ ముద్రలు వేయడం ఒక ఫ్యాషన్‌గా మారిపోయిందని ఆయన విమర్శించారు. హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియోస్‌లో జరిగిన 'గరివిడి లక్ష్మి' బయోపిక్ ట్రైలర్ విడుదల కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా నరేశ్ మాట్లాడుతూ.. "పాటలకు, సంగీతానికి ఎలాగైతే సరిహద్దులు ఉండవో, సినిమాకు కూడా ఎలాంటి ప్రాంతీయ భేదాలు ఉండవు. ప్రేక్షకులు కొరియన్, మలయాళం, తమిళ సినిమాలను భాషతో సంబంధం లేకుండా ఆదరిస్తున్నప్పుడు, మన సినిమాలను మనం ఎందుకు ప్రాంతాల వారీగా విడదీస్తున్నాం?" అని ప్రశ్నించారు. తమిళంలో వచ్చిన 'మణ్ వాసనై' (మట్టి వాసన) సినిమాను ఉదాహరిస్తూ... మట్టి వాసనకు ప్రాంతంతో సంబంధం లేదని, అది అందరినీ కలుపుతుందని అన్నారు. 'గరివిడి లక్ష్మి' కథ కూడా ప్రతి తెలుగు ప్రేక్షకుడిని కదిలిస్తుందని తెలిపారు. ప్రముఖ బుర్రకథ కళాకారిణి గరివిడి లక్ష్మి జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రంపై నరేశ్ పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు. "ఈ దసరాకు బాక్సాఫీస్ వద్ద విజయం సాధించే మొదటి చిత్రం 'గరివిడి లక్ష్మి' అవుతుంది. ఇది 'మహానటి'లా వినోదం, భావోద్వేగాలు కలగలిపిన బయోపిక్. ఈ చిత్రానికి జాతీయ అవార్డులు కూడా వస్తాయని ఆశిస్తున్నా" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించిన ఈ చిత్రం అక్టోబర్ 17న థియేటర్లలో విడుదల కానుంది.

## పుస్తక రూపంలో రమాప్రభ జీవిత కథ.. 'ఇదేనండి నా కథ' ఆవిష్కరణ

సీనియర్ నటి రమాప్రభ జీవిత ప్రయాణం పుస్తక రూపంలోకి వచ్చింది. 'రమాప్రభ.. ఇదేనండి నా కథ' పేరుతో వెలువడిన ఈ పుస్తకాన్ని ఆమె 81వ పుట్టినరోజు సందర్భంగా ఆవిష్కరించారు. అన్నమయ్య జిల్లా మదనపల్లె మండలంలోని బసినకొండ పంచాయతీ, గంగన్నగారిపల్లెలో ఉన్న ఆమె నివాసంలో స్థానిక ప్రముఖులు, అభిమానులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కొంతకాలంగా సినీ పరిశ్రమకు దూరంగా ఉంటూ రమాప్రభ ఆధ్యాత్మిక జీవనం గడుపుతున్నారు. స్థానిక డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు జింకల మోహనవల్లి, ఏడాది పాటు ఆమెను ఒప్పించి ఈ పుస్తకాన్ని రచించారు. సాధారణంగా చాలామంది తమ ఆత్మకథలను తామే రాసుకుంటారని, కానీ తన కథను మరొకరు రాయడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా రమాప్రభ అన్నారు.



రమాప్రభ పుట్టినరోజున ఈ పుస్తకాన్ని విడుదల చేయడం ఆనందంగా ఉందని రచయిత్రి మోహనవల్లి తెలిపారు. నాలుగు దశాబ్దాలకు పైగా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో 1400కు పైగా చిత్రాల్లో నటించి రమాప్రభ తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. ఈ పుస్తకంలో ఆమె సినీ జీవితంలోని ఎత్తుపల్లాలతో పాటు, వ్యక్తిగత జీవితంలోని తీపి, చేదు జ్ఞాపకాలను పొందుపరిచారు. చిత్రజ్యోతి కథనం ప్రకారం, ఈ కార్యక్రమానికి నవలా రచయిత టి.ఎస్.ఎ. కృష్ణమూర్తి, యాదవల్లి భారతి, పలువురు స్థానిక ప్రముఖులు, ఆమె అభిమానులు హాజరయ్యారు. వెండితెరపై ఓ వెలుగు వెలిగిన నాటి నుంచి మదనపల్లెలో ప్రశాంత జీవనం గడుపుతున్న నేటి వరకు ఆమె ప్రయాణాన్ని ఈ పుస్తకం ఆవిష్కరిస్తుంది.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,

Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com